ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 150, పేజీలు : 12 వెల : 6.50


**రథయాత్ర ప్రమాదంపై మేజిస్ట్రేరియల్ విచారణ**

**అమెరికా కాన్సులేట్ బయట కాల్పులు** 5లో

## మోడీ కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!



### 3న పూర్తి స్థాయి మంత్రివర్గ సమావేశం

### ఎన్నికల వ్యూహాంపై చర్చలు

### సంస్థాగత ప్రక్షాళనకూ అవకాశం

**న్యూఢిల్లీ,జూన్ 29:** విదేశీ పర్యటన తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమీక్షను నిర్వహించిన ప్రధానిమోడీ పూర్తిస్థాయికేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. జులై 3వ తేదీ ఆయన మొత్తం కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ఈసమావేశం ఉంటుంది. ఈ ఏడాదిచివరిలో కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలుండటం, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే ప్రణాళికలు వేస్తున్న నేపథ్యంలో ఇక కేవలం ఏడాది మాత్రమే గడువు ఉన్నందున కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. ప్రగతిమైదాన్ కాంక్లేవ్ లోనే జి20 సదస్సును సెప్టెంబరులో నిర్వహించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఇతర కీలకపార్టీ నాయకులతో మోడీ ఇప్పటికే విస్తృత చర్చలుజరిపారు.
కీలక సమావేశంలో బిజెపి అధ్యక్షుడు నడ్డా పాల్గొనడంతోమంత్రివర్గంలో మార్పులు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ≫2

# కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు



### పరిశ్రమల్లో ప్రణాళికాయుత విధానాలు అమలు

### ఎంఎస్ఎంఇలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపు: సిఎం జగన్

**విజయవాడ, జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికులు ప్రయోజనాల కోసం ప్రభుత్వం పారిశ్రామిక భద్రతా విధానాన్ని ప్రణాళికగా యుతంగా అమలులోకి తీసుకుని వస్తోంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరి పూర్తి భద్రత, భరోసా కచ్చితంగా కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలను ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగిన నేపథ్యంలో ఎపికి భారీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.లక్షల కోట్లకు మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఈ క్రమంలోనే కొన్ని పెట్టుబడుల ఒప్పందాలుకార్యచరణలోకి వచ్చాయి. ఈ క్రమంలో పారిశ్రామిక భద్రతా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రతి పరిశ్రమ పరిధిలో కార్మిక భద్రతా చర్యలపై దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న ఆదేశాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించారు.ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.ఈ అట్లాస్‌రూపకల్పన వేగంగా అందుబాటులోకి రావాలన్నారు.
పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీపాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్ని సేఫ్టీపాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు..ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయా ≫2

## సిమ్లా కాదు, బెంగళూరులో..

### జులై 13న విపక్షాల రెండో సమావేశం

**న్యూఢిల్లీ,జూన్ 29:** నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ చీఫ్ శరద్‌పవార్ విపక్ష కూటమి రెండో సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. బెంగళూరులో వచ్చేనెల 13వ తేదీజరుగుతుందని తెలిపారు. ఈనెల 23వ తేదీనే విపక్ష కూటమి సమావేశం పాట్నాలో జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ఆ సమావేశంలో స్వయంగా రెండో సమావేశం సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. మొదటి సమావేశానికి మొత్తం 16 విపక్షపార్టీలు హాజరు అయ్యాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడం ఒక వ్యూహం కాగా, ఎన్‌డిఎను గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతో ఈపార్టీలు పనిచేస్తున్నాయి నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల మధ్య మాటల యుద్ధాన్ని పెంచింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించని పక్షంలో తాము భవిష్యత్తు సమావేశాలకు రాబోమని, కాంగ్రెస్‌పార్టీ వైఖరిని తెలియజేయనిపక్షంలో తాము విపక్షానికి సహకరించలేమని కూడా స్పష్టంచేసింది. ఇటీవలే పవార్ మాట్లాడుతూ పాట్నా సమావేశంలోప్రధాని అభ్యర్థిపై ప్రస్తావనకు రాలేదని అన్నారు. కేవలం ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి వాటిపైనే చర్చించామని, ≫2

## బహిరంగ చర్చకు రాగలరా?

### 99శాతం హామీలు నెరవేర్చామంటూ సిఎం చెప్పడం పచ్చి అబద్ధం

### హామీలెన్ని? అమలుచేసినవెన్ని?: టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



గురువారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో ఊరువాడా తిరిగిన జగన్‌మోహన్ రెడ్డి 650కు పైగా హామీలిచ్చి వాటిలో 10శాతం కూడ అమలుచేయలేదని, తన మేనిఫెస్టో తనకు బైబిల్ అన్న జగన్‌రెడ్డి దానిలో 25శాతం హామీలు కూడ నెరవేర్చలేదని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్, టిడిపి, ప్రజల ముందు ఉంచి వాస్తవాలపై బహిరంగ చర్చకు రాగలరా ? అంటూ ఆయన ప్రశ్నించారు. గురువారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతలతో కలిసి 'ప్రకాశించని నవరత్నాలు-జగన్‌రెడ్డి మోసపులీలలు' పేరుతో ఉన్న పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 99శాతం హామీలు అమలు చేశానని సిఎం, మంత్రులు, వైఎస్సార్సీ మ్మెల్యేలు చెప్పటం పచ్చి అబద్ధమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని, అమలు చేసినవి ఎన్ని అనే దానిపైసిఎం బహిరంగ చర్చకు రాగలరా అని సవాల్ విసిరారు. సమయం, స్థలం చెబితే ప్రజలసమక్షంలోనే జగన్‌రెడ్డి బాగోతాన్ని ఎండగడతామని అన్నారు.
జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర పేరుతో జనంలోకి వెళ్లి తిరిగి, అందరికీ అడ్డగోలుగా హామీలిచ్చారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజల్ని మోసగించటంలో జగన్ రెడ్డిని మించిన ఘనుడు మరొకరు లేదరన్నారు. పాదయాత్రలో ప్రజలకు 650 హామీలిచ్చారని, చివరకు ఎన్నికలు దగ్గరపడ్డాక వాటన్నింటినీ కుదించి, ప్రజలను మైమరపింపజేస్తూ మేనిఫెస్టో రూపొందించారన్నారు. సిఎం అయ్యాక దాన్ని మరింత కుదించి నవరత్నాలు అనే పేరుపెట్టారని, వైఎస్సార్సీ మేనిఫెస్టో తనకు బైబిల్‌తో సమానమని దాన్ని తూచాతప్పకుండా అమలుచేస్తానని ప్రజల్ని నమ్మించారన్నారు. ఆ బైబిల్‌లో జగన్ ప్రధానంగా 9 హామీలిచ్చి, 40అంశాలను పొందుపరిచారని, వాటిలోఈ నాలుగేళ్లలో నెరవేర్చింది ఒకే ఒక్క హామీ అన్నారు. అదేంటంటే.. సామాజిక పింఛన్లు పొందే వృద్ధులవయోపరిమితి తగ్గించటం అన్నారు. గతంలో 65 ఏళ్లుగా ఉన్న వయోపరిమితిని 60 ఏళ్లకు తగ్గించారన్నారు. అది తప్ప జగన్ అంతకు ముందు ప్రజలకు చెప్పిన వాటిలో ఒక్కటీ అమలు చేయలేదన్నారు.
మొత్తంగా చూస్తే రాష్ట్రమంతా తిరిగి ప్రజలకు ఇచ్చిన 650 కి పైగా హామీల్లో, సిఎం అయ్యాక అమలు చేసింది కేవలం 10శాతం మాత్రమే అన్నారు. మేనిఫెస్టోలో కేవలం 25శాతం హామీలు మాత్రమే నెరవేర్చారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినా, అన్నదాత సుఖీభవ పథకంతో రైతులను ఆదుకున్నా, జగన్ చెప్పిన మాయమాటల్ని ప్రజలు నమ్మారన్నారు.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాన ఆయన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే జగన్ ప్రతిరైతుకి ఏటా పెట్టుబడిసాయం కింద రూ.13,500 ఇస్తానని చెప్పారని, కానీ నాలుగేళ్లుగా రాష్ట్రంలోని రైతుల సంఖ్యను కుదించటంతో పాటు వారికి ఇస్తానన్న ≫2

## 331 స్పెషలిస్టు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ

### శాశ్వత, ఒప్పంద విధానంలో నియామకాలు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యఆరోగ్యశాఖా పరిధిలో పలు వైద్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా శాఖ పరిధిలోకి రానున్న ఎపి వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో 331 స్పెషలిస్టు డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను ఇచ్చింది.14 స్పెషాలిటీ విభాగాల్లో నియామకానికి జూలై 5,7,10 తేదిల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ విధానంలో వైద్యుల పోస్టులను భర్తీ చేస్తుంది.అర్హులైన వైద్యులు విజయవాడవ, గొల్లపూడిలోని ఏపీఇవీవీపీ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని నోటిఫికేషన్‌లో వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.
శాశ్వత,ఒప్పంద విధానంలో గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించారు.కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి స్థానికత, రోస్టర్ విధానంలో ప్రభుత్వం సడలింపును ఇచ్చింది.ఈ ఏడాది జూన్1వ తేది నాటికి 70 ఏళ్లు పైబడని రిటైర్డ్ వైద్యులు అర్హులని తెలిపారు.5వ తేది జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, డెర్మటాలాజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ స్పెషాలిటీల్లో, 7వ తేది గైనకాలాజీ, ఆనస్తీషియా, ఈఎన్‌టీ,పాథాలజీ, 10వ తేది పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలాజీ, రేడియాలజీ, సైక్రియయాట్రి స్పెషాలటీల్లో ఇంటర్వ్యూ నిర్వహిస్తామని వివరించారు.ఈ నోటిఫికేషను సంబంధించి పూర్తి వివరాల కోసం అభ్యర్థులు హెచ్‌ఎంఎఫ్‌డబ్ల్యు.ఎపీ.జీవోవి.ఐఎన్‌లో సైట్‌లో చూడాలని సూచించారు. ఇతర వివరాలకు 0630113872కు ఫోన్ నెంబరులోగాని సంప్రదించవచ్చును.
ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టుకుడా ఖాళీగా ఉండకుండా చూడాలనే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే 48 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. ఏపీవీవీపీ పరిధిలోని గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడానికి ఇప్పటికే పలు మార్లు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు.వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి మరో సారి ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.

## మణిపూర్‌లో రాహుల్ కాన్వాయ్ అడ్డగింత

**ఇంఫాల్, జూన్ 29:** జాతుల మధ్యవైరంతో ఉద్రిక్తంగామారిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. గురువారం రాష్ట్రానికి చేరుకున్న ఆయన, ఆ వెంటనే ఘర్షణలకు కేంద్ర బిందువైన చుర్‌చాంద్‌పుర్ జిల్లాకు బయలుదేరారు. అయితే రాహుల్ అక్కడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. మార్గం మధ్యలోనే ఆయన కాన్వాయ్‌ను నిలిపివేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాహుల్, గురువారం మణిపుర్ చేరుకున్నారు. పార్టీ వర్గాలు తెలిపిన షెడ్యూల్ ప్రకారం, ఆయన చురాచాంద్‌పుర్ శిబిరాల్లో తలదాచుకుంటున్న ప్రజలతో మాట్లాడతారు. శుక్రవారం రాజధాని నగరం ఇంఫాల్‌లోని శిబిరాల్లో ఉన్న ప్రజలను పరామర్శించనున్నారు. అలాగే అక్కడి పౌర సమాజం నేతలతో మాట్లాడనున్నారు. మైతేయ్- కుకీ జాతుల మధ్య విభేదాలే మణిపుర్‌లో ప్రస్తుత పరిస్థితికి కారణంగా నిలిచింది. మైతేయ్‌లకు ఎస్టీహోదాను వ్యతిరేకిస్తూ మే 3న నిర్వహించిన 'గిరిజన సంఘీభావ ర్యాలీ' తీవ్ర ఘర్షణకు దారితీసింది. అప్పటి నుంచి హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి వల్ల 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 300 శిబిరాల్లో 50వేల మంది ఆశ్రయం పొందుతున్నారు. మణిపుర్‌లోని పరిస్థితులపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దాదాపు రెండు నెలలుగా మండుతోన్న మణిపుర్‌లో శాంతి స్థాపన దిశగా ప్రయత్నం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోం ≫2



కిడ్నాప్ అయిన బాలునితో సిపి క్రాంతి రాణాటాటా, ఎసిపి హనుమంతరావు

## బాలుని కిడ్నాప్ కేసు గంటల్లోనే పరిష్కారం

**విజయవాడ క్రైం,జూన్ 29,ప్రభాతవార్త:** భవానీపురంలో కిడ్నాప్ అయిన బాలుని కేసును గంటల వ్యవధిలో పశ్చిమ మండల ఎసిపి హనుమంతరావు పర్యవేక్షణలో ఛేదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. భవానీపురానికి చెందిన ఓ మహిళ భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఉదయం నలుగురు వ్యక్తులు వచ్చి తన భర్త గురించి విచారించి లేడని తెలుసుకొని వెళ్లిపోయారని, కొద్దిసేపటికే బయట ఆడుకుంటున్న తన కుమారుడు కనిపించ లేదని, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో భర్తకు ఫోన్‌చేసి తెలిపిందని పేర్కొన్నారు. కొద్దిసేపటి తర్వాత ఆమె భర్త ఆమెకు

### నిందితుల అరెస్ట్

ఫోన్ చేసి దేవేంద్ర అనే వ్యక్తి అతనితో పాటు వచ్చిన వారు చుట్టుపక్కల ఉన్నారేమో చూడమని తెలుపగా,ఆమె చూసి లేరని చెప్పిందని, దేవేంద్ర సదరు బాలుని కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్ చేసాడని, లేకపోతే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కిడ్నాప్ కేసును నమోదు చేశారు. నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని సూచనలతో ఏసిపి హనుమతరావు పర్యవేక్షణలో భవానీపురం సిఐ అబ్దుల్ సలాం ≫2

## ఆస్కార్ 'జ్యూరీ'లో రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి

### టాలీవుడ్ ప్రముఖులకు అరుదైన గౌరవం



రామ్‌చరణ్



ఎన్టీఆర్



ఎంఎం కీరవాణి



చంద్రబోస్

**గుంటూరు, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగోడి సత్తా ఏంటో ప్రపంచానికి చాటిన అరుదైన చిత్రంగా 'ఆర్ఆర్ఆర్' నిలిచిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ సినీయవనికపై చెరగని ముద్రవేసింది.. ప్రఖ్యాత హాలీవుడ్ దిగ్గజాల్లో కూడ ఈచిత్రం చర్చనీయాంశమైంది. ఈచిత్రం ఆస్కార్ అవార్డులను కూడ దక్కించుకుంది. తాజా విశేషం ఏంటంటే.. ఈచిత్రానికి పనిచేసిన ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులకు అరుదైన గౌరవం లభించింది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్-2023లో సంస్థలో చేరటానకి 398మంది ప్రముఖ కళాకారులు, ఎగ్జిక్యూటివ్‌లకు ఆహ్వానాలను పంపగా, ఆర్టిస్టుల నుంచి రామ్‌చరణ్, ఎన్టీఆర్ సహా సాంకేతిక నిపుణుల్లో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, లిరిసిస్ట్ చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్ సెంథిల్‌కుమార్‌లకు ఈ జాబితాలో స్థానం లభించింది. అకాడమీ సంస్థలో సభ్యత్వం ఎంపిక వృత్తిపరమైన అర్హతలపై ఆధారపడి ఉంటుంది. అకాడెమీ ప్రతినిధులుగా ఎంపిక కావటం అనేది 'ఆస్కార్' ను గెలుచుకోవటం కంటే ఎంతోగొప్పదిగా భావిస్తారు. ఈ జాబితాలో మన తెలుగు వారికి సముచితస్థానం లభించింది.
ఇదిలా ఉంటే కొత్తగా సభ్యత్వం పొందిన దర్శకుల జాబితాలో ఆర్ఆర్ఆర్ దర్శకుడు రాజమౌళి పేరు లేకపోవటం ఒకింత నిరాశకు గురిచేసింది. అయితే ఈజాబితాలో సూపర్ మోస్ట్ సీనియర్ దర్శకుడ మణిరత్నం పేరు సుస్థిరంగా కన్పించింది. ఈ కళాకారులు, సాంకేతిక నిపుణులను మా సభ్యత్వంలోకి స్వాగతిస్తున్నందుకు అకాడెమీ గర్విస్తోందని, వారు సినిమా విభాగాల్లో అసాధారణమైన ప్రతిభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అకాడెమీ ≫2

## టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు 5లో



మహారాష్ట్రలో ప్రజలు ఆషాఢ ఉత్సవాలను జరుపుకుంటున్న దృశ్యం

# మార్పులు, చేర్పులు!

అలాగే పార్టీపరంగా కూడా ఉన్నత శ్రేణిలో కీలక మార్పులురావచ్చని అంచనా. 2024లో లోక్‌సభ ఎన్నికలు, ఈ ఏడాది చివరిలో కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేబినెట్ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరామ్‌లలో ఈ ఏడాదిచివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గడచిన కొన్ని రోజులుగా హోంమంత్రి అమిత్‌షా, జెపినడ్డా, బిజెపి జాతీయ కార్యదర్శి అంతర్గత వ్యవహారాలుచూస్తున్న బిఎల్‌సంతోష్‌లు అనేక విడతలుగా చర్చలుజరిపారు. సంస్థాగతంగాను, రాజకీయంగాను పలు అంశాలు వీరి చర్చల్లో భాగం అయ్యాయి. మరోవైపు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై మూడో వారంలో జరుగుతున్నందున ఈలోపు పునర్వ్యవస్థీకరణ కేబినెట్ సమావేశం నిర్వహణకు నిర్ణయించడంపై కచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు ఉంటాయన్న సమాచారంతో ప్రస్తుత కేబినెట్ సభ్యులు మల్లగుల్లాలుపడుతున్నారు. గడచిన రెండేళ్లలో మోడీ మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు, చేర్పులు జరగలేదు. అయితే ఈ ఏడాదిమేనెలలోనే ప్రధానిమోడీ ప్రభుత్వం కిరన్‌రిజిజును న్యాయశాఖమంత్రిత్వ శాఖనుంచి తొలగించి ఆయన స్థానంలో అర్జున్‌రామ్ మేఘవాల్‌ను నియమించింది. 2021 జులైలో భారీ విస్తరణ కొనసాగించారు. 12 మంత్రులను తొలగించిన మోడీ 17 మంది కొత్త మంత్రులను ఎంపికచేశారు. గత ప్రక్షాళనలో మంత్రులు రవిశంకర్‌ప్రసాద్, హర్షవర్ధన్, ప్రకాష్ జవదేకర్, రమేష్‌పోఖ్రియాల్ నిశాంక్, సంతోష్ గ్యాంగ్‌వార్ వంటివారిని కేబినెట్‌నుంచి తొలగించారు. ఇక కొత్తవారయిన జోయతిరాద్యి సింధియా, నారాయణ రాణే, శరబానందసోనోవాల్, అశ్వినివైష్ణవ్‌లు కేబినెట్‌లోకి వచ్చారు. ఈనేపథ్యంలో రెండేళ్లుగా మళ్లీ విస్తరణ జోలికి వెళ్లని మోడీ రానున్న ఎన్నికల కోసం అయినా మంత్రివర్గ ప్రక్షాళనకు పూనుకుంటారని ఆశావహుల్లో కొంతమేర ఆశలు చిగురించాయి.

# కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు

లని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత,పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి,నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు,ఖనిజాలు,రసాయనాల నిల్వచేసే,తయారు చేసేవి,రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ,తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరీలో ఉండే పరిశ్రమలపై కచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది.అందుకు అనుగుణంగా నివేదికను రూపొందించి అందజేయాల్సి వుంటుంది.ఈ కమిటీల్లో ఛైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్,కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులుంటారు. కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి, అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకులకు అందించాలన్నారు. ఈ కమిటీల నివేదికలను కచ్చితంగా ఆయా కంపెనీలు,ఫ్యాక్టరీలు అమలు చేసి తీరాల్సివుంటుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు.ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు.ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేశారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను విశ్లేషించాలన్నారు.ఇదే సందర్భంలో విశాఖపట్నంలోని బ్రాండిక్స్ కు పునాది వేసి సుమారు 30వేల కుటుంబాలకు శాశ్వత ఉపాధి కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు.అక్కడ మహిళాసాధికారితకు పెద్దపీట వేసేలా ఎక్కువశాతం మహిళామణులే కుటుంబాలను ముందుండి నడిపిస్తుండడం చాలా చెప్పుకోదగ్గ విషయమని పేర్కొన్నారు.వస్త్ర తయారీ పరిశ్రమలను నెలకొల్పాలని ఎపిలో 'టోరే' సహా ఎనో పరిశ్రమలు సాక్ష్యాలుగా నిలిచాయని తెలిపారు. వస్త్ర పరిశ్రమ ప్రగతిలో మరింతగా రాణించేందుకు అన్వేషించాల్సిన మార్గాలపై, వనరులను ఉపయోగించుకుని కొరతలు, వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం, ఎపిని దేశీయ రంగంలో మరింతగా రాణించడం కోసం అధ్యయనం చేసి ప్రణాళిక చేయనున్నామన్నారు.రాష్ట్రంలోని ఉత్పత్తులైన నూలును ఫ్యాబ్రిక్‌గా మార్చడం, గార్మెంట్స్, గ్లోబల్ టెక్స్‌టైల్ రంగంలో గమ్యస్థానం మార్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. వస్త్రాల తయారీలో సాంకేతికపరిజ్ఞానం, పరిశోధనాసంస్థలను, శిక్షణతోపాటు పరిశ్రమలతో సమన్వయం చేసేందుకు తగిన ఆర్థిక, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రోత్సాహక విధానాలతో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌలిక సదుపాయాలు అందజేయడంతోపాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్‌ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు. సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది.



హర్యానాలోని గురుగ్రామ్‌లో కుండపోత వర్షాలకు రోడ్లపై భారీగా వరదనీరు ప్రవహిస్తున్న దృశ్యం

# గంటల్లోనే పరిష్కారం

తన సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల జిల్లాల్లోని పోలీసులకు సమాచారం అందించారని,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన అనుమానితుల కదలికలపై పూర్తి నిఘాను ఏర్పాటు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా కృష్ణాజిల్లా,గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారినుండి బాలుడిని క్షేమంగా రక్షించి నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్‌కు చెందిన లింగం దేవేందర్,పామర్రు మండలం గూడూరుకు చెందిన ఈశ సుభాషిణి, తూలిమెల్ల మంగాలాణిలను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. దర్యాప్తులో లింగం దేవేందర్ అలియాస్ దేవేంద్ర హైదరాబాద్‌లో 2012 బ్యాచ్‌లో హోంగార్డుగా నియామకమయ్యాడు. 2022లో ఇతనిపై గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్ కేసులో అరెస్ట్ కావడి జైలుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇతనిని హోంగార్డు విధుల నుండి తప్పించారు. గోపీకృష్ణ,లింగం దేవేందర్‌ల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో గోపీకృష్ణను ఎలాగైనా పట్టుకుని డబ్బులు వసూలు చేయాలని లింగం దేవేందర్, వనుంబత్తిన బుజ్జిబాబు,ఈశ సుభాషిణి, తూలిమెల్ల మంగాలాణిలు కలుసుకొని తొలుత ఒక ప్రణాళిక వేసుకొని విజయవాడలోని గోపీకృష్ణ ఇంటికి వచ్చారు. గోపీకృష్ణ ఇంటిలో లేకపోవడంతో అతని భార్యను వివరాలడిగి తెలుసుకొని,ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఇంటి బయట ఆడుకుంటున్న గోపీకృష్ణ కుమారుడిని కిడ్నాప్ చేసి తుమ్మలపాలెంకు తీసుకొని వెళ్లిపోయారు. రూ.50 లక్షల డబ్బులివ్వకపోతే గోపీకృష్ణను చంపేస్తామని ఫోన్‌చేసి బెదిరించారు. పోలీసులకు,ప్రత్యేక బృందాలకు వచ్చిన సమాచారం మేరకు కేవలం గంటల వ్యవధి లోనే 28 రాత్రి సమయంలో గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకొని బాలుడిని రక్షించడంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక బృందాలను ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా అభినందించారు. బాధిత కుటుంబం సిపి క్రాంతి రాణా టాటాను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాన్వాయ్ అడ్డగింత

దని అభిప్రాయపడింది. అలాగే ప్రధాని మోడీ మౌనాన్ని ప్రశ్నిస్తోందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ యాత్రపై పోలీసులు స్పందించారు. భద్రతా కారణాలతో ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలో బిష్ణుపుర్ వద్ద కాంగ్రెస్ నేత కాన్వాయ్‌ను నిలిపివేశామని చెప్పారు. చురాచాంద్‌పుర్‌కు రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో వెళ్లాలని సూచించామన్నారు. హింసాత్మక ఘటనలు పునరావృతమవుతాయని మేం ఆందోళన చెందాం. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ఆయన కాన్వాయ్‌ను భిష్ణుపుర్‌లో ఆపివేయాలని కోరాం' అని వెల్లడించారు.

# బెంగళూరులో..

మతపరమైన హింసను సమిష్టిగా కట్టడిచేయాలని, అలాంటి కుట్రలను భగ్నంచేయాలని నిర్ణయించినట్లు సమావేశం తర్వాత పవార్ పేర్కొన్నారు. రాష్ట్రాలవారీ వ్యూహంతోపాటు జాతీయ ఎన్నికలకు ఉమ్మడి వ్యూహంపైనా చర్చించినట్లు తెలిపారు. అయితే ఇపుడు హటాత్తుగా సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ఎన్‌సిపి అధినేత పవార్ సూచించడంతో ఇపుడు విపక్ష కూటమి రెండోభేటీ హిమాచల్‌ప్రదేశ్‌నుంచి కర్ణాటకకు మారింది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/06/23

```
DAY - SINGAM SERIES  Dr No:193
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 23060
3rd Prize Rs.3500/-
03886 16125 26960 50116 51311
63285 67552 86962 89964 95384
4th Prize Rs.200/-
1937 2042 3409 4137 5293 6053 6120
8564 8755 9401
5th Prize Rs.100/-
2815 3064 3510 5687 5758 6535 6759
7123 8617 8829
6th Prize Rs.50/-
0132 1903 3419 4703 6541 7858 9270
0259 2165 3649 4723 6675 7885 9511
0656 2274 3701 4785 6851 7913 9576
0668 2631 3708 5007 7009 7943 9659
0680 2677 3866 5046 7041 8031 9701
1009 2684 3948 5078 7175 8331 9837
1067 2753 3974 5095 7233 8346 9847
1147 2786 4015 5451 7302 8487 9863
1170 2931 4056 5678 7414 8549 9869
1178 3042 4384 5879 7428 8703 9889
1427 3166 4393 6068 7560 8950
1757 3303 4399 6288 7581 9019
1797 3318 4632 6447 7615 9128
1844 3326 4682 6485 7681 9166
1870 3346 4683 6504 7747 9229
```

```
DAY - KUIL SERIES  Dr No:193
1st Prize Rs.100000/- 348482
2nd Prize Rs.7000/- 14308
3rd Prize Rs.3500/-
24693 31806 44316 44696 48439
53311 71169 81114 84346 93015
4th Prize Rs.200/-
1295 2601 2807 2827 5482 6115 6251
8747 9313 9555
5th Prize Rs.100/-
0891 1798 4110 4283 5113 5373 6022
6471 8157 8571
6th Prize Rs.50/-
0037 1489 3072 4426 6299 7442 8940
0064 1609 3075 4801 6302 7557 9208
0239 1612 3141 4843 6352 7638 9234
0253 1800 3144 4887 6422 7646 9290
0254 1831 3358 4889 6460 7865 9395
0394 2035 3373 4950 6494 7931 9561
0446 2044 3375 5236 6593 7950 9622
0608 2156 3605 5337 6745 7994 9709
0645 2448 3709 5597 6746 8007 9728
0672 2631 3829 5601 6758 8459 9754
0920 2736 4003 5636 6879 8574
0992 2806 4218 5688 7085 8733
1081 2959 4300 5727 7164 8762
1152 2961 4342 5941 7247 8824
1357 3022 4405 6199 7430 8934
```

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:29/06/23

```
DAY - ROSA SERIES  Dr No:193
1st Prize Rs.100000/- 564529
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11443 14527 28988 34167 35481
60878 65261 82685 87564 87647
4th Prize Rs.200/-
1540 2949 4764 5605 5931 6820 7218
7616 9029 9207
5th Prize Rs.100/-
1915 2301 4671 5220 5314 7639 7951
8282 9416 9562
6th Prize Rs.50/-
0136 2225 3316 4707 6107 7500 9180
0279 2410 3319 4777 6209 7521 9374
0392 2416 3463 4788 6433 7629 9460
0675 2448 3471 4824 6453 7704 9465
0699 2512 3567 4908 6587 7734 9601
0845 2614 3586 4970 6858 7795 9703
1023 2689 3601 5255 7050 8146 9780
1320 2696 3712 5444 7069 8191 9824
1809 2964 4096 5558 7089 8555 9856
1836 2976 4116 5564 7210 8667 9935
1876 3027 4406 5897 7219 8757
1905 3076 4450 5927 7256 8828
1960 3125 4464 5972 7315 8844
1974 3248 4510 6070 7455 8979
1995 3275 4683 6095 7470 9094
```

```
DAY - DEAR SERIES  Dr No:193
1st Prize Rs.100000/- 667287
2nd Prize Rs.7000/- 81577
3rd Prize Rs.3500/-
01749 40372 44938 49305 59987
62885 81525 83482 89425 98707
4th Prize Rs.200/-
0145 0361 3432 4924 5487 6158 6219
6720 9480 9709
5th Prize Rs.100/-
0680 0737 1400 4334 5425 5516 5919
8347 9449 9856
6th Prize Rs.50/-
0024 1492 2092 4102 5195 7511 8889
0114 1503 2556 4212 5228 7532 8938
0140 1593 2587 4259 5380 7567 8991
0220 1626 2925 4270 5656 7651 9076
0242 1639 3110 4352 6204 7688 9148
0384 1642 3134 4460 6459 7930 9174
0397 1698 3200 4503 6621 7994 9292
0470 1774 3221 4610 6645 8045 9492
0663 1817 3306 4632 6697 8109 9666
0793 1888 3363 4759 6842 8150 9729
0797 1890 3415 4911 6860 8274
0946 1919 3419 5026 6917 8324
1228 1921 3634 5058 6947 8428
1247 1994 3865 5113 6950 8459
1421 2034 4028 5169 6953 8816
```

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/06/23

```
DAY - THANGAM SERIES  Dr No:193
1st Prize Rs.100000/- 928253
2nd Prize Rs.7000/- 80712
3rd Prize Rs.3500/-
14919 16317 16326 41820 42533
54176 74126 77666 86085 91895
4th Prize Rs.200/-
1009 1389 1716 3242 3990 5139 5883
6209 7687 9690
5th Prize Rs.100/-
1211 3037 5588 5706 6115 6122 6331
9269 9613 9903
6th Prize Rs.50/-
0012 1517 3042 4659 6204 7418 8818
0030 1648 3051 4902 6222 7546 8886
0089 1732 3109 5097 6314 7585 8913
0091 1813 3293 5437 6376 7652 9393
0465 1837 3400 5565 6377 7703 9628
0640 1966 3467 5648 6390 8060 9634
0675 2115 3483 5725 6480 8121 9713
0766 2138 3572 5765 6601 8208 9715
0876 2187 3657 5822 6730 8300 9819
0947 2370 3891 5885 6942 8307 9986
1183 2485 4058 6097 6945 8310
1209 2720 4102 6107 6952 8326
1260 2754 4365 6150 7024 8417
1404 2794 4415 6159 7080 8501
1459 2938 4638 6202 7373 8513
```

```
DAY - VAIRAM SERIES  Dr No:52
1st Prize Rs.50000/- 118631
2nd Prize Rs.7000/- 61938
3rd Prize Rs.3500/-
02516 05304 05980 26681 33428
39767 48252 48664 66843 99351
4th Prize Rs.200/-
0003 0377 2374 2671 3029 3848 4695
5210 6486 7131
5th Prize Rs.100/-
0112 0221 1133 1339 2378 3536 4616
5961 6980 8169
6th Prize Rs.50/-
0009 1330 3304 4484 5721 6777 8890
0030 1475 3346 4529 5734 6817 9035
0051 1570 3400 4595 5750 6891 9067
0099 1637 3408 4787 5778 7107 9082
0160 1662 3453 4924 5787 7232 9379
0251 2243 3475 5032 5828 7436 9383
0480 2307 3494 5121 5901 7454 9480
0603 2467 3644 5185 5998 7548 9584
0604 2514 3820 5221 6146 7858 9872
0689 2626 3915 5231 6208 7941 9948
0693 2832 4004 5243 6356 8007
0794 2926 4072 5328 6411 8165
0852 3026 4140 5427 6436 8457
0928 3242 4148 5449 6466 8779
1146 3251 4454 5472 6702 8816
```

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/06/23

```
DAY - NALLANERAM SERIES  Dr No:193
1st Prize Rs.50000/- 252483
2nd Prize Rs.7000/- 54026
3rd Prize Rs.3500/-
12203 14133 17655 32411 35172
38414 58309 60891 61898 82615
4th Prize Rs.200/-
1133 2370 3928 4204 4280 4433 5210
6865 7090 9149
5th Prize Rs.100/-
0547 1960 2460 3691 5145 5585 5791
6150 6157 7910
6th Prize Rs.50/-
0176 1188 2851 4385 5795 7170 9144
0323 1351 2859 4415 5898 7397 9264
0344 1412 3014 4437 5903 7427 9487
0468 1444 3024 4492 5920 7524 9545
0489 1522 3168 4683 6152 7627 9562
0500 1603 3241 4703 6569 7683 9634
0553 1696 3604 4816 6574 7769 9637
0631 1699 3649 5002 6593 7997 9707
0751 1772 3738 5188 6698 8204 9747
0759 1846 3803 5273 6854 8568 9945
0884 2031 3880 5281 6871 8572
0888 2083 4107 5294 6891 8671
1025 2151 4175 5385 6971 8799
1030 2450 4341 5533 6978 8889
1039 2642 4376 5739 7073 8940
```

```
DAY - MANI SERIES  Dr No:52
1st Prize Rs.50000/- 647953
2nd Prize Rs.7000/- 02161
3rd Prize Rs.3500/-
03717 05013 09861 28424 37744
43611 46772 47845 70169 88791
4th Prize Rs.200/-
0575 1770 2268 3260 3550 3809 5185
6034 7711 8707
5th Prize Rs.100/-
0036 0132 1259 3898 4129 4266 5736
8303 9658 9953
6th Prize Rs.50/-
0071 1689 2642 4294 6663 7960 9255
0116 1742 2700 4337 6733 8097 9274
0120 1847 2903 4441 6752 8098 9332
0140 1978 2948 4875 7117 8286 9393
0215 2056 3283 5217 7264 8351 9525
0225 2060 3424 5257 7268 8357 9629
0408 2088 3779 5348 7323 8443 9723
0613 2115 3819 5514 7375 8488 9882
0795 2128 3909 5709 7389 8617 9914
0797 2284 3933 5861 7412 8666 9962
1242 2354 4021 5995 7422 8752
1267 2374 4097 6239 7535 9008
1477 2433 4168 6381 7797 9068
1581 2531 4174 6408 7842 9122
1686 2599 4176 6657 7915 9187
```

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:29/06/23

```
DAY - KUMARAN SERIES  Dr No:193
1st Prize Rs.50000/- 745614
2nd Prize Rs.7000/- 35751
3rd Prize Rs.3500/-
02919 10436 33176 41781 42451
55996 57018 63831 82061 88398
4th Prize Rs.200/-
0736 1648 3066 3845 5218 6653 7695
9205 9317 9678
5th Prize Rs.100/-
0104 4523 4998 6642 7382 7391 8956
9311 9833 9963
6th Prize Rs.50/-
0239 1390 2412 4191 5746 7143 8707
0316 1447 2444 4212 5829 7153 8780
0352 1460 2632 4271 6003 7225 8872
0390 1476 2737 4355 6021 7418 8988
0497 1523 2774 4398 6165 7442 9264
0499 1810 3041 4414 6319 7641 9307
0526 1811 3260 4415 6422 7662 9394
0628 1821 3397 4553 6514 7717 9726
0702 1855 3507 4585 6663 8077 9857
0706 1864 3586 4714 6709 8195 9968
0722 1904 3681 4854 6719 8252
0776 2168 3755 5184 6744 8406
1080 2301 3770 5636 6844 8505
1191 2343 3978 5674 6882 8526
1283 2397 4187 5700 6978 8584
```

```
DAY - VISHNU SERIES  Dr No:193
1st Prize Rs.50000/- 442527
2nd Prize Rs.7000/- 53114
3rd Prize Rs.3500/-
06765 16640 29133 51757 64018
69047 77380 82822 83098 96953
4th Prize Rs.200/-
0069 1911 2203 2273 2523 4776 5012
6737 8601 9761
5th Prize Rs.100/-
0028 2199 2703 2906 3395 4266 5163
6654 7720 9320
6th Prize Rs.50/-
0027 1878 3655 4742 6500 7896 9036
0198 1909 3656 4762 6577 7903 9077
0252 2044 3660 4830 6580 8049 9264
0419 2091 3676 5122 6642 8114 9309
0515 2105 3747 5316 6815 8135 9469
0784 2289 3906 5321 6820 8171 9551
0901 2494 3943 5362 6833 8190 9694
0971 2564 3988 5389 7048 8226 9884
1044 2630 4078 5390 7208 8432 9946
1058 2664 4227 5466 7211 8531 9991
1121 3055 4322 5891 7273 8611
1175 3081 4352 6018 7527 8615
1682 3354 4411 6205 7544 8812
1754 3611 4442 6313 7580 8898
1798 3651 4552 6419 7700 8936
```

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:29/06/23

```
SWARNALAXMI SERIES  Dr No:193
1st Prize Rs.50000/- 859804
2nd Prize Rs.7000/- 83203
3rd Prize Rs.3500/-
15109 26371 37413 48438 59535
61826 72615 83923 94516 95737
4th Prize Rs.200/-
0474 0676 1923 4993 5342 5782 6381
6659 9075 9762
5th Prize Rs.100/-
1337 1371 1717 3321 4882 6309 7241
7661 8278 9568
6th Prize Rs.50/-
0127 1571 2764 4070 5955 7468 8953
0235 1654 2815 4242 6100 7670 9074
0254 1727 2821 4485 6254 7737 9108
0349 1786 3068 4712 6351 7875 9159
0525 1847 3090 4744 6409 7978 9387
0553 1866 3091 4946 6443 8054 9596
0557 2056 3250 4957 6802 8183 9601
0563 2096 3267 4958 7015 8190 9778
0638 2180 3420 5141 7038 8216 9802
0703 2195 3505 5169 7111 8334 9857
0950 2230 3761 5280 7142 8543
1053 2606 3810 5359 7233 8551
1253 2691 3856 5436 7319 8553
1404 2693 3911 5574 7320 8742
1461 2710 4069 5848 7376 8923
```

```
DAY - LION SERIES  Dr No:52
1st Prize Rs.50000/- 836906
2nd Prize Rs.7000/- 58242
3rd Prize Rs.3500/-
14565 25538 36155 47363 58762
69804 71636 82322 82948 93888
4th Prize Rs.200/-
0819 1402 1469 2242 2818 4426 5912
7869 8818 9778
5th Prize Rs.100/-
0646 0738 1218 2020 2126 2598 3257
3938 5003 9991
6th Prize Rs.50/-
0058 2100 3441 4791 6161 8162 9414
0189 2388 3480 4825 6280 8168 9446
0266 2482 3481 4972 6412 8461 9455
0312 2561 3596 5124 6453 8522 9476
0317 2620 3692 5135 6584 8551 9506
0732 2701 3830 5260 6997 8673 9538
0935 2759 3891 5406 7068 8917 9571
1203 3050 4057 5422 7100 8941 9612
1479 3092 4081 5477 7223 9004 9850
1617 3133 4369 5479 7273 9015 9909
1827 3146 4438 5919 7291 9153
1829 3166 4488 5938 7421 9215
1842 3299 4529 6022 7778 9238
1884 3380 4626 6026 7850 9373
2052 3437 4731 6114 7856 9409
```

# తెలంగాణలో 4,01,405 ఎకరాల పోడుకు పట్టాలు సిద్ధం

## నేడు అసిఫాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌చే పారంభం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాల పంపిణీకి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా శుక్రవారం ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,01,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాలను సిద్ధం చేశారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూర నుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందనున్నాయి. కాగా ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. అయితే సాధారణ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ రావడం, అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించడంతో ఈ నెల 30వ తేదీకి వాయిదా పడింది.

ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల పంపిణీ ప్రారంభించడానికి ముందు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నారు. కోమురం భీమ్ ,కొట్నాక భీంరావ్ విగ్రహాల ఆవిష్కరణ చేయనున్నారు. తర్వాత జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

# తమిళనాడు కేబినెట్‌నుంచి బాలాజీ డిస్మిస్

## గవర్నర్ విచక్షణాధికారాలతో తొలగింపు

**చెన్నై,జూన్ 29:** మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టుచేసిన తమిళనాడు అబ్కారీ, విద్యుత్‌శాఖలమంత్రి సెంథిల్ బాలాజీని తమిళనాడు గవర్నర్ ఆర్ఎస్ రవి డిస్మిస్‌చేసారు. ఈమేరకు గురువారం గవర్నర్ కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మంత్రివర్గం నుంచి గవర్నర్ తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి సెంథిల్ బాలాజీని తొలగించారు. బాలాజీని మండలిలో కొనసాగిస్తే చట్ట విరుద్ధం అవుతుందని, సహేతుకమైన విచారణకు ఆటంకం కూడా కలుగుతుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. అలాగే రాజ్యాంగం ఉల్లంఘించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఒక రాష్ట్ర కేబినెట్‌మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు గవర్నర్‌కు లేవని తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ పేర్కొన్నారు. బాలాజీని డిస్మిస్‌చేయడంపై న్యాయపరంగాపోరాటంచేస్తామని తమిళనాడు సిఎం వెల్లడించారు. తమిళనాడు కేబినెట్‌లోమంత్రిగా బాలాజీ కొనసాగుతున్నా ఆయనకు ఎలాంటి శాఖలు కేటాయించలేదు. ఆయన శాఖలను ఇద్దరు సీనియర్‌మంత్రులకు కేటాయించారు.

### వారం - వర్జ్యం

**30-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
ద్వాదశి రా.09-55; విశాఖ మ.01-22
వర్జ్యం సా.05-19 ల 06-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# బహిరంగ చర్చకు రాగలరా?

సాయాన్ని రూ.7,500లకే పరిమితం చేశాన్నారు. జగన్ మాటలు నమ్మిమోసపోయి రైతులకు చివరకు చావులే దిక్కయ్యాయని అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 2వస్థానంలో నిలిచిందంటే అందుకు కారణం జగన్ నిర్వాహకమే అన్నారు. పంటల బీమా కింద రైతులకు చెల్లించాల్సిన వాటాను కూడ తమ ప్రభుత్వమే చెల్లిస్తుందనిచెప్పి, వారిని నమ్మించి, చివరకు వారి వాటా, ప్రభుత్వ వాటా ఏదీ కట్టకుండా రైతులను నట్టేటముంచారన్నారు.

**పేదల వైద్యంలోనూ మోసమేనా?**

అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పిన జగన్, ఆ ప్రకారం రూ.1000 దాటిన అన్ని వైద్యసేవలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తాయి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు అందుతాయని ఊదరగొట్టారని, 4 ఏళ్లుగా రాష్ట్రంలో ఎక్కడైనా పేదలకు సరైన వైద్యం అందుతోందా? జగన్ చెప్పిన ఆరోగ్యశ్రీ పేదలు అనారోగ్యశ్రీగా మారి పూర్తిగా అటకెక్కిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీకింద ఆసుపత్రులకు చెల్లించాల్సిన నిధులు చెల్లించకపోవటంతో పేదలకు అందాల్సిన వైద్యసేవలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా నిలిచిపోయింది నిజంకాదా అని ప్రశ్నించారు. పేదలకు వైద్యం దూరం చేయటమేనా 99శాతం హామీలు నెరవేర్చడమంటే? అని అన్నారు. పేదలకు25 లక్షల ఇళ్లు నిర్మిస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్లలో 865 ఇళ్లు మాత్రమే కట్టారన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 10 లక్షల మందికి ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లిస్తూ, మిగిలినవారి నోట్లో మట్టికొట్టారన్నారు. టిడిపి ప్రభుత్వంలో 16 లక్షలమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుకున్నారని అన్నారు.

**తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రతిరైతుకీ ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం**

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక రైతులకు న్యాయంచేసి తీరుతామని అన్నారు. రైతు ఆత్మహత్యలు లేకుండా చూస్తామని, రాష్ట్రంలోని ప్రతి రైతుకి ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి

ప్రకటించింది. ఈసందర్భంగా అకాడెమీ ప్రెసిడెంట్ జానెట్ యాంగ్, సిఇఒ బిల్ క్రామెర్ మాట్లాడుతూ, చలన చిత్ర కళలు శాస్త్రాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులపై కీలక ప్రభావం చూపారని వ్యాఖ్యానించారు.

**అకాడెమీ -2023 కొత్త సభ్యత్వంలో ఆహ్వానితులు:**

నటీనటులు: జర్ అమీర్-ఇబ్రహీమి, సాకురా ఆండో, సెల్మా బ్లెయిర్, మార్షా స్టెఫానీబ్లేక్, ఆస్టిన్ బట్లర్, రౌల్ కాస్టిల్లో, చాంగ్ చెన్, రామ్‌చరణ్, కెర్రీ కాండన్, రాబర్ట్ జాన్‌డేవి, డాలీ డి లియోన్, మార్టినా గెడెక్, బిల్ హాడర్, నికోలస్ హౌల్ట్, స్టెఫానీ హ్సు, టిన్‌లోక్ కూ, విక్కీ క్రిప్స్, జోవన్నా కులిగ్, లాషన లించ్, ఒక మార్టినెజ్, నోయెమీ మెర్లాంట్, పాల్ మెస్కల్, రిచర్డ్ మోఫ్-డామిజో, కేకే పామర్, పార్క్ హే-ఇల్, కే హుయ్ క్వాన్, ఎన్టీరామారావు జూనియర్ (ఎన్టీఆర్), పాల్ రైజర్, రోసా సలాజర్ ఉన్నారు.

**సంగీతం-సాహిత్యం విభాగం:**

జీవ్ మిచెల్ బెర్నార్డ్, రఫీక్ భాటియా, అలైన్ బౌబ్లిల్, డేవిడ్ బక్లీ, డేవిడ్ బైర్న్, డొమినిక్ జార్జ్ సెర్టో, చంద్రబోస్, ఇయాన్ చాంగ్, అన్నే-కాత్రిన్ ఎలిసబెత్ డెర్న్, అన్నా డ్రుబిచ్, ఎంఎం కీరవాణి, పెంక కౌనెవా, ర్యాన్‌లాట్, జెల్టియా మోంటెస్, స్టార్ పేరోడి, టేలర్ స్విఫ్ట్, దారా టేలర్, అబెల్ మక్కోనెనన్ టెస్ఫే, 'ది వీకెండ్' ఉన్నారు. కాగా, దర్శకుల విభాగంలో మణిరత్నం, సినిమాటోగ్రాఫర్స్ విభాగంలో కెకె సెంథిల్ కుమార్ పేర్లు కన్పించాయి.

### వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. వ్యాపారుల సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**కుంభం:** స్వల్ప ధన లాభం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## నేటి నుండి గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం (నేటి)నుండి మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు (అభిధేయక అభిషేకాలు)జరగనుంది. శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఏడాదికోసారి స్వర్ణకవచాలను తొలగించి శుద్ధిచేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా శుక్రవారం తొలిరోజు కవచాధివాసం, జులై 1న రెండవరోజు కవచప్రతిష్ట, చివరగా 2వతేదీ కవచసమర్పణ చేస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడురోజులు ఆలయంలో మహాశాంతిహోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయం 10గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, మధ్యాహ్నం శతకలశస్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసం జ్యేష్టానక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు.

## స్పై విజయవంతం

### తిరుమలలో నటుడు నిఖిల్

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల విడుదలైన స్పైచిత్రం విజయవంతంగా ప్రదర్శిస్తోందని, ప్రేక్షకులు అభిమానంతో చిత్రం డిస్ట్రిబ్యూటర్లు లాభాలు అందుకుంటున్నారని నటుడు నిఖిల్ అన్నారు. వేంకటేశ్వరస్వామి దయతో చిత్రం అందరి అభిమానం చూరగొందన్నారు. చిత్రం విజయవంతంతో గురువారం ఉదయం దేవుని ఆశీస్సులందుకున్నానని నిఖిల్ తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిసేవలో ఉత్తంకుమార్‌రెడ్డి

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం ఎంపి ఉత్తమకుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ద శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వర స్వామి ఆలయంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ చేపట్టారు. నేడు ఉత్సవమూర్తులకు పవిత్రప్రతిష్ట, రేపు పవిత్రసమర్పణ, 2వతేదీ మహాపూర్ణాహుతి జరుగుతుంది. చివరగా 2వతేదీ సాయంత్రం 6గంటలకు పంచమూర్తులకు తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి,అర్చకులు పాల్గొన్నారు.

## కొమ్మినేనికి నాటా అవార్డు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర అమెరికా తెలుగు సమితి(నాటా) అవార్డు ఇన్ జర్నలిజం-2023కు ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు.ఈ నెల30 నుంచి జూలై3వ తేది వరకు అమెరికాలోని డల్లాస్ నగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కొమ్మినేని శ్రీనివాసరావు అందుకుంటారు. మీడియా అకాడామి కార్యాలయ వర్గాలు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపాయి. తెలుగు ప్రజల పంస్కృతి,సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ వివిధ రంగాల్లోని ప్రముఖులు,ఆయా రంగాల్లో చేసిన విశేషకృషికి నాటా ఉత్సవా సందర్భంగా అవార్డును ప్రధానం చేసి సత్కరిస్తారు.
కొమ్మినేని శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలుగా తెలుగు పాత్రి కేయ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కొన్ని ప్రసార మాధ్యమాల్లోను ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు.నాటా ఆయన ప్రతిభను గుర్తించి ఈఏడాదికి ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.

# అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు

## కల సందేశాన్ని అమలుకు పూనుకున్న ప్రవక్త

### బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధన



ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో బక్రీద్ సందర్భంగా ప్రసంగిస్తున్న ముఫ్తీనయిం

**శ్రీకాళహస్తి, జూన్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో గురువారం మూడు ఈద్‌గాహ్‌లు ముస్లిం సొదరుల ప్రార్థనలతో పునీతమయ్యాయి.బక్రీద్ సందర్భంగా రాజీవ్‌నగర్,ఈదుల గుంట, అయ్యలనాడు చెరువుల్లోని ఈద్‌గాహ్‌లలో భక్తి ప్రవర్తులతో అల్లాహ్‌కు మొకరిల్లి తాము తెలిసి తెలియక చేసిన పాపాలను క్షిమించాలంటూ కన్నీరు మున్నీరు అయ్యారు. ముఖ్యంగా ఈదుల గుంట ఈద్ గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ ప్రసంగం ఇట్టే ఆకట్టుకుంది.పేస్ ఇమాంలు హాఫీజే ఖుర్ ఆన్‌లు రేహాన్, మహమ్మద్ అలిలు పాల్గొన్నారు.

**ప్రవక్తల త్యాగనిరతి మార్గదర్శకం కావాలి:**
మహానీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని గురువారం మసీదుల్లో జరిగిన ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్లో మత గురువు ముఫ్తీ నయిం సాహెబ్ వివరించారు.ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీ నయిం సాహెబ్ ప్రవక్తలలో ఇబ్రహీం ఖలీలుల్లా సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరించారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థకమన్నారు. 'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహానీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని అలాంటి మహానీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

**ప్రవక్తల దైవభక్తి అనిర్వచనీయం:**
ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ఇస్మాయిల్ జబీఉల్లాలు తండ్రి కొడుకులని వివరించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించారన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు. ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్గిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచీనీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్దపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు.అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్ సాహెబ్, ఖలీలుల్లా హుసేని, ఉమర్ వారి సహాచరులు పర్యవేక్షించారు.అలాగే హాఫీజే ఖుర్ ఆన్‌లు నసీం అఖ్తర్, మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు. నూర్‌ఏ మస్‌జిద్ తరపున మీర్జా సాహెబ్, ఎస్ ఆర్ రఫీ అహమ్మద్‌లు సహకరించారు.

**భక్తి శ్రద్దలతో ప్రార్థనలు:**
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగల్ని హిందూ ముస్లింలు కలసి జరుపుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో గురువారం ముస్లింల బక్రీద్ పండగ సందర్భంగా పలువురు స్నేహితులు ఈద్‌గాహ్‌ల వద్ద హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఉదయం 7గంటలకు అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్‌లో ఉదయం 8గంటలకు ప్రార్థనలు జరిపారు.9 గంటలకు అయ్యలనాడుచెరువు వద్ద ప్రార్థనలు జరిపారు. పండగ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు దేశం,తెలంగాణలో మార్పుకోరుకుంటున్నారు

### వరుణదేవుడు కరుణించి రైతులను ఆదుకోవాలి: మాజీ ఎంపి పొన్నం



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రైతులు ఆనందంగా ఉంటే వ్యవసాయం అభివృద్ధిచెందుతుందని, రైతాంగం సంతోషంగా ఉండటానికి వరుణదేవుడు సకాలంలో వర్షాలు కురిపించాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతిపక్షాలు, రాష్ట్రదేశంలోని ప్రజలు రానున్న రోజుల్లో రాజకీయంగా మార్పులు కోరుకుంటున్నారని, ముఖ్యంగాతెలంగాణాలో గత పదేళ్ళపాలనలో అభివృద్ధిశూన్యమన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, రైతులకు న్యాయం జరగలేదని, సాయం అందలేదని,పేదలకు ఇళ్ళపట్టాలు లేవని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణాలో పుంజుకుని ఎన్నికల్లో గెలిచి సోనియా నాయకత్వంలో తెలంగాణా అన్ని విధాలా అభివృద్ధిచెందుతుందని ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు.

## కాస్త విశ్రాంతి తీసుకోనివ్వండి!

### కొండపై క్షురకులకు విశ్రాంతి గదుల్లేవంటూ ఆవేదన




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటం....ఏడుకొండల వెంకన్నను దర్శించుకుంటున్న 90వేలమంది భక్తుల్లో సరాసరి 40వేలమంది భక్తులు తమ మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పిస్తున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమలలో టిటిడి తలనీలాలు తీయించేందుకు వీలుగా ప్రధాన కల్యాణకట్టతో బాటు మరో 10వరకు మినీ కల్యాణకట్టలు నిర్వహిస్తోంది. ఏటా తలనీలాల విక్రయాల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి దాదాపు 400కోట్లరూపాయలకుపైగానే ఆదాయం వస్తోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు క్షురకులననియమించారు. తిరుమలలో ప్రస్తుతం మొత్తం 1189 మందివరకు క్షురకులు విధులు నిర్వహిస్తుండగా వీరిలో 214మంది మహిళా క్షురకులు ఉన్నారు. వీరంతా 337మంది రెగ్యులర్ క్షురకులు, 639 మంది పీస్‌రేట్‌క్రింద సేవలందిస్తున్నారు. వీరికి సహాయకులుగా 20మంది మేస్త్రీలు,

**46మంది సహాయకులు రోజువారీగా**
3షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. తిరుమలలోని ప్రధాన కల్యాణకట్ట ప్రతి రోజూ 24గంటలూ భక్తులతో రద్దీగా ఉంటుంది. ఇక వారాంతం,సెలవురోజుల్లో ప్రత్యేక పర్వదినాల్లో మరీ భక్తుల సంఖ్య రెట్టింపయితే తలనీలాలు సమర్పించేవారి సంఖ్య కూడా పెరుగుతుంది. వీరంతా విధులు నిర్వహించే సమయంలో మధ్యాహ్నం వేళ,రాత్రిపూట విధులు ముగించుకుని కొంతసమయం విశ్రాంతి తీసుకునే సదుపాయం లేదనే వాదన క్షురకులు వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న కాలానికనుగుణంగా కల్యాణకట్టలో కూడా సేవలు విస్తృతం కావడంతో భక్తులకు సేవాభావంతో క్షురకులు తలనీలాలను భక్తితో తీస్తున్నారు.గతంలో క్షురకులకు విశ్రాంతి గదులు అవసరమని పలు దఫాలుగా టిటిడి ధర్మకర్తలమండలికి, టిటిడి అధికారులకు విన్నవించారు. అయినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ రూపొందించలేదనేది క్షురకుల వాదన. విశ్రాంతి గదులు ఉంటే కొంతసమయం క్షురకులు విశ్రాంతి తీసుకోవడమో లేక తిరుపతి పరిసరాలనుంచి విధులకు హాజరయ్యే క్షురకులు కొంతముందుగా వచ్చి తిరుమలకొండపై విశ్రాంతి తీసుకునేందుకు వీలుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టిటిడిలో ఉద్యోగుల సమస్యలపై, సంక్షేమంపై సానుకూలదృక్పధంతో ఆలోచన చేస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కల్యాణకట్టల్లో విధులు నిర్వహించే క్షురకులకు విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఆదిశగా ఇప్పటికే టిటిడి జనరల్ ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షుడు మునివెంకటరెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, ఎల్‌ఎన్‌వి రవికుమార్ సమస్యను ఇఒ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

## నేడు అర్జున తపస్సు! కదలి రానున్న భక్త జనం



అర్జున తపస్సు దృశ్యం(ఫైల్)

**శ్రీకాళహస్తి,జూన్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చి తరించే ఉత్సవాల సందర్భంగా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేపట్టారు. కాబట్టి అంగరంగ వైభవంగా భక్తులు, పట్టణప్రజలు మెచ్చే విధంగా నిర్వహించుటకు సన్నాహాలు చేపట్టారు. ప్రతి ఏడాది అధికారులు ప్రణాళికా బద్దంగా నిర్వహించటం ఆనవాయితి. దాంతో మున్సిపల్, దేవాదాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేస్తున్నారు. ఓ వైపు ఆలయం మరో వైపు పోలీసు అధికారి, ఇంకొక వైపు మున్సిపాలిటి భక్తులకు సౌకర్యాల కల్పనలో తలమునకలై ఉన్నారు.
శుక్రవారం మధ్యాహ్నం ఆలయం ఎదురుగా 'అర్జున తపస్సు కార్యక్రమాల్ని' నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు పట్టణ నలుమూలల్లోని భక్తులు వేలాది మంది తరలి వస్తారు. వచ్చిన భక్తులకు ఆహ్లాదం కల్పించుటకు ఇప్పటికే ఎన్నో వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయంచట్టు ఏర్పాట్లు చేశారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు ఇప్పటికే బారికాడ్లు నిర్మాణంలో తలమునకలై ఉన్నారు.అంతేకాక భక్తుల తోసులాట తొక్కిసలాట చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఇఒ తన సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్యకు సూచించారు. ఈ నేపధ్యంలో ఇంజనీరింగ్ విభాగం ఇక్కడతిష్టవేసి ఏర్పాట్లు చేపట్టారు. పురాతన కాలం నుంచి ఇక్కడి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో చివరి మూడు రోజులు భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితి. ఆ రోజు నుంచే అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు కంకణ ధారణ గావించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు.

**భారీ బందోబస్తుకు ప్రణాళిక:**
సాధారణంగా మహాశివరాత్రి, ధర్మరాజుల తిరునాళ్ళకు బయటి ప్రాంతాల నుంచి కూడా పోలీసుల్ని బందోబస్తుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుత డివైయస్‌పి, సిఐలు బయటి పోలీసుల్ని రప్పించకుండానే ప్రణాళిక బద్దంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని నిర్వహించిన తీరులోనే నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. డివిజన్‌లో ఉన్న వారితోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల్ని కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతి రోజూ ఆలయం వద్ద ఆయనే సమీక్షించుకుంటున్నారు.
ఇక మున్సిపాలిటి మంచినీటి సరఫరా, శానిటేషన్స్‌కు సంబంధించి పరిశీలిస్తున్నారు.మున్సిపల్ కమిషనర్ బి.బాలాజినాయక్ శానిటరీ విభాగానికి చెందిన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు మేనేజర్ ఉమామహేశ్వరరావులు పారిశుద్ధ్య పనుల్ని సమీక్షిస్తున్నారు.
ఉత్సవాలకు సర్వ సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి అగ్నిగుండ ప్రవేశం చేసేవారు. కంకణాలు ధరించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఉత్సవాల పర్యవేక్షకునిగా వెంకటస్వామి,దుర్గా ప్రసాద్‌ను నియమించారు. ఆయన గతానుభవాలతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## లోకకల్యాణార్థం చతుర్వేద హావనం

### నాలుగువేదాల్లోని మంత్రాలు పఠనం

**తిరుమల, జూన్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** లోక కల్యాణార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో తొలిసారిగా శ్రీనివాస చతుర్వేద హావనం ప్రారంభించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వారంరోజులపాటు ఈ చతుర్వేద హావనం 32మంది రుత్వికులు,వేదపండితులు శాస్త్రోక్తంగా చేపడుతారన్నారు.గురువారం ఉదయం 8గంటలకు నాలుగువేదాల్లోని మంత్రాలనుపఠిస్తూ, ఆయా దేవతలకు ఆహుతులను ఇవ్వడం ద్వారా సత్ఫలితం సిద్ధిస్తుందని తెలిపారు.కంచి పరమాచార్యులు చెప్పిన నియమాలను పాటిస్తూ రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదంలోని మంత్రాలను పఠిస్తూ హావనం నిర్వహిస్తారు. జులై 5వతేదీ వరకు ఏడురోజులు 32మంది రుత్వికులు ఈ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సృష్టిలోని సకల జీవరాశులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. రుత్వికులు తొలుత కలశస్థాపన,కలశ ఆవాహన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజమాని సంకల్పం, భక్తసంకల్పం, గణపతి పూజ,అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తిసంగీత కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తొలిరోజు హావనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదా భార్గవి, కార్యక్రమ మార్గదర్శకుడు చిర్రావూరి శ్రీరామశర్మ, ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, ఎస్వీఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ విభీషణశర్మ, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, ఆంజనేయులు, హేమలత, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జూలై 13న చంద్రయాన్ ప్రయోగం



హీట్‌షీల్డ్ మధ్య చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), జూన్ 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగం జూలై 13న జరగనుంది. ఇంతకుముందు ఈ ప్రయోగాన్ని జూలై 12న జరపడానికి తలపెట్టారు. అయితే జూలై 12 నుంచి 19వ తేదీ వరకు ఇస్రో ఏ క్షణాన అయినా చంద్రయాన్-3ని ప్రయోగించడానికి అనుమతి తీసుకొని ఉన్నందున ఖచ్చితమైన సమయాన్ని ఇంకా నిర్ధారించలేదు. గురువారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఒక్కరోజు ఆలస్యంగా జరుపుతున్నట్లు షార్ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌ల తుది పరీక్షలు జరిపి రాకెట్ చివరి భాగంలోని హీట్ షీల్డ్ మధ్య ఉపగ్రహాన్ని భద్రంగా అమర్చిపెట్టారు. ఈ నెల శాటిలైట్‌తో కూడిన రాకెట్ ప్రయోగ కేంద్రానికి తరలివచ్చే అవకాశం ఉంది. శ్రీహరికోటతో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ ఘట్టాలను వీక్షించడానికి ఒక్కొక్కరుగా షార్‌కు తరలివస్తున్నారు.

## పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు

### మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,జూన్29,ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్ మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఆయన రాజకీయ సామాజిక పరిస్థితులపై అవగాహన, ప్రభుత్వం నిర్వహిస్తు సంక్షేమాభివృద్ధి పట్ల కనీస పరిజ్ఞానం లేదన్నారు, ప్రజల మనోభావాలు కుడా తెలియవన్నారు.తెలిసిందల్లా చంద్రబాబు, ఆయన అనుకూల సామాజిక మాధ్యమాల ప్రతినిధులు అందించిన స్క్రిప్ట్‌ను చదవడమేనన్నారు. వారాహి యాత్ర పేరుతో పవన్ కల్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడటం వెనుక చంద్రబాబు ఉన్నారన్నారు.అమ్మవారి పేరు పెట్టుకున్న వారాహి వాహనంపై నిలబడి పవన్ బూతులు, అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అతను చేసే ప్రతి పని వెనుక ఓ కథ ఉంటుందన్నారు. కథలు చెప్పే కంత్రీ నాయకుడిగా పవన్ మారిపోయాడని ఏద్దేవా చేసారన్నారు. స్థిరత్వం లేని వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నాడు, రాజకీయాలకు అయన పనికిరాడని దుయ్యబట్టారు.లోకేష్ యువ గళానికి అసలు గళమే లేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.ప్రజలు ఆయనప విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.మళ్లీమళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డినే అవుతారని చెప్పారు. సిఎం జగన్‌పై ఉన్న ప్రజాదరణ ఎట్టి పరిస్థితుల్లో చెక్కుచెదరదన్నారు.పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేష్ వంటి వారు ఎంతటి దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలురైళ్లకు ప్రయోగాత్మక స్టాపింగులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే పలు రైళ్లకు వివిధ స్టేషన్లలో ప్రయోగాత్మక హాల్టింగ్/స్టాంపింగ్ సదుపాయాన్ని కల్పించింది. ఆరు నెలలపాటు ప్రయాణికుల రాకపోకలు, తద్వారా రైల్వేకు లభించిన ఆర్థికాదాయాలను బట్టి ఈ హాల్టింగ్ భవిష్యత్తులో కొనసాగించే అంశాన్ని రైల్వే శాఖ పరిశీలిస్తోందని రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12733 నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు పిడుగురాళ్ల నడికూడి స్టేషన్లలో స్టాండింగ్ సదుపాయాన్ని కల్పించారు. ఈ రైలు ప్రతిరోజు పిడుగురాళ్లకు తెల్లవారు జామున 01-44/45, నడికూడి 02-04/05 గంటలకు బయలుదేరుతుంది. అలాగే భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17015 విశాఖ డైలీ ఎక్స్‌ప్రెస్ సత్తెనపల్లికి 02-04/05, పిడుగురాళ్ల 02-29/30, నడికూడి 02-59/03-00, చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 12603 డైలీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సత్తెనపల్లికి అర్థరాత్రి 12-14/15, పిడుగురాళ్ల 12-39/40, నడికూడి 01-04/05, నాగర్సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17232 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నడికూడికి 02-09/10, పిడుగురాళ్ల 02-49/50, సత్తెనపల్లి 03-24/35, హైదరాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12721 దక్షిణ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 02-19/20, సికింద్రా బాద్ నుంచి రాయపూర్ వెళ్లే నెంబర్ 12771 వీక్లీ సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 02-19/20, సికింద్రాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 12590 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు బెల్లంపల్లికి తెల్లవారు జామున 01-14/15 ఎర్నాకులం నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 22669 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు బెల్లంపల్లికి 01-14/15, సికింద్రాబాద్ నుంచి పాటలీపుత్రకు వెళ్లే నెంబర్ 22352 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సిర్పూర్ కాగజ్‌నగర్ ఉదయం 07-59/8:00, హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12708 ఎపి సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 03:09/10, గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 15023 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్ నగర్‌కు రాత్రి 09:43/45, నాగర్ సోల్ నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 16004 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్ నగర్‌కు తెల్లవారు జామున 2:48/50, డాక్టర్‌అంబేద్కర్‌నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 19301 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్‌కు రాత్రి 11:43/45, జైపూర్‌నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 2:39/40, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 02:39/40, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 01:29/30 బయల్దేరే విధంగా ప్రస్తుతం రైళ్ల రాకపోకల వేళలను నిర్ణయించామని తెలిపారు.

వార్త

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

-జార్జి ఆర్వెల్

# యువజన సంక్షోభం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహల్లో నీరసించిపోతున్నారనే విషయం పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు తెలియందికాదు. కానీ ఆ వైపు అడుగులు పడడంలేదు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర ఎంతోకీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపైనే ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, గొప్ప మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పెద్దలు పదేపదే సెలవిస్తూనే ఉంటారు. కాగితాలపై కళాల విన్యాసంతో సిద్ధించేవి కావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా యువజనులెందరో కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని వెల్లడిస్తూనే ఉంటారు. ఇందుకోసం జాతీయస్థాయిలో కానీ, ఆయా రాష్ట్రాలు కానీ అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. కానీ కాన్ఫరెన్స్‌లకే పరిమితమవుతున్న ఆలోచనలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజనీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులెందరో హోంగార్డు, పోలీసు కానిస్టేబుల్ లాంటిఉద్యోగాలకు క్యూ కడుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుకు సిద్ధమవుతున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దళారుల చేతుల్లో మోసపోయిన వారు కోకొల్లలుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే తమ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. దేశంలో ఎక్కడ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు పడినా లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. గతంలో వేలల్లో ఉండే ఈ ఫీజులు ఇప్పుడు లక్షల్లోకి చేరుకున్నాయి. నిరుద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమైనా లేక రద్దయి మళ్లీ పెడుతున్నా కొన్ని కోచింగ్ సెంటర్లకు లక్ష్మీప్రసన్నంగా మారిపోయింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి పేపర్లు లీక్‌కావడం దేశవ్యాప్తంగా చర్చకు తెర లేపింది. ఆ సంస్థలో పనిచేసే కొందరు ఉద్యోగులే ప్రశ్నపత్రాలు తస్కరించి అమ్ముకున్న విషయం వెలుగు చూసింది. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినా శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిరుద్యోగం అనేది ప్రభుత్వ ఉద్యోగాలతో మాసిపోయే అవకాశం లేదు. పరిష్కారం కూడా కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం సమంజసం కూడా కాదు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజన శక్తియుక్తులే దేశానికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీ యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకుసైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక, నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. యువతీయువకుల్లో ఆత్మ విశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. దేశవ్యాప్తంగా యువతీయువకుల కోసం సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యానికి చేరవయ్యే అవకాశాలున్నాయి.

> కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.




విలియం కూపర్

> యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

కొందరు మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు. నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం, నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్ముస్తుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పిల్లలను బడిబాట పట్టించాలి

పిల్లలను పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలోలక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నా గిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితి లేదు. అలాఉన్నవాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరం చేయడం దారుణం. ప్రస్తుతవిద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం. ఇది పేదవిద్యార్థినీ విద్యార్థుల పాలిట శాపంగా మారనున్నది. మొత్తంగా చూస్తే దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎవరు గెలిచినా ప్రజాపాలన చేయాలి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ గెలుస్తుందో చెప్పలేం. ఏ రాజకీయపార్టీ గెలిచినా అభ్యంతరం లేదు. కాని గెలిచిన తరువాత రాజకీయాలు మాని ప్రజాసేవ చేయడం నేర్చుకోవాలి. ప్రతిపక్షాలు పాలక పక్షాలకు సహకరించాలి. ప్రజాబలం ఎవరివైపు ఉంటే ఆ పార్టీ గెలువవచ్చు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### అణు యుద్ధం వద్దు

ఐక్యరాజ్యసమితిలో సూపర్ పవర్ దేశాలైన ఐదు దేశాలు అణు ఆయుధాలు కలిగిఉండొచ్చు అనిఎన్‌పిటి, సిటిబిటి, ఒప్పందాల ద్వారా తెలుస్తోంది. ఈనిర్ణయం ఎంత ప్రమాదకరమో ఇప్పుడే తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన ఒక సంవత్సరం దాటిపోయినా యుద్ధం ఓ కొలిక్కి రాకపోవడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమవద్ద అనేక అణ్వాయుధాలు ఉన్నాయని అణు యుద్ధానికి సైతం వెనుకాడబోమని పేర్కొనడం ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికే కొన్ని అణ్వాయుధాలను బెలారస్‌కి తరలించారు. తాజాగా వాగ్నర్ గ్రూప్ రష్యాలో తిరుగుబాటులాంటి సాహసాన్నే చేసింది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో పుతిన్ విచక్షణ కోల్పోయి ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని అణ్వాయుధాలని ప్రయోగిస్తే ప్రపంచ మొత్తం తీవ్రమైన నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధాల అనుభవాలను చవిచూసిన ఈప్రపంచం మూడో ప్రపంచయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు.

-సాకే మాధవ, సిద్దన్నగారిపల్లి, సత్యసాయిజిల్లా

### రైలుభద్రతపై దృష్టిసారించాలి

రైలుభద్రతపై ప్రభుత్వం తగినశ్రద్ధ చూపడం లేదని రైల్వేఉద్యోగులసంఘాలు నిరసనలకు దిగుతున్నాయి. ఇటీవల కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదం తర్వాత ప్రమాదానికి కారణాలను విశ్లేషించకుండా తూతూ మంత్రం చందాన దర్యాప్తు జరపడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండబోదు. రైల్వేశాఖ భద్రతకోసం ప్రయాణీకులనుండి ప్రత్యేక సెస్ వసూలుచేస్తున్నా భద్రత మెరుగుపరచడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైల్వేభద్రతను మెరుగుపరచడానికి రానున్న కొన్నేళ్లలో ఒక లక్షల కోట్లు ఖర్చు చేయాలి. రెండు రైళ్లఢీ కొనడాన్ని నివారించడానికి రైళ్లలో 'కవాచ్' అనే యాంటీ కొలిషన్ పద్ధతినిఏర్పాటుచేసినట్లు రైల్వేమంత్రిత్వశాఖప్రచారం చేస్తోంది. దేశంలోని 97శాతం రైళ్లలో ఇది ఇంకా అమలు చేయలేదు.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

### స్పీడు బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి

రాష్ట్రంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో విద్యాలయాలు, దేవాలయాలు, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు వివిధ ప్రదేశాలలో నిర్మించే స్పీడ్‌బ్రేకర్లు చాలాఎత్తుగా ఒక కట్టలాగా నిర్మించడం వలన వాహనాలకు తగలడం ద్వారా వాహనాలు మరమ్మతులకు డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక రవాణా శాఖ స్థానిక సంస్థలుస్పీడ్‌బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి. వాహనాల యజమానులకు ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తృణధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

**భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు.**

డా.ఎం. సురేష్‌బాబు

ఆకలేస్తే అన్నం తినడం లేదా ఫాస్ట్‌ఫుడ్ తినడం, దాహమేస్తే కూల్‌డ్రింక్ తాగడం అలవాటు చేసుకున్న ప్రజలకు ఏమి తింటున్నాం, ఏమి తాగుతున్నామన్న సోయి లేకుండాపోయింది. అన్నం ఆరోగ్యానికి మేలు చేస్తుందా అంటే అదీ లేదు. లేనిపోని సమస్యలు తప్ప. ఆరోగ్యసమస్యలు వస్తున్నా అన్నాన్నే తింటున్నాం. చిన్నప్పటి నుంచి అలవాటు అయింది కదా. మన తల్లిదండ్రులు మనకు అన్నం తినడమే నేర్పించారు. తృణధాన్యాలు తినడం నేర్పించలేదు. అందుకే అన్నం తప్పించి ఇంకో తిండి తెలియని బతుకులు మనవి. ఇప్పుడిప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? ఎప్పుడు తినాలి? ఎప్పుడు తినకూడదు అన్న విషయాన్ని తెలుసుకుంటున్నారు. డాక్టర్లు కూడా ఆరోగ్యంగా ఉండలాంటే తృణధాన్యాలను తినాలంటూ సూచిస్తున్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలను తిని బతికినవాళ్లే. మనమే అన్నం తిని బతుకుతున్నాం. అనారోగ్యానికి గురువుతున్నాం. మన తాతలు, ముత్తాతలు చిరుధాన్యాలను తిన్నారు కాబట్టే వందేళ్లు సంతోషంగా బతికారు. ఇప్పుడు అవి తినడం లేదు కాబట్టి ముప్పైఏళ్లకు బిపి, షుగర్, మధుమేహం, కేన్సర్ కొన్ని తెచ్చుకుంటున్నారు. జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు, సామలు, అరికెలు, ఊదలు, అవిసెలు వీటిని తృణధాన్యాలు అంటారు. వీటన్నింటిలో ఉండే పోషకాలు కాల్షియం, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, మనిషికి వచ్చే రకరకాల లైఫ్‌స్టైల్ రోగాలను రానివ్వవు. ప్రతిరోజు చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకుంటే రోగాలను దూరం చేసినవారవుతారు. ముఖ్యంగా గుండెజబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, రక్తస్రావం వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు తృణధాన్యాలు తింటే వాళ్లకు ఆ సమస్యలు తీరుతాయి. అందుకే ఇప్పుడు చిరుధాన్యాలకు మార్కెట్ మంచి గిరాకీ ఉంది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం. ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు. చిరుధాన్యాలు సులభంగా పెరగగలవు, వాతావరణాన్ని, కరవును తట్టుకోగలవు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం. సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్‌కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది.



గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. జాతీయ మట్టి సర్వే భూ వినియోగ ప్రణాళిక సంస్థ వారు స్థానిక సాగు భూములు తీరుతెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్య వారు ప్రచురించిన నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లోని భూముల్లో సేంద్రియ కర్బనం అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగుయోగ్యం కాకుండాపోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే పంట భూములు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్యసూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులు మాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో స్వల్పకాలంలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటుకాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి, తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణ ప్రత్యామ్నాయం లేక భూమి నిస్సారమైనా పర్వాలేదు బాగుపడతామనే మూర్ఖపు పట్టుదలలో రైతులు ఉన్నారు. భూమిపై ఆహార వైవిధ్యం అవశ్యకతను, పౌష్టికాహారలోపం గురించి నిరంతరం చెబుతున్న ఆహార శాస్త్రవేత్తల హెచ్చరికలను సలహాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. వ్యవసాయం ఏకపంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. తృణధాన్యాల సాగు వల్ల సాగుదారులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయం ఏకపంటగా మారితే అది మన ఆరోగ్యం, మన భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం, ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

# ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

జి. తిరుపతి రెడ్డి

అందరికీ ఒకే రకమైన విద్య, నాణ్యమైన విద్య ప్రభుత్వరంగంలోనే కేజి నుండి పీజీ వరకు ఉచితంగా అందిస్తామంటే ఉద్యమకాలంలో ఎగిరి గంతేశారు. మన రాష్ట్రం మనకు వస్తే విద్య అందరికీ ఒకేరకంగా అందుతుందని ఆశపడ్డారు. కానీ వచ్చాక చూస్తే ఆ మాటలన్నీ నీటి మూటలని నిరూపితమవుతున్నది. ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఒకే రకమైన విద్య అందించే బదులు కులాల వారీగా, మతాల వారీగా, గురుకులాలను ఏర్పాటు చేసి ఇదే మేము అందించే విద్య అని చెప్తున్నారు. అప్పటికే నడుస్తున్న ప్రభుత్వ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నడిచే వేలాది పాఠశాలలను గాలికి వదిలేశారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోగా, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన పేదల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వేలాది టీచర్‌పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలలు ఇబ్బందులకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతి రాక నిరాశకుగురవుతున్నారు. రాష్ట్రంలో 33 డిపార్ట్‌మెంట్లకు శాఖల వారీగా రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు పొందని శాఖ ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే. ప్రస్తుతం హైకోర్టులో కేవలం బదలీలపై స్టే కొనసాగుతున్నది. ప్రభుత్వం అనుకుంటే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టించుకోకపోవడం వలన ఉపాధ్యాయులు ప్రమోషన్లు అందని ద్రాక్ష అయ్యాయి. చాలా మంది ఉపాధ్యాయులు నియామకమైన పోస్టుల్లోనే 20 నుండి 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసి అదే పోస్టులో రిటైర్డ్ కావడం బాధాకరం. ఇప్పటికే అర్హతలు ఉండి, ఖాళీ పోస్టులు ఉండి ప్రమోషన్ పొందకుండా వందలాది మంది టీచర్లు రిటైర్ అయ్యారు. వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు పాలన అందుబాటు కోసం 2016లో జిల్లాలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్లకు



ఉన్నతాధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం విద్యాశాఖను మాత్రం విస్మరించింది. నూతనంగా 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి వాటికి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను మంజూరు చేయలేదు. అంతా ఇంచార్జీలతోని నడిపిస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి ప్రొఫెసర్లను, డైట్ లెక్చరర్స్, అసిస్టెంట్ డైరెక్టర్‌లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. దీనితో పర్యవేక్షణ లోపం వలన విద్యాశాఖ సరైన పద్ధతిలో నడవడం లేదు. రాష్ట్రంలో సుమారు 528 మండల విద్యాధికారుల పోస్టులు ఉంటే 21 మంది మాత్రమే పనిచేస్తున్నారు. నాలుగువేలకుపైగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్లో 1900 ఖాళీలుగా ఉన్నాయి. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన 90శాతం ఎంఈఓ పోస్టులు, 92శాతం లెక్చరర్ పోస్టులు, వందలాదిగా డిప్యూటీ డివో పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతున్నది. 'ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని రోజులు నెల వారీగా ప్రమోషన్లు, కొన్ని సంవత్సరాలు, సంవత్సరం కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమోషన్స్ చేపట్టి ఉపాధ్యాయులకు మేలు చేసేవారు. నేడు రాష్ట్రంలో ప్రతిసంవత్సరం ప్రమోషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2015న ఒకసారి మాత్రమే ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్ల ప్రక్రియ జరగకపోవడంతో ఉపాధ్యాయవర్గం తీవ్ర నిరాశకు లోనవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో ఉన్న కేసుల్ని ఎత్తివేయించి వెంటనే ప్రమోషన్లు, బదలీలు చేపట్టాల్సిన అవశ్యకత ఉన్నది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి హైకోర్టులో ఉన్న కేసుపై సరైన నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పిస్తే విద్యారంగానికి మేలు జరుగుతుంది. అధికారులు ప్రమోషన్లను ఆర్థిక అంశంగా చూడకుండా విద్యాభివృద్ధిగా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రతి పాఠశాలలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తే విద్యావ్యవస్థ పటిష్టమవుతుంది. ఈ అంశాన్ని అధికారులు గ్రహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఐక్య డిమాండ్‌తో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. గతంలో మంజూరు అయిన పండిట్ పోస్టులను, పదివేలకుపైగా హెచ్‌ఎం పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులను పాఠశాలలకు కేటాయించి ప్రమోషన్ల ద్వారా భర్తీచేయాలి. ప్రమోషన్లు ఇవ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్సీలపై ఉంది. ●

# మూడో ఆర్థికశక్తిని ఓడించడం మావోలకు సాధ్యమా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ కదలికల దిశగా కాలుకదిపితే ఎంతో కొంత ఫలితం కనిపిస్తుంది. అలాగాక సుడిగాలికి ఎదురెళతాం, కెరటాలకు బలమైన అలలకు అడ్డు నిలుస్తాం అంటే విషాదం మిగులుతుంది. ప్రజాస్వామ్య యుగంలో వ్యక్తిగతంగా ఎలాంటి విషాదాలను ఆహ్వానించినా అది వారి ఇష్టం. కాని సామూహికంగా పార్టీ పేర ప్రజల్ని అలా విషాదంవైపు పునః నడిపించడం క్షమించరాని నేరం. భారతదేశ మావోయిస్టులు దీనికి పాల్పడుతున్నారు. పైగా తాము ప్రజల పక్షాన పనిచేసే వారమని చెబుతున్నారు. ఇది పూర్తిగా విడ్డూరం, నయవంచనగాక ఏమవుతుంది? తాజాగా జూన్ 28న ఛత్తీస్‌గఢ్, సుక్మాజిల్లా తాడిమెట్ల గ్రామ ఉపసర్పంచ్ మాడ్విగంగను మరొరిని హతమార్చారు. అంతకు పదిరోజుల ముందు ఆమెను మరికొందరిని మావోయిస్టులు కిడ్నాప్ చేసి తమ చేరలో బంధించి పోలీసులకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారంటూ చితకబాదారు. చిత్రహింసకు గురిచేశారు. చివరికి కాల్చి చంపారు. ఇలా చేయడం ఇది తొలిసారి కాదు. బహుశ చివరిసారి కూడా కాకపోవచ్చు. మరలాంటప్పుడు మావోయిస్టు పార్టీ ప్రజల పార్టీ అని ఎలా చెప్పుకుంటారు? ఇది కోటి రూకల ప్రశ్న! ఆదివాసీల హక్కులు, మానవ హక్కులు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం ప్రజల సాధికారత గూర్చి గొప్పగా గట్టిగా మాట్లాడే మావోయిస్టులు ఆచరణ అంతా కంగాళీగా కనిపిస్తోంది. ఇన్ని దారుణాలు, దాష్టీకం ప్రజల రక్తం కాల్వలై పారడం ఎలా సమర్థనీయమవుతుంది? అదే రోజు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ములుగు జిల్లా మంగపేట మండలం, కోమటిపల్లిలో ఐదుగురు మావోయిస్టులు మిలీషియా ముఠా సభ్యలను పోలీసులు అరెస్టు చేశారు. వీరివద్ద పెద్ద మొత్తంలో ఎలక్ట్రిక్ వైరు బిండళ్లు, బ్యాటరీలు, పేలుడుకు ఉపకరించే ఉపకరణాలతో పాటు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మావోల మార్గదర్శనంలో మాటువేసి, పోలీసు గాలింపు బృందాలను హతమార్చేందుకు వీరు కుట్రపన్నారని విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఓవైపు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థ నుంచి మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుండగా, సంపద సృష్టి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూ, ప్రపంచంలో ఏదేశం సాధించని వృద్ధిరేటును సాధిస్తూ అత్యంత ప్రభావశీల దేశంగా ప్రకాశిస్తున్న వేళ ఇలాంటి సాయుధ చర్యలకు అంతర్యుద్ధ ఆలోచనలకు మాన్యత ఉంటుందా? దశాబ్దం క్రితం ప్రపంచంలో పదవ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ వర్తమానంలో మూడవ శక్తివంతమైన దేశంగా ఎదగడమంటే దేశ ప్రజలు ఎదుగుతున్నారనే కదా అర్థం? ఈ వృద్ధికి ప్రగతికి పెడర్థాలు తీసి



ప్రజలు దగాకు గురవుతున్నారని తమకు అనుకూల సిద్ధాంతాలు వల్లె వేస్తే ఏమిటి ప్రయోజనం? ప్రజాస్వామ్యయుగం లక్షణాన్ని గమనించకుండా, వర్తమాన సాంకేతిక పరిజ్ఞానం, సంపద సృష్టి, ప్రక్రియ మారిందన్న మాటను లక్ష్యపెట్టకుండా కమ్యూనిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పుతాం, అందుకే తమ సాయుధ పోరాటమని పేర్కొనడం పసలేని వాదం. దాంతో అజేయమైన ఈ ఆర్థిక శక్తిని ఓడించడం మావోయిస్టులకు సాధ్యమా? ఏ సిద్ధాంతమైనా ప్రజలు కేంద్రకంగా ఉంటేనే పరిఢవిల్లుతుంది. అలాగాక దాదాపు రెండువందల ఏళ్ల క్రితపు మార్క్స్ సిద్ధాంతాలకు ప్రాదిప్రతిష్ట చేస్తామని సాయుధ పోరాటానికి పూనుకుంటే అందులో ఏమైన దార్శనికత, ఆధునికత కనిపిస్తోందా? శూన్యం. మరలాంటప్పుడు ఇన్ని దశాబ్దాలుగా దండకారణ్యంలో, దానిచుట్టూ మారణకాండ సృష్టించడంలో వివేకం కనిపిస్తోందా? అవివేకం తప్ప! కమ్యూనిస్టు దేశం చైనా స్వభావమేమిటో ప్రపంచమంతా గమనిస్తోంది. చిన్న చిన్న దేశాలకు అప్పులిచ్చి కాబూలీవాలాలా వ్యవహరిస్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. విస్తరణ కాదు, సామ్రాజ్యవాదం పోకడలతో ప్రపంచాన్ని ఓ పట్టు పట్టేందుకు సిద్ధమవుతుంది. ఈ స్వభావాన్ని సిద్ధాంతాన్ని ఆదేశ నాయకుడు మావోను, ఆయన నుడివిన సూక్తులను వల్లిస్తూ వాటిని ఆదర్శంగా భావించడం, భారత మావోయిస్టుల దౌర్భాగ్యం తప్ప మరొకటి ఎలా అవుతుంది? తొలి పారిశ్రామిక విప్లవ కాలం నాటి సిద్ధాంతాలనే ఇంకా పట్టుకుని వేలాడితే ఒరిగేది ఏమిటి? వెనుకబాటుతనం తప్ప! మరి ప్రజలెవరూ వెనుకబాటుతనాన్ని కోరుకోవడం లేదు. ఆశించడమూ లేదు. మరి మావోయిస్టులు చర్యలు, చేష్టలు, మాటలు ఎలా ప్రాసంగికమవుతాయి. గత ఆరు దశాబ్దాలుగా శిలాజ రూపంలో అదే సాయుధ మార్గాన్ని నమ్ముకుని మందుతుపాకులు, మరతుపాకులు పేలిస్తే మిగిలింది సమాధులు, బూడిద కుప్పలు, కళేబరాలు మాత్రమే. ఇది కాదుకదా రాజకీయ పార్టీ లక్ష్యం. ఇది కాదు కదా ప్రజల మేలుకోరే మేధావుల ఆకాంక్ష. మరి జరుగుతున్నదేమిటి? ఇంకెప్పుడు ఆత్మవిమర్శకు, ఆత్మపరిశీలనకు పెద్దపీటవేసి ప్రజల నిజమైన సాధికారత, జ్ఞాన ఉన్నతీకరణకు పాటుపడతారు? ప్రపంచం 5జి, 6జి టెక్నాలజీ సెమీకండక్టర్లు, స్మార్ట్‌ఫోన్, చాట్ జిపిటి మాధ్యమంలో మాట్లాడుతూ ఉంటే ఈ సాంకేతిక విజ్ఞాన విప్లవ వెల్లువకు ఎదురు నిలిచి ఎర్రజెండా భుజంపై మోస్తూ దండకారణ్యం కీకారణ్యాలు దాటి ఢిల్లీ ఎర్రకోటపై అరుణపతాకం ఎగురవేస్తాం అని పదేపదే చెప్పడమంటే అది తుపాకి రాముని మాటల్ని తలపిస్తుందే తప్ప మరొకటి కాదు. మొత్తం మానవ జీవన విధానం విప్లవీకరించబడింది. సాంకేతికత ఆరవ ప్రాణంగా ఆక్సిజన్‌గా మారినవేళ సంపద సృష్టి విధి విధానాలు సంపూర్ణంగా మారిన తరుణంలో సెమీకండక్టర్లు ఇరుసుగా ప్రపంచం పరిభ్రమిస్తున్న సమయంలో శ్రమ సిద్ధాంతం అదనపు విలువ అన్న మాటల మాటున మావోయిస్టులు చెబుతున్న ఏ ఒక్క అభిప్రాయానికి ఆలోచనకు ప్రాసంగికత కనిపించడం లేదు. ఆ ఉక్రోషంతో, అపజయాలు, మాటచెల్లుబాటుగాని ఆక్రోశంతో దేశాన్ని పీనుగుల పెంటగా మార్చడం భావ్యంకాదు. ఈదేశం ప్రజలది, కొత్త తరానిది. 'మిలినియల్స్'గా పిలుస్తున్న వర్తమాన యువతది. వారు ఎటువైపు నడక సాగిస్తున్నారో, ఏ విద్యను అభ్యసిస్తున్నారో, వేటిని ఆవిష్కరిస్తున్నారో చూస్తూ వింటూ కూడా ఇలా 'తుపాకి గొట్టం' ద్వారానే రాజ్యాధికారం అని నినదించడం నిష్ప్రయోజనం, నిష్ఫలం. ●




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం జూన్ 30 2023




# అశ్వరూఢ వారాహి మూలమంత్రం



**అమలాపురం టౌన్, జూన్ 29, (ప్రభాతవార్త):** శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో విద్యుత్ నగర్‌లో గల శ్రీ ఆదిశేష నిలయమునందు విశ్వశాంతి, లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజామహోత్సవాలలో భాగంగా గురువారం పదకొండోవ రోజు అశ్వరూఢవారాహి మూలమంత్రాన్ని (ఓం ఆం హ్రీం క్రోం యేహి యేహి పరమేశ్వరి స్వాహా) సాధకులు సామూహికంగా జపించి, విశేష హోమ ద్రవ్యాలతో హోమకుండంలో ఆహుతులు సమర్పించారు. నేలలోపల పండే దుంపజాతులు, బీటురూట్, కేరేట్, చేమ, కంద, ముల్లంగి, చిలగడ, బంగాళాదుంపలు, పసుపుకొమ్ములు వేరుశెనగకాయలు, నేలపై పండే వివిధ రకాల తృణధాన్యాలు, కొబ్బరికాయలు, గుమ్మడి, బూడిద గుమ్మడికాయలు అవి ఇవనేమి మొత్తం పృధ్వి మీద మొలకెత్తే సమస్త పంటలు హోమ ద్రవ్యాలుగా అహోరాత్రులు నిర్వహిస్తున్న వారాహి అఖండ హోమంలో ఉపయోగించటం విశేషం. ఈ కార్యక్ర మానికి జాస్తి వెంకట రామ భూపాల్ 10 వేలు, వేము శివకుమార్ 5 వేలు, సలాది సాయిరాం, జ్యోతి 5 వేలు, లింగోలు విస్సు, శిరీష 5 వేలు, విదులూరి శ్రీవల్లి 4 వేలు విరాళాలు అందించారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : హోంమంత్రి తానేటి వనిత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై కొవ్వూరులోని హోంమంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్ కార్డులు, భూముల మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ వంటి 11 రకాల సేవలను సచివాలయంలోనే జూలై 1 నుంచి ఉచితంగా అందిస్తామని హోంమంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష పథకం దరఖాస్తులు పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని ప్రజా ప్రతినిధులను, అధికారులను, నాయకులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపనతో ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష ప్రారంభించిందన్నారు. జగనన్న సురక్షలో భాగంగా వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చూపించాలన్నారు. ఇప్పటికే జగనన్న సురక్షపై వాలంటీర్లు, గృహసారథులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జూలై 1 నుంచి జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించడానికి మండలస్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా.. నెలరోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో తహశీల్దారు, ఆధ్వర్యంలో ఒక టీమ్‌గా, ఎంపిడిఒ ఆధ్వర్యంలో రెండో టీమ్‌గా ఏర్పడతారని, ప్రతి మండలంలో ప్రతిరోజూ రెండు సచివాలయాలకు వెళ్తారని, జూలై 1 నుంచి ఈ క్యాంపులను నిర్వహిస్తారని తెలిపారు. పథకాల మంజూరుతోపాటు వివిధ రకాల సర్టిఫికెట్లు జగనన్న సురక్ష కార్యక్రమంలో జారీ చేస్తారన్నారన్నారు. ఆదాయం, కులం, పుట్టినరోజు, కొత్త రేషన్‌కార్డులు, సిసిఆర్‌సి కార్డులు, ఆధార్‌కు బ్యాంకు లింకేజీ, ఆధార్ కార్డులో మార్పులు ఇవన్నీ కూడా ఈ కార్యక్రమం కింద చేపడతారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా చాలా గ్రామాల్లో సమస్యలు పరిష్కరించామని.. ఇంకేమైనా కొన్ని సమస్యలు మిగిలి ఉంటే.. ఈ కార్యక్రమం ద్వారా వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. గడప గడపకు పూర్తికాని సచివాలయాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలని హోంమంత్రి సూచించారు. సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని కూడా ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు హోంమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మే 24న కొవ్వూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటనను ఘన విజయం చేసిన ప్రజలందరికీ హోంమంత్రి తానేటి వనిత మరోసారి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

# అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

## - రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి వేణుగోపాలకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనముతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం కాజులూరు మండలం, కుయ్యేరు గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి వేణుగోపాలకృష్ణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూర్చుతుందో వివరించారు. వైయస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాల ద్వారా జరిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగం అభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి అమలు చేస్తున్నట్లు వివరించారు. జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ధార్మనికతకు అనుగుణంగా మనబడి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎవరూ ఎక్కడకూ వెళ్లాల్సిన అవసరం లేకుండానే సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయన్నారు. అవినీతికి తావు లేకుండా దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ సేవలు అందుతున్నట్లు తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా వివిధ పథకాల లబ్ధి మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థల ద్వారా అందుతున్న సేవల్లో సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ తదితరాలకు సంబంధించి ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తెలిపారు. జులై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సంక్షేమ పథకాలు ఇంకా అందకుండా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా అక్కడికక్కడే సమస్యను పరిష్కరించనున్నట్లు వివరించారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను కూడా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ వెంట కుయ్యేరు గ్రామ సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి, జెడ్‌పీటీసీ వనువు సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి, ఎంపీటీసీ సత్యనారాయణ, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రతన్‌రాజు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అమ్మ ఒడి వరం : జిల్లా కలెక్టర్



**అమలాపురం, జూన్ 29, (ప్రభాతవార్త):** పేద కుటుంబాల్లోని పిల్లలకు ఉన్నత చదువులు చదువుకోవాలనే సమున్నత లక్ష్యంతో అమ్మఒడి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం మన్యం పార్వతీపురం జిల్లా కురుపాం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత వరుసగా 2022-23 విద్యా సంవత్సరం సంబంధించి అమ్మఒడి నిధులను వర్చువల్ విధానంలో బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాకు నేరుగా డీబీటీ ద్వారా జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా (మిగతా6వ పేజీలో)

# ఆరోగ్యశ్రీ డీఈవోల సమస్యలు పరిష్కరించాలి : మంత్రి విశ్వరూప్‌కు వినతి



**కొత్తపేట, జూన్ 29, (ప్రభాతవార్త):** జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డీఈవోలు గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కలిసి తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఆరోగ్యశ్రీ డీఈవోల సమస్యల పరిష్కారం కోరుతూ అమలాపురంలో మంత్రి విశ్వరూప్‌ను ఆయన స్వగృహంలో కలిసారు. ఇదివరకు ఆరోగ్యశ్రీ నిధులు పూర్తిగా హెచ్.డి.ఎఫ్ ఫండ్‌లో పడేవని దానివలన ఆరోగ్యశ్రీ డీఈఓల జీతాల చెల్లింపుల విషయంలో ఇబ్బంది ఉండేది కాదన్నారు. అయితే ప్రస్తుతం ఆరోగ్యశ్రీ నిధులు సరిగా పడటం లేదని నిధులలో కొంత శాతం కోత విధించి ఆసుపత్రులకు చెల్లిస్తున్నారన్నారు. దానివల్ల జీతాలు ఇవ్వడం ఆసుపత్రులకు కష్టంగా మారుతుందన్నారు. ఇలా అయితే డీఈవోలకు జీతాలు చెల్లించడం కష్టమని ఆసుపత్రి యాజమాన్యాలు కూడా తెలిపాయన్నారు. పదేళ్ల నుంచి ఆరోగ్యశ్రీ విభాగంలో డీఈవోలుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్‌లో ఉన్న తమను ఉద్యోగస్తులుగా పరిగణించి ఆప్కోస్ లోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ కృష్ణబాబుతో మాట్లాడి సమస్యను పరిష్కరించమని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఈఓ పల్లి విజయకుమార్, రాజోలు డీఈవో బూసిం రమేష్ బాబు, గన్నవరం డీఈవోలు మంగ, నీలిమాభాను, అమలాపురం డిఈఓలు లాజరు, అయితాబత్తుల జితేంద్ర, శ్రీనివాస్, తాతాజీ, టి.కొత్తపల్లి డిఈఓ డి జానకి పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

**సఖినేటిపల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):** అంతర్వేది గ్రామములో వేంచేసి యున్న నవనారసింహ క్షేత్రాలలో ప్రముఖమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని తొలి ఏకాదశి మరియు శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం (స్వాతి) సందర్భముగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. ఆలయములో స్వాతి నక్షత్ర విశేష అభిషేకము మరియు శ్రీ నారసింహ సుదర్శన హోమము నందు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనముల యందు 877 మంది, విశేష అభిషేకముల యందు 62 మంది, సుదర్శన హోమం నందు 116 మంది పాల్గొన్నారు. సాదారణ మరియు ప్రత్యేక దర్శనముల ద్వారా సుమారు 5000 మంది దర్శించి, తదనంతరం నిత్యాన్నదాన ట్రస్ట్ నందు అన్నప్రసాదమును స్వీకరించారు. నిత్యాన్నదానమునకు హైదరాబాద్ పంజాగుట్ట వాస్తవ్యులు బెల్లంకొండ రామ దివాకర్, శారద రాణి దంపతులు 50,000 వేలు విరాళంగా ఇచ్చారు. వీరికి అధికారులు స్వామివారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాన్ని అందజేశారు.

# వాడపల్లి వెంకన్న ఆలయంలో తొలి ఏకాదశి గరుడ వాహనోత్సవం

## - హుండీల ఆదాయం 66,30,802 రూపాయలు





**ఆత్రేయపురం, జూన్ 29, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని అత్యంత వైభవంగా గరుడ వాహనోత్సవం నిర్వహించారు. స్వామికి 34 రోజుల కాలానికి 66,30,802 రూపాయలు హుండీల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. అలాగే బంగారం 82 గ్రాములు, వెండి 481 గ్రాములు, పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించాయన్నారు.

ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ అన్న పూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికి హుండీల ద్వారా ఒక లక్ష 41వేల 95 రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, దేవా దాయ శాఖ, వివిధ ఆలయాల ఈవోలు ఎం రాధాకృష్ణ, ఎన్ వి ఎన్ ఎస్ వి ప్రసాద్ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1 నుండి జగనన్న సురక్ష కార్యక్రమం : జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 29, (ప్రభాతవార్త):** జూలై ఒకటి నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క గ్రామ వార్డు సభ నిర్వహించే షెడ్యూల్, వేదిక వివరాలు ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్ల యొక్క లాగిన్ ద్వారా ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత సూచనలు చేస్తూ జిల్లా పరిధిలోని 512 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కింద ఇంటింటి సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసి, ఎప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం టోకెన్లు జారీ చేసి, సర్వీస్ రిక్వెస్ట్ అప్డేట్ చెయ్యాలని ఆదేశించారు. జూలై ఒకటిన జరిగే గ్రామ వార్డు సచివాలయాల యొక్క వివరాలు ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్ నిర్ధారించడం జరిగిందని, అందుకు అనుగుణంగా 1q వ్యక్తిగత లాగిన్‌లో వాటి వివరాలు అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. 139 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో 1,78,225 గృహ సందర్శన చెయ్యాల్సి ఉండగా 1,06,815 సందర్శించడం జరిగిందనీ, మిగిలిన ఇళ్లను ఈరోజు, రేపటిలోగా సందర్శించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 75113 టోకెన్లు జారీ చేసి 57507 సేవా అభ్యర్థనలు రూపొందించడం జరిగిందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క సేవా అభ్యర్థన పరిష్కారం కాకుండా ఉండకుండా చూసుకోవాలని, ఆక్రమంలో ప్రజల సంతృప్తి ముఖ్యం అన్నారు. సచివాలయం కార్యదర్శులు వారి పరిధిలోని వాలంటీర్‌లతో సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. అర్హులు పథకాలు అందించే విధంగా సంబంధిత వివరాలు లబ్ధిదారులను నుంచి తీసుకుని వాలంటీర్ అప్లోడ్ చెయ్యాల్సి ఉంటుందన్నారు. అవసరమైన మార్గదర్శకం చెయ్యాలని, సమస్య ఉంటే సచివాలయం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయి టెక్నికల్ అసిస్టెంట్ ను సంప్రదించాలని, అందుకు అనుగుణంగా టోకెన్ రైస్ చెయ్యాలని అన్నారు. ఇంటింటి సర్వే చేస్తున్న క్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా మీ మండల పరిధిలో జరిగే గ్రామ సభల తేదీకి అనుగుణంగా రూపొందించిన షెడ్యూల్ మేరకు లక్ష్యాలను సాధించడానికి అధికారుల బృందాలు పనితీరు చూపాలని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లా డివిజన్, మండల, సచివాలయం, డివిజన్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో పెరిగిన పేదరికం

## - పేదరిక నిర్మూలనకే టిడిపి మినీ మేనిఫెస్టో - చైతన్య రథయాత్ర సభలో శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల



**రాజమహేంద్రవరం, జూన్ 29, (ప్రభాతవార్త):** వైసీపీ పాలనలో రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్, ఆయన మంత్రివర్గ సహచరులు, వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని నిలువునా దోచేశారని ఆరోపించారు. వైసీపీ చేతగాని పాలన మూలంగా ధనికులు మరింత ధనికులవుతుంటే, పేదలు నిరుపేదలుగా మారిపోయారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. టిడిపి జోన్-2 పరిధిలో తెలుగుదేశం మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా చైతన్య రథయాత్ర రాజమహేంద్రవరం నగరంలో గురువారం నాడు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో పుష్కరాల రేవులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కాంప్లెక్స్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవీచౌక్, గణేష్ చౌక్, వై. జంక్షన్, స్వతంత్ర హాస్పిటల్స్ మీదుగా మూలగొయ్యి ఎన్టీఆర్ కాలనీ వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం నాడు ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని, నేడు తెలుగువారి భవిష్యత్ తీర్చిదిద్దడం కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పారు. విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ఆదాయం పెరిగిందని ఆర్థిక మంత్రి బుగ్గన చెబుతున్నారని, ఆదాయం పెరిగితే అప్పులెందుకు చేస్తున్నారని యనమల ప్రశ్నించారు. జగన్ సర్కారు గద్దె దిగువగా మన రాష్ట్రానికి 12.5 లక్షల కోట్ల అప్పులుంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ వర్గాలకు ఇచ్చే పెన్షన్లలో కోతలతో ఒక్కొక్కరికి రూ.18 వేలు నష్టం వాటిల్లిందన్నారు. పేదరిక నిర్మూలన కోసమే టిడిపి సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. సమాజంలో ప్రధాన వర్గాలైన యువత, మహిళలు, రైతుల ఆర్థిక ప్రగతి కోసం ఈ మినీ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని తెలిపారు. వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు, కంపెనీలు రాక, ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం వల్ల యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని అన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితిని మన రాష్ట్ర యువత ఎదుర్కొంటున్నారని యనమల విచారం వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో నిరుద్యోగ యువతకు రూ.2500 భృతి ఇచ్చామని, దాదాపు 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ పాలనలో ఫిష్ స్టాళ్ళు, మటన్ షాపుల ఉద్యోగాలే దక్కాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.3000 భృతి ఇస్తామని, రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. మహిళలకు మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాల గురించి యనమల వివరించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం కోసం అన్నదాత పథకంలో రూ.20 వేలు ఇస్తామన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. ఇది శాంపిల్ మేనిఫెస్టో మాత్రమేనని, దసరా నాటికి అన్ని వర్గాల సంక్షేమానికి హామీలతో పూర్తిస్థాయి మేనిఫెస్టోను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో దోచుకున్న సంపదంతా జగన్ ఇడుపులపాయలో దాచుకున్నాడని, అందుకే రెండు వేల రూపాయల నోట్ల రద్దుకు టిడిపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్నికలలో ధన ప్రలోభాలకు లొంగి ఓటు వేస్తే పేదలు ఇంకా పేదలయిపోతారని హెచ్చరించారు. పేదలు ధనికులుగా మారాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైపోయిన తరుణంలో మన భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ రూ.30 ఇచ్చే కార్యక్రమానికి ఈ మూలగొయ్యిలోనే ఎన్టీఆర్ శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి కట్టిన టిడ్కో ఇళ్ళకు వైసీపీ రంగులు వేసుకోవడం మినహా జగన్ రెడ్డి సాధించింది ఏమీ లేదన్నారు. ఆవభూముల్లో ఇళ్ళ పట్టాలు ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించారు. విద్యుత్ వినియోగం సాకుగా చూపి పెన్షన్, రేషన్ కార్డులు రద్దు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఏడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. జగన్ మాదిరి అప్పులు తెచ్చి కాకుండా సంపద సృష్టించి చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తారని చెప్పారు. మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాల గురించి గోరంట్ల స్పష్టంగా వివరించారు. సొంత బాబాయినే గొడ్డలితో చంపి గుండెపోటు అని చెప్పిన జగన్ ఆ తర్వాత చంద్రబాబే చంపించారని తప్పుడు ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోడికత్తి డ్రామా గురించీ వివరించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ పాలనలో అక్రమాలు, అరాచకాలు అడ్డూ, అదుపూ లేకుండా ఉందని మండిపడ్డారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అందరం సమిష్టిగా పని చేద్దామన్నారు. టిడిపి మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని అన్నారు. సూపర్ సిక్స్‌లాంటి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. బటన్ నొక్కడాలు తప్ప జగన్ పాలనలో ప్రగతి లేదన్నారు. ఇసుక, మద్యం మాఫియాలు రాష్ట్రాన్ని పాలిస్తున్నాయన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్న సిఎం జగన్ అని మండిపడ్డారు. చంద్రబాబు జగన్ పాలనపై రాజీ లేని పోరాటం చేస్తున్నారని, లోకేష్ యువగళంతో ప్రజలలో చైతన్యం తెస్తున్నారని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా జనంలోకి వచ్చి వైసీపీ అక్రమాలను ఎండగడుతున్నారని అన్నారు. అబద్ధాల మంత్రులు రోజుకొకరు రోడ్డెక్కి చంద్రబాబును, లోకేష్ బాబును, పవన్ కళ్యాణ్‌ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని, వీళ్ళందరికీ సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మార్గదర్శకత్వం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన చరిత్ర టిడిపికే దక్కిందన్నారు. పేదలకు పక్కా ఇళ్ళు ఇచ్చేందుకు టిడిపి హయాంలో ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళు 90 శాతం పూర్తి చేశామని, వైసీపీ నాలుగేళ్ల పాలనలో 10 శాతం టిడ్కో ఇళ్ళు పూర్తి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల మీద మూడు లక్షల చొప్పున జగన్ అప్పు తీసుకున్నాడని మండిపడ్డారు. జగనన్న కాలనీలంటూ ఇళ్ళ స్థలాలిచ్చిన చోట ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదన్నారు. రాజమండ్రి వాసులకు ఆవభూముల్లో పట్టాలివ్వడాన్ని, ఆ భూములలో కోట్లాది రూపాయల దోపిడీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించినందుకే ఆదిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు అక్కడ పార్టీ యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేస్తోందని, అదే మాదిరి రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోనూ లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ వైసీపీ ప్రజా వ్యతిరేక విధ్వంసక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. వ్యవస్థలను జగన్ రెడ్డి తన చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ ఆస్థులు దోచుకుంటున్నారని, ప్రైవేటు ఆస్తులను కబ్జా పెడుతున్నారని ఆయన ఆరోపించారు. దళిత డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు ఆయనను పిచ్చివాడిని చేసి చంపేశారన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ కు శిరోముండనం చేశారని ఆయన మండిపడ్డారు. దుర్మార్గమైన వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ దళితులు, బిసిలకు సంక్షేమ పథకాలు రద్దు చేసి వేధింపులకు గురి చేస్తున్న జగన్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఒక్క ఛాన్స్ అని అడిగిన జగన్ రెడ్డిని ఈ ప్రజలు నమ్మి ఓటేసినందుకు ఈ రాష్ట్రాన్ని 40 ఏళ్ల వెనక్కు తీసుకుపోయారని ఆయన విమర్శించారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్నదాత రైతన్న అనేక ఇబ్బందులు పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంట అమ్ముకోవడానికి కూడా రైతుకు అవకాశం లేదన్నారు. రైతన్నను ఆదుకోవడానికే అన్నదాత పథకాన్ని టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. సూపర్ సిక్స్ కొట్టినట్టు చంద్రన్న ప్రకటించిన పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని, ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇద్దామని చెప్పారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు పెందుర్తి వెంకటేష్, బండారు సత్యానందరావు, బూరుగుపల్లి శేషారావు, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ఆరుమిల్లి రాధాకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శులు శిష్టా లోహిత్, యర్రా వేణుగోపాల రాయుడు, డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, పెచ్చెట్టి బాబు, బిసి ఫెడరేషన్

## శ్యామ్ కుటుంబానికి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం : బీసీ నాయకులు హర్షం

**కొత్తపేట, జూన్ 29, (ప్రభాతవార్త):** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఎన్టీఆర్ అభిమాని శ్యామ్ మణికంఠ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలబడడమే కాకుండా చంద్రబాబు నాయుడు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆర్థిక సహాయం ప్రకటించడం పట్ల బీసీ నాయకులు హర్షం వెలిబుచ్చారు. శ్యామ్ మృతి పట్ల అందరికంటే ముందుగా చంద్రబాబు నాయుడు స్పందించడం పట్ల బీసీ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్యామ్ తల్లిదండ్రులతో చంద్రబాబు నాయుడు ఫోన్లో మాట్లాడారు. జరిగిన విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్నారు. తమ కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు చంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు మీకు న్యాయం జరిగే వరకూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని బరోసా ఇచ్చారు. ఒక బీసీ కుటుంబానికి అన్యాయం జరిగితే ఇంతవరకు అధికార పార్టీ ప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమని బీసీ నాయకులు అన్నారు. నియోజకవర్గంలో అనుమానాస్పదంగా ఒక యువకుడు మృతి చెందితే ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం కనీసం పరామర్శ కూడా చేయకపోవడం బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు నాయుడు శవ రాజకీయాలు చేస్తున్నారని మానవ సంబంధాలు మరిచి వైసిపి నాయకులు మాట్లాడడం వారి యొక్క అనైతికతను తెలియజేస్తోంది. తమ కుమారుడు మృతి పట్ల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తుంటే దానిని నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉంటుంది. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజాప్రతినిధులు కుటుంబం పట్ల అండగా నిలబడి సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి. అనుమానాలు నివృత్తి చేయాలని. బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ కొత్తపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుబ్బల మూర్తి, కొత్తపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు కముజు వెంకటేశ్వరరావు, మోడేకుర్రు మాజీ సర్పంచ్ జక్కంశెట్టి చంటి, టిడిపి జిల్లా కార్యదర్శి యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ, రెడ్డి శ్రీనివాస్, గుబ్బల సత్తిపండు కముజు గంగాధరం, బొక్క వెంకట కుమార్ ,కముజు తాతాజీ,బొంతు గౌరీశంకర్, కుడిపూడి వెంకటేశ్వరరావు కముజు గోపీ, వాసంసెట్టి సత్యనారాయణ, శీలం శ్రీను, శీలం సూర్యచంద్రరావు, చిట్టూరి ఆదినారాయణ దొమ్మేటి కుమార్ చిట్టూరి గంగాధర్, కడలి మీరా సాహెబ్ పాల్గొన్నారు.

## రామేశ్వరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం



**పెదపూడి, జూన్ 29, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు పర్యటిస్తూ సంక్షేమ పథకాలపై లబ్దిదారులకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. స్థానికంగా ఉండే సమస్యలపై ఆయన ఆరా తీశారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్, మండల కన్వీనర్ గుత్తుల రమణ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు ఉపయోగార్థం మూడు చక్రాల మోటార్ సైకిళ్ళ పంపిణీ



**మండపేట, జూన్ 29, (ప్రభాతవార్త):** మండపేట టౌన్ మున్సిపాలిటీ ఆవరణలో వికలాంగులకు ఉపయోగార్థం మోటార్ సైకిళ్లను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పంపిణీ చేశారు. ఈ మోటార్ సైకిల్ ఒక్కొక్కటి 92,000 విలువ చేస్తాయని వీటిని ఒక్కొక్కరికి ఉచితంగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండపేట నియోజకవర్గంలో ఎంపిక చేసిన పది మంది శారీరక వికలాంగులు మరియు విభిన్న అంశాలలో ప్రతిభావంతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ప్రతివాడ దుర్గారాణి, వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు రెడ్డి రాజబాబు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్పర్సన్ కుమారి ముంతాజ్ పఠాన్, అసిస్టెంట్ డైరెక్టర్ బి రామ్ కుమార్, మండపేట టౌన్ కౌన్సిలర్స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మృత్యుంజయుడు పాపారాయుడు జన్మదిన వేడుకలు

**మండపేట, జూన్ 29, (ప్రభాతవార్త):** మరణాన్ని జయించిన మృత్యుంజయుడు వైఎస్సార్సీపీ రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకుడు కర్రి పాపారాయుడు అని జడ్పీటీసీ సభ్యురాలు కుడుపూడి భవాని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణం అంచుల దాకా వెళ్లి, ఆసుపత్రిలో చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగిరావడం వైఎస్సార్సీపీ శ్రేణులకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తొలి ఏకాదశి పర్వదినాన ఆయన పుట్టిన రోజు కావడంతో మండపేటలోని కామత్ ఆర్కెడ్ తో పాటు అర్తమూరులోని ఆయన స్వగృహంలో పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ స్వచ్చంద సంస్థలో వృద్ధులకు, వికలాంగులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. మయూరి వృద్ధాశ్రమం, అంధుల పాఠశాలలో కూడా పండ్లు రొట్టెలు పంచి పెట్టారు. అనంతరం కామత్ ఆర్కేడ్ వద్ద సుధాకర్ నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల్లో పాపారాయుడు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు భవాని రాంబాబు, ఎంపీటీసీ పుండమట్ల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం నుంచి పూర్తిగా కోలుకుని బయట పడడం మరో జన్మ ఎత్తినట్టేన్నారు. తొలి ఏకాదశి రోజున జనజీవన స్రవంతిలోకి అడుగు పెట్టడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటు వంటి పుట్టిన రోజు వేడుకలు వేడుకలు నూరేళ్ళ పాటు జరుపుకుని ప్రజా సేవకు అంకితమై ప్రజల మన్ననలు పొందాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. పాపారాయుడు మాట్లాడుతూ దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో ఘోర రోడ్డు ప్రమాదం నుంచి తాను పునర్జన్మ ఎత్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, ఎంపీటీసీ సభ్యులు చొల్లంగి రామారావు, పంపన లక్ష్మి పద్మారావు, అద్దాల శ్రీదేవి రామారావు, కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, మండపల్లి రవికుమార్, యర్రగుంట లక్ష్మీసౌజన్య అయ్యప్ప, వైసీపీ సేవాదళ్ మండపేట టౌన్ కన్వీనర్ ముక్కా సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు పిల్లా అరవరాజు, వల్లూరి రామకృష్ణ, కొప్పిరెడ్డి ప్రసాద్, పలుకూరి వెంకన్న బాబు, తరుణ్, తాతపూడి లక్ష్మయ్య, కామత్ గ్రూప్ సభ్యులు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ డీఈవోల సమస్యలు పరిష్కరించాలి : మంత్రి విశ్వరూప్‌కు వినతి

(మిగతా6వ పేజీలో)

కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత శాతాన్ని పెంచి పేదలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే సంకల్పం తో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలలో అమ్మ ఒడి పథకం ఒకటని అన్నారు పాఠశాలల్లో మౌనికోసతులు కల్పన ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు బడికి ఆకర్షితులయ్యే విధంగా మనబడి నాడు -నేడు కార్యక్రమాలను శరవేగంగా జరుగుతున్నాయన్నారు బడుగు బలహీన వర్గాల్లో అక్షరాస్యతా శాతాన్ని పెంచేందుకు పలు పథకాలు విద్యావ్యవస్థలో అమలు చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 22 మండలాల పరిధిలో లక్ష 38వేల 883 తల్లుల ఖాతాలకు రూ.208 కోట్ల 24 లక్షల 95 వేలు జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడి యట్ వరకు చదివే విద్యార్థులకు అమ్మ ఒడి లబ్ధిని రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిందన్నారు అమ్మ ఒడి పథకం ద్వారా దారిద్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థిని విద్యార్థుల తల్లులకు/ సంరక్షకులకు బ్యాంకు ఖాతా నందు ఈ యొక్క నిధులు జమ చేయబడ్డాయన్నారు, అమ్మ ఒడి పథకానికి సంబంధించి అయినవిల్లి మండలంలో 5,380 మంది అల్లవరంలో 5,475, అమలాపురంలో 10,148, అంబాజీపేటలో 4,883, ఐ పోలవరం లో 5,873, కాట్రేనికోనలో 6,647, మల్కిపు రంలో 6,220 మామిడికుదురులో 5,532 ముమ్మిడివరంలో 5,496 పి గన్నవరంలో 6,236 రాజోలులో 5,655, సఖినేటిపల్లిలో 5,768 ఉప్పలగుప్తంలో 5,197, ఆల మూరులో 6,166 ఆత్రేయ పురంలో 5,527, కే గంగవరంలో 5,146, కపిలేశ్వరపురంలో 5,445, కొత్తపేటలో 6,557 మండపేటలో 11,200, రామచంద్రపురంలో 8,544, రాయవరంలో 4,796 రావులపాలెం మండలంలో 6,942 మంది ఈ అమ్మ ఒడి ద్వారా లబ్ది పొందారన్నారు. శాసనమండలి సభ్యులు కె సూర్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎడ్యుకేష న్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పలు విప్లవాత్మకమైన సంస్కరణలతో ముందుకు సాగుతున్నారని పేద విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకుని ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షని పేర్కొన్నారు. పేద విద్యార్థిని విద్యార్థులు విద్యే పెట్టుబడిగా ఉన్నత శిఖరాలు అధిరోహించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అమ్మఒడి కార్యక్రమం నిర్వహణ పట్ల తమ స్పందనను తెలియజేస్తూ స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశా లకు చెందిన శ్రీ రమ్య తమ స్పందన తెలియజేస్తూ, ఉన్నత విద్యా ప్రమా ణాలతో విద్యాబోధన నాణ్యతతో ఉండాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పాటుపడుతుందని అదేవిధంగా మనబడి నాడు నేడు గోరుముద్ద ద్వారా పోషకాహారం అందిస్తూ, జగనన్న ప్రభుత్వం పలు ఆవిష్కరణలకు నాంది పలికిందన్నారు. అదే పాఠశాల చెందిన శాలిని మాట్లాడుతూ తాను ఇంజనీరింగ్ చదివేందుకు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని పట్టా సాధించాలన్నదే తమ కోరిక అన్నారు. మరో విద్యార్థిని రాజకు మారి మాట్లాడుతూ తాను ఉపాధ్యాయురాలుగా అయ్యేందుకు జగనన్న ప్రభుత్వం విద్యావ్యాప్తికై ప్రవేశపెట్టిన పథకాలు ఉపకరిస్తా యన్నారు.ఈ కార్యక్రమంలో పి గన్నవరం శాసనసభ్యులు కే చిట్టిబాబు స్థానిక పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు జడ్పిటిసి శ్రీహరి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి విద్యాశాఖ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపి మినీ మ్యానిఫెస్టోతో మహిళలకు లబ్ది

**కాకినాడ రూరల్, జూన్ 29, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ దంపతులు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం లోని నేమాం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని సమేత ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో "పిల్లి" దంపతులు పార్టీ శ్రేణులతో కల్సి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కరపత్రాలను పంపిణీ చేసి రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతిచ్చి తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ...టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాజమహేం ద్రవరంలో జరిగిన మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మానిఫెస్టో లో 9 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు "వస్తున్నా మీ గ్రామానికి మీ అనంత లక్ష్మి" కార్యక్రమం చేపట్టడం జరిగిందని, తాము ఏ కార్యక్రమం తలపెట్టిన కాకినాడ రూరల్‌లోని ఈశాన్య దిశలో ఉన్న నేమాం గ్రామంలో ఉన్న స్వామి వారిని దర్శించుకుని వారి పాదాల చెంత తాము చేస్తున్న కరపత్రాలను ఉంచి మిగతా గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మొదటి రోజు కాకినాడ రూరల్ నియోజక వర్గంలోని కరప మండలం లోని కొంగోడు గ్రామంలో వస్తున్న మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. నవరత్నాలు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం చెత్త పన్ను దగ్గరనుండి పెట్రోల్ వరకు అలాగే మంచినీళ్ళు నుండి లిక్కర్ వరకు అనేక పన్నులు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపి పార్టీని నడిపించాడని ఏనాడూ బయట నుండి సంపద సృష్టించి పథకాలు అమలు పరచిన దాఖలాలు లేవని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసాడని విమర్శించారు. సంపద సృష్టించి పథకాలు అమలు పరిచే ఏకైక నాయకుడు చంద్రబాబు అని, చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మానిఫెస్టో కరపత్రాలు, మహాశక్తి, అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం, యువగళం, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్ పథకాలతో కూడిన ఫ్లెక్సీ లను నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయనున్నామని, భవిష్యత్తు గ్యారెంటీ "చైతన్య రథం" ద్వారా గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నమని తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ భక్తి శ్రద్ధలతో పండుగ నమాజులు



**మామిడికుదురు, జూన్ 29, (ప్రభాతవార్త):** త్యాగానికి ప్రతీక పవిత్ర బక్రీదు పండుగ అని మామిడికుదురు నస్రుమ్ మినల్లా షియ్యా మసీదు మత గురువు షబ్బర్ హసన్ జైదీ పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా నగరం, మామిడికుదురు, మొగలికుదురు గ్రామాలలోని మసీదుల్లో ప్రత్యేక నమాజులు జరిగాయి. నమాజ్ అనంతరం మత గురువు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ అతి పవిత్రమైనదని అన్నారు. ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలి యాగం చేసే సమయంలో జరిగిన అద్భుతంతో గొర్రె పిల్లను బలిగా ఇస్తారని దీనిని బక్రీదుగా ముస్లిం సోదరులు జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉన్నవారు పేదవారికి దానధర్మాలతో ఆదరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు సర్ఫిల్ ఫర్హత్ అలీబేగ్, నన్నేషా హుస్సేన్, సులేమాన్ హుస్సేన్, ఇక్బాల్ హుస్సేన్, రజా అబ్బాస్, ముస్తఫా, జహీర్ అబ్బాస్‌తో పాటు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆర్బీకేలో గోనె సంచులు తొలగించారు... వార్త కథనానికి స్పందన



**అమలాపురం రూరల్, జూన్ 29, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం కామనగరువు రైతుభరోసా కేంద్రంలో గల గోనె సంచులను గురువారం తొలగించారు. గోనె సంచుల గోడౌన్‌గా ఆర్బీకే అంటూ వార్త దినపత్రిక జిల్లా ఎడిషన్లో గురువారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె ధర్మ ప్రసాద్ హుటాహుటినా ఆర్బీకే కేంద్రానికి చేరుకున్నారు. ఆ కేంద్రాన్ని పరిశీలించి అవాక్కయ్యారు. రైతుభరోసా కేంద్రాన్ని గోనె సంచులతో నింపేయడం ఏమిటంటే అగ్రికల్చర్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఆర్బీకేలో రైతులకు అందుబాటులో ఉండకుండా పంచాయితీలో ఉండటమేమిటంటు ప్రశ్నించారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. అనంతరం ఆర్బీకేలో ఉన్న గోనె సంచులను కార్మికుల సహాయంతో తొలగించి రైతులకు ఉపయోగపడేలా అందుబాటులోకి తెచ్చారు.

## ఆయుష్ ఆసుపత్రి నిర్మాణ పనులను రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి పరిశీలన




**యానం, జూన్ 29, (ప్రభాతవార్త):** యానం నియోజవర్గం యానం గోపాల్ నగర్‌లో నిర్మాణం అవుతున్న ఆయుష్ ఆసుపత్రిని ఎంపీ సెల్వ గణపతి, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిశీలించారు. సందర్భంగా సెల్వ గణపతి మాట్లాడుతూ త్వరిత గతిన పనులు పూర్తిచేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆలస్యంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వేగేశ్న భాస్కర్ రాజు, పిడబ్ల్యుడి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అల్లవరం, జూన్ 29, (ప్రభాతవార్త):** అల్లవరం మండలంలో శుక్రవారం నాడు గుండెపూడి, తూర్పులంక, ఆక్వా ఏరియాలకు ఉదయం 9.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలేనని విధ్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ తెలిపారు. అలాగే నూతనంగా అల్లవరం మండలం ఎలక్ట్రికల్ ఏఈగా భాధ్యతలు చేపట్టిన చినబాబు ఈ రోజు మర్యాదపూర్వకంగా ఎంపీ చింతా అనురాధను కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ ఏ ఈకి శుభాకాంక్షలు తెలియచేసారు. మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్ ఎంపీ చింత అనురాధను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎంపీ మండల అభివృద్ధికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురువుకు ఆత్మీయ అభినందన కుసుమాంజలి





**కరప, జూన్ 29, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ కరప మండలం కూరాడ హైస్కూల్ హెచ్ఎం నిడశనమెట్ల, రాణా ప్రతాప్‌కు ఆత్మీయ అభినందన కుసుమాంజలి గత ఆరు సంవత్సరాలుగా కూరాడ హైస్కూల్లో తన వంతు విద్యాబోధన అందించిన ఘనత ఒక్క రాణా ప్రతాప్‌కే సొంతమని అలాగే విద్య కుసుమాల పరిమళ మకరంధాల నడుమ నిత్యము నడుస్తూ విద్యార్థులను తన సొంత పిల్లలుగా చూసుకుంటూ విద్య యందును, క్రమశిక్షణ అందును ప్రతి విద్యార్థి విషయంలోనూ వ్యక్తిగత బాధ్యత తీసుకొని పరిశీలించి నటువంటి మహోన్నత వ్యక్తి, నిరాడంబరుడు, అందరినీ ఆప్యాయతగా పలకరించుకుంటూ అటు విద్యార్థులు తల్లిదండ్రుల మన్ననలు పొందుతూ స్కూలు అధ్యాపక బృందం మన్ననలు ఇటు గ్రామ పెద్దలను గౌరవిస్తూ నిర్విరామంగా నిజాయితీ గల మంచి మాస్టారుగా పేరు గడించారని గ్రామ సర్పంచ్, వాసంశెట్టి వెంకట రమణ, పంచాయతీ సెక్రెటరీ పోలాప్రగడ రవి ప్రసాద్ విద్యా కమిటీ చైర్మన్ పలువురు ఆయనను అభినందించారు మండలంలో ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఘనముగా దుస్సాలువాలతో పూలమాలలతో జ్ఞాపకలతో సత్కరించారు విద్యార్థులకు అయితే మాస్టారు బదిలీపై వెళ్లడం మాకు ఇష్టం లేదు అని పట్టుకుని విడిచి పెట్టలేదు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు నాయకులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో చిన్నారి శాస్త్రీయ సంగీత కచేరి



**అయినవిల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో సంగీత కచేరి కుమారి బేబీ హృద్య గురువారం ఆలపించిన కీర్తనలు రమణీయంగా సాగింది. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు గనిశెట్టి శివన్నారాయణ శ్రీదేవి దంపతులు ఉద్యోగరీత్యా వాషింగ్టన్‌లో ఉంటున్నారు. కుమార్తె హృద్య గత అయిదు సంవత్సరాలుగా వాషింగ్టన్ లో నలిని కృష్ణన్ గురుపరంపరలో విద్యను అభ్యసించి భారతదేశ సంగీత ఝరిని అమెరికా, వివిధ ప్రాంతాల్లో పిన్న వయసులోనే తమ సంగీత కచేరీల ద్వారా ఎన్నో వేదికల పైన ప్రదర్శించారు. దేశభక్తి ఔన్నత్యాన్ని ఖండాంతరాలలో చాటడం భారతీయులందరికీ గర్వకారణమని మన పూర్వీకులు, పండుగలు పర్వదినాలలో శాస్త్రీయ సంగీత కచేరీలు ద్వారా భగవత్ సన్నిధిలో ఆరాధనోత్సవాలు ఆనవాయితీగా నిర్వహించేవారని నేటి ఈ తరంలో పూర్వ వైభవం సంతరించుకున్నట్లు ఉందని, ఈ చైతన్యం ప్రతి తల్లిదండ్రుల్లో తప్పకుండా రావాలని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు నంబూరి వెంకన్నబాబు రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు, ప్రధానార్చకులు ఆకాంక్షించారు. ఇండియాలో మొదటిసారి ప్రముఖ దివ్య క్షేత్రమైన విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో శాస్త్రీయ సంగీత విద్వాంసులైన పేరి విజయ రఘునాథ శర్మ (మృదంగం), పురాణం గణపతి (వయోలిన్) నేతృత్వంలో కచేరి మా పూర్వజన్మ సుకృతమనీ తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## నెహ్రూ యువ ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, ఎమ్మెల్యే

**యానాం, జూన్ 29, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం మహాత్మా గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల చిల్డ్రన్ ఆడిటోరియంలో నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి యువ ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా యువత విద్యతో పాటు అనేక విధాల స్కిల్స్‌తో ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా యానంలో కొంత మంది యువత చెడు వ్యసనాలకు బానిసగా అవుతున్నారు అని అలాంటి వ్యసనాలకి యువత దూరంగా ఉండాలి అని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని యువత తప్పుదారి పట్టకుండా వారికి సరైన అవగాహన కల్పించే విధంగా బోధన చేయాలని సూచించారు. యానం ప్రజలు మరియు యువత భావితరాల భవిష్యత్తు కోసం నన్ను యానంలో శాసన సభ్యునిగా గెలిపించినందుకు రాబోయే కాలంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు కోసం తన పోరాటం ఎప్పుడు కొనసాగుతుందని, ఎంతమంది ఎన్ని అడ్డంకులు పెట్టిన యానం ప్రజలకు కోసం తన ప్రాణాన్నైనా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వం తరపునుంచి అన్ని పథకాలు ప్రజలకు అందేవిధంగా తను ఎప్పుడూ




ప్రజలకు అండగా ఉంటానన్నారు. కష్టపడి చదువుకుని యువత ఉన్నత శిఖరాలు అందుకోవాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నెహ్రూ యువ కేంద్ర సంస్థ వారు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని యువతని మరింత ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు పెయింటింగ్ మరియు అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు వేడుకల్లో పుదుచ్చేరి రాష్ట్ర రాజ్యసభ సభ్యులు యస్.సెల్వ గణపతి,ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ ఎస్‌టిపిపి గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ అండ్ ఇంచార్జ్ ప్రాంతీయ పరిపాలన అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

## మానవత ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు




**తాళ్ళపూడి, జూన్ 29, (ప్రభాతవార్త):** మానవతా ఆధ్వర్యంలో పోలీసు శాఖ వారికి రెండు వైపులా స్టిక్కరింగ్ వేసిన హెచ్చరిక బోర్డులను అందించినట్లు మానవత అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. రాత్రి వేళల్లో మరియు పగటి వేళలో జరిగే ప్రమాదాల నివారణకు వినియోగపడేలా రేడియం స్టిక్కరింగ్ బోర్డులు అందచేసినట్లు స్టేషన్ హౌస్ అధికారి మరియు యస్.ఐ వెంకట రమణ అన్నారు. మానవత చేసే కార్యక్రమాలు చాలా ఉన్నతముగా మరియు ప్రజోపయోగముగా చేస్తున్నారని అధ్యక్షులు జోడాల వెంకట్ ను అభినందించారు. వీటిని అత్యంత ప్రమాదకర ప్రదేశాలు ఉన్న చిడిపి గట్టు వద్ద మరియు ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో గజ్జరం చెరువు మలుపు వద్ద ఏర్పాటు చేయిస్తాము అని యస్.ఐ వెంకట రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ చంద్రయ్య, సెక్రెటరీ సాయిన సుబ్బారావు, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు అప్పన చంద్ర ధర గుప్త, పోలీసు శాఖ సిబ్బంది ఫణి, నాగేంద్ర, శివరాం, ఏ.యస్.ఐ వర ప్రసాద్, మానవత సభ్యులు పాల్గొన్నారు.

## వైష్ణవాలయాలలో ప్రత్యేక పూజలు

**యు.కొత్తపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త) :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వైష్ణవాలయాలలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. కొత్తపల్లి వేణుగోపాలస్వామి, గోర్స కోదండ రామస్వామి, రమణక్కపేట విజయ జనార్ధన స్వామి, కొండెవరం, ఉప్పాడ, కోనపాపపేట గ్రామాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఆయా ఆలయాల అర్చకుల, కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి ఏకాదశి పూజలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## స్వామివారిని దర్శించిన మంత్రి విశ్వరూప్



**అమలాపురం, జూన్ 29, (ప్రభాతవార్త):** తొలిఏకాదశి పురస్కరించుకొని అమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి వివిధ రకాల అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలతో పాటు వెయ్యి మామిడిపళ్ళతో పూజలు నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో తొలి పండుగగా భావించే తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో రాష్ట్రరవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్పెర్సన్ దూడల విరీతదేవిఫణి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మంత్రికి అర్చకులు ఆశీర్వచనాలు అందించారు.

## త్యాగానికి ప్రతీక పవిత్ర బక్రీద్



**అమలాపురం టౌన్, జూన్ 29, (ప్రభాతవార్త):** అమలాపురం మొల్ల ముస్తఫా, జామియా మస్జిద్‌లలో గురువారం త్యాగానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ (ఇద్-ఉల్-అధా) నమాజు... ప్రత్యేక ప్రార్థనలు, ఇమామ్ రాజా బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపు కొన్న శుభ తరుణంలో ముస్లిం సోదరులు ఆత్మీయతతో ఒకరినొకరు ఆలింగన చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అమీర్,ఎండి ఆజం, ఎండి బషీర్, మొహిద్దిన్, ఖాదర్ వలీ, జిఎం ఖాన్, ఎస్ లాల్, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కోలుకుంటున్న ఎద్దులు... ఒక ఎద్దు పరిస్థితి విషమం



**అమలాపురం టౌన్, జూన్ 29, (ప్రభాతవార్త):** రెండు రోజుల క్రితం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రెండు వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తూ అమలాపురంలో పట్టుబడిన 14 ఎద్దులలో ఒక ఎద్దు మరణించగా, 13 ఎద్దులను పట్టణ సిఐ ఆదేశాల మేరకు రూరల్ ఎస్ఐ పరదేశి శ్రీ గౌతమ మహర్షి గోసంరక్షణ గోశాలకు బుధవారం ఉదయం తరలించారు. మరణించిన ఎద్దుకు సమనస పశు వైద్యాధికారి డాక్టర్. పూర్ణిమ పంచనామా చేసినట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. యల్.విజయారెడ్డి తెలిపారు. బుధ, గురువారం ఆయన ఎద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన గోశాలలో మాట్లాడుతూ చిన్న చిన్న వాహనాలలో పరిమితికి మించి గోసంతతిని తరలిచటం వలన ఒక ఎద్దు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. రెండు ఎద్దులు మినహా మిగిలినవి కోలుకుంటున్నాయని, ఎద్దులన్నీ సంపూర్ణంగా కోలుకునేంత వరకు వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. శెలవు రోజులలో కూడా డాక్టర్.విజయారెడ్డి అందిస్తున్న సేవలకు గోశాల వ్యవస్థాపకుడు పోతురాజు రామ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

**తాళ్ళపూడి, జూన్ 29, (ప్రభాతవార్త):** ముస్లింలు ఏటా జరుపుకునే బక్రీద్ త్యాగాలకు ప్రతీక అని, బక్రీద్ సందర్భంగా పేద వారికి సహాయం చేస్తామని తాళ్ళపూడి అబుబకర్ మసీదు కమిటీ అధ్యక్షులు సర్దార్ తెలిపారు. బక్రీద్ సందర్బంగా మసీదు వద్ద ప్రార్థనలు జరిపారు. అనంతరం తోటి ముస్లిం సోదరులను చిన్నపిల్లలు సైతం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నేడు అమలాపురంలో కరెంట్ కట్

**అమలాపురం రూరల్, జూన్ 29, (ప్రభాతవార్త):** 33 కేవీ, 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్స్ మరమ్మతుల నిమిత్తం అమలాపురం రూరల్ మండలంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేడు కరెంట్ కట్ చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవికుమార్ తెలిపారు. రూరల్ మండలంలోని కామనగరువు, రెడ్డిపల్లి, వన్నెచింతలపూడి, తాండవపల్లి, భట్నువిల్లి, ఏ వేమవరం, ఏ వేమవరప్పాడు, నల్లమిల్లి, జనుపల్లి గ్రామాల్లో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని అశోక్ నగర్, గాంధీ బజార్,శ్రీరాంపురం, మద్దాలవారిపేట ప్రాంతాల్లో కూడా 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. అందువల్ల వినియోగదారులంతా గమనించి సహకరించవలసిందిగా ఈఈ రవికుమార్ కోరారు.


# తరగతులు యధావిధిగా నిర్వహించాలి


## కుదరపోతే రవాణా సౌకర్యం కల్పించాలి



**యు.కొత్తపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త) :** పాఠశాలలకు దూరంగా ఉన్న శివారు గ్రామాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 3, 4, 5 తరగతుల విలీనాన్ని నిలుపుదల చేయాలని అలా కుదరని పక్షంలో రవాణా సౌకర్యం కల్పించాలని వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ గురువారం జిల్లా విద్యాశాఖ అధికారిణి అన్నపూర్ణకు వినతి పత్రం అందజేశారు. తరగతుల విలీనం కారణంగా మండలంలోని కొమరగిరి శివారు గ్రామాలైన కామన్న గారి పాకలు, నాగంపేట, ఆనంద్ నగర్ నుండి విద్యార్థులు కొమరగిరి రావాలంటే మూడు కిలోమీటర్లు, కుతుకుడిమిల్లి శివారు పెద్ద కలవలదొడ్డి, నిదానం దొడ్డి గ్రామాల నుండి వాకతిప్ప పాఠశాలకు మూడు కిలోమీటర్లు, కొండవరం శివారు సొంటి వారి పాకలు, కాశి వారి పాకల నుండి కొండెవరం పాఠశాలకు వెళ్ళాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనకు గురి అవుతున్నారని ఇబ్బందులను గమనించి తరగతులు విలీనంపై పునరాలోచించాలని, లేనియెడల రవాణా సౌకర్యం అయినా కల్పించాలని కోరారు.

# భావనారాయణ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు






**కాకినాడ రూరల్, జూన్ 29 (ప్రభాతవార్త) :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రూరల్ మండలంలోని వైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయినవి. స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయానికి ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారి విశేషాలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈఓ జొన్నడ భీమశంకర రావు, చైర్మన్ పుల్ల నారాయణరావు తొలి ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# యానాంలో బక్రీద్ వేడుకలు

**యానా, జూన్ 29, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీద్-ఏ-క్యూబా, జామియా మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాహ్ పై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ.. త్యాగాలకు మారుపేరుగా తాము బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని ముస్లిం సోదరులు తెలిపారు.

# కాకినాడ అపోలో నుండి వైజాగ్ కిమ్స్‌కు రెండు గంటల్లో...

## - జిల్లా ఎస్పీకు కృతజ్ఞతలు తెలిపిన అపోలో యాజమాన్యం, పేషంట్ బంధువులు



**కాకినాడ సిటీ, జూన్ 29, (ప్రభాతవార్త):** కాకినాడ అపోలో హాస్పటల్ నుండి వైజాగ్ కిమ్స్ హాస్పటలకు కేవలం రెండు గంటల వ్యవధిలో చేరుకోవటం సాధ్యమా....కానే కాదు, కాని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధేశాలు, ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది కృషిచేయటంతో ఆసాధ్యమైన విషయం సాధ్యమయ్యి రెండు ప్రాణాలు కాపాడగల్గారు. కాకినాడ అపోలో ఆసుపత్రి నందు, సుమారు 50 సంవత్సరాలు వయస్సు గల ఒక మహిళ బ్రెయిన్ డెడ్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నందున, ఆమె తిరిగి కోల్పోవటానికి అవకాశం లేనందున, ఆమె యొక్క కుటుంబ సభ్యులు ఆమె యొక్క రెండు కిడ్నీలను దానం చేసి ఇరువురు ప్రాణాలు నిలబెట్టడానికి ముందుకు వచ్చారు. గురువారం ఆమె నుండి రెండు కిడ్నీలను వేరు చేసి, ఒక కిడ్నీని కాకినాడ అపోలో ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాధితో బాధపడుచున్న ఒకరికి అమర్చారు. మరొక కిడ్నీని విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మరొకరికి అమర్చటానికి కాకినాడ అపోలో ఆసుపత్రి నుండి విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి అత్యవసరముగా తరలించవలసి వచ్చింది. దీంతో అపోలో ఆసుపత్రి యాజమాన్యం కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌ను కాకినాడ అపోలో ఆసుపత్రి నుండి కిడ్నీని అంబులెన్స్ ద్వారా విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి వేగంగా తరలించవలసి ఉన్నదని, దానిలో భాగంగా కాకినాడ నుండి విశాఖపట్నం వరకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి కిడ్నీలు తీసుకు వెళుతున్న అంబులెన్స్‌కు గ్రీన్ ఛానల్ ఇప్పించి అంబులెన్స్‌ను త్వరితగతన విశాఖపట్నం చేరడానికి సహకరించమని కోరారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ, ట్రాఫిక్ డిఎస్పి, ట్రాఫిక్ సిఐ, స్థానిక పోలీస్ అధికారులను, హైవే మొబైల్స్‌ను అప్రమత్తం చేసి, కిడ్నీ తీసుకువెళుచున్న అంబులెన్స్‌కు ట్రాఫిక్ క్లియరెన్స్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఉదయం 11:45 నిమిషాలకు కాకినాడ అపోలో ఆసుపత్రి నుండి బయలుదేరిన అంబులెన్స్ మధ్యాహ్నం 1:45 నిమిషాలకు విశాఖపట్నం ఆసుపత్రికి చేరగా అక్కడ సిద్ధంగా ఉన్న ఆసుపత్రి సిబ్బంది కాకినాడ నుండి తీసుకువెళ్లిన కిడ్నీని అక్కడ ఉన్న పేషెంట్‌కు అమర్చినారు. కాకినాడ అపోలో ఆసుపత్రి నందు మరియు విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రి నందు జరిగిన రెండు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు సఫలీకృతమై నందున, ఆయా పేషంట్ల కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకు కృతజ్ఞతలు తెలియజేశారు. అడిగిన వెంటనే సహాయ సహకారాలు అందించి ట్రాఫిక్ రెగ్యులేట్ చేయించి, అనకాపల్లి విశాఖపట్నం జిల్లా పోలీసులను అనుసంధానపరిచిన జిల్లా ఎస్పీకు కాకినాడ అపోలో ఆసుపత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

# యానం అభివృద్ధికి నా సహకారం అందిస్తా : రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి



**యానాం, జూన్ 29, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని పుదుచ్చేరి రాజ్యసభ సభ్యుడు సెల్వగణపతి పేర్కొన్నారు. గురువారం స్థానిక మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక పరంపేట, చింత వారి వీధి, బల్లవారి వీధి తదితర గ్రామాల్లో అవుట్ రీచ్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో గత తొమ్మిదేళ్లుగా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అనేక రంగాల్లో ముఖ్యంగా విద్య, వైద్యం, రక్షణ, ఐటి తదితర రంగాల్లో ఎన్నడూలేని అభివృద్ధి నమోదయ్యిందన్నారు. యానాం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేపట్టే అభివృద్ధి పనులకు పూర్తి సహకారాన్ని రాజ్యసభ సభ్యుడిగా అందిస్తానని పేర్కొన్నారు. సందర్భంగా ఇంటింటికి వెళ్లి మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇటివలే తాళ్ళరేవు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి మరియు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు వారికి రూ. లక్ష చొప్పున, గాయపడిన వారికి రూ.30 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా నిమకాయల లక్ష్మి, కల్లి పద్మ, నేతల సత్యవేణి, చింతలపూడి జ్యోతి, బొక్క అనంతలక్ష్మి, భూదనపాటి సత్యవతి, సేసాట్టి వెంకట లక్ష్మీ, కర్రీ పార్వతి, చింతలపల్లి మంగయ్యామ (కోమాలో ఉండటంతో) మృతి చెందిన వారికి లక్ష రూపాయలు చొప్పున, గాయాలతో చికిత్స పొందుతున్న మిగతా వారికి 30 వేల రూపాయలు చొప్పున బాధితుల కుటుంబాలకు వారి వారి స్వగృహం వద్ద ఆర్థిక సహాయాన్ని యానాం విచ్చేసిన ఎంపీ ఎస్. సెల్వగణపతి చేతులు మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ త్వరలోనే.. ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారాన్ని కుడా అదేవిధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శాఖ అధ్యక్షుడు కనకాల రాజు, కనకాల రామదాసు, నాయకులు సభ్యత లోకేశ్వరరావు, పండు సిద్ధార్థ, కాకి నాగేశ్వర రావు, కొమ్ము కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వస్తున్నా మీగ్రామానికి మీ పిల్లి



**కరప, జూన్ 29, (ప్రభాతవార్త):** కరప మండలం కొంగోడు గ్రామంలో గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'భవిష్యత్తుకు గ్యారంటీ'తో పాటు వస్తున్నా - మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మీ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. కార్యకర్తలతో సమావేశన్ని ఏర్పాటు చేసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో 'నాలుగేళ్లుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం కనుమరుగయ్యాయి. మా ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఇంటింటికీ కుళాయిలు లేవు. ఎత్తిపోతల పథకాలు పనిచేయకపోవడంతో పంటలు పండించుకోలేకపోతున్నాం. బ్రిడ్జ్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పండించిన పంటను తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. జే-ట్యాక్స్ కోసం ఆక్వా సాగునూ జగన్ సర్వనాశనం చేశాడు ఆక్వా రైతులు ఏకరువు పెట్టారు. దీంతో ఆక్వా రంగానికి తీరని ద్రోహం చేశారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు ఇష్టారాజ్యంగా పెంచేశారు. గ్రామాల్లో కక్ష సాధింపు చర్యలతో ఇబ్బందులు పడుతున్నామ'ని పలువురు మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మీ సత్తిబాబుకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనకు అంతమొందించే సమయం ఆసన్నమైందని, త్వరలోనే మంచి రోజులు రానున్నాయని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ రూ1.50కే విద్యుత్ ఇస్తాం. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తాం. ఎత్తిపోతల పథకాలు అమలు చేస్తాం. బ్రిడ్జి నిర్మిస్తాం. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించి వర్షపునీరు నిలచిపోకుండా చర్యలు తీసుకుంటాం' అని అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి హామీ ఇచ్చారు.

# భీమ్ ఆర్మీ ఛీఫ్ పై కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలి

**మామిడికుదురు, జూన్ 29, (ప్రభాతవార్త):** భీమ్ ఆర్మీ ఛీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పై కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత చైతన్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడికుదురు మండలం నగరం భారత్ నగర్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు దాడిని ఖండించారు. భీమ్ ఆర్మీ ఛీఫ్ చంద్రశేఖర్‌పై దాడిని ఏవత్ దళిత సమాజం వ్యతిరేకిస్తుందన్నారు. భీమ్ ఆర్మీ ఛీఫ్‌పై జరిగిన హత్యాయత్నానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని దళిత చైతన్య వేదిక నాయకులు తెలిపారు. భీమ్ ఆర్మీ ఛీఫ్‌పై దాడిని ఖండించిన వారిలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ చిలకపాటి శ్రీధర్, సరెళ్ళ సురేష్, సోడదాసు బాబురావు, బత్తుల రాజేష్, మట్టా సురేష్, బత్తుల సరస్వతీ రావు, కాకర విశ్వనాథం, చింతా మధు కుమార్, జిల్లెళ్ళ శ్రీనివాస్, పోతుమూడి రవి, బొడ్డపల్లి పుల్లయ్య, పాముల హర్షవర్ధన్, దీపాటి ప్రకాష్ తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ నమాజులు



**గోకవరం, జూన్ 29, (ప్రభాతవార్త):** గోకవరం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగ నమాజులు చదివారు. విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న జామియ మసీదులో పాత బస్టాండ్ రోడ్డుకి ఆనుకొని ఉన్న జుమ్మా మసీదులో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ నమాజులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మత గురువైన ఇమామ్ బక్రీద్ పండుగ యొక్క అర్ధాన్ని ఎంతో చక్కగా వివరించారు. నమాజుల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు కౌగిలించుకుంటూ.. ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# అన్నప్రసాద ట్రస్ట్‌కు భారీ విరాళాలు




**అయినవిల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారిని గురువారం దర్శించుకున్న పలువురు భక్తులు భారీ విరాళాలు సమర్పించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటకు చెందిన చొల్లంగి మధు సంజీవ్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.50,000లు, మండపేటకు చెందిన బెల్లంకొండ వెంకట్రావు అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.50,049లు, అంబాజీపేట మండలం, ముక్కామల గ్రామానికి చెందిన సురుకుచి సారధి కుటుంబం అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ.50,000ల చెక్‌ను విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ రాజు తెలిపారు. విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ ఛైర్మన్ నంబూరి వెంకటరమణ రాజు, ధర్మకర్తలు స్వామివారి చిత్రపటమును అందజేసారు.

# ఆత్రేయపురం ఎస్ఐగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకారం



**ఆత్రేయపురం, జూన్ 29, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బి వై కిరణ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం ఎస్ఐగా విధులు నిర్వర్తించి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇంతవరకు ఇక్కడ సిహెచ్ సుధాకర్ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా ఎస్పీ కార్యాలయం అమలాపురం విఆర్‌కు వెళ్లారు.

# మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు




**అమలాపురం రూరల్, జూన్ 29, (ప్రభాతవార్త):** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీకైనందున ఆ పండుగను పురస్కరించుకుని గురువారం మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని పండుగ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా ఆశీర్వదించాలంటూ అల్లాను వేడుకున్నారు. అనంతరం పేదలకు తమ వంతు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రెహమాన్, షేక్ జహంగీర్, వలి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# 'ఆస్కార్' జ్యూరీలో మనోళ్లు!

రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి,చంద్రబోస్,మణిరత్నం, సెంథిల్‌కుమార్‌లకు అకాడెమీ ఆహ్వానం




వివరాలు మెయిన్‌లో

## పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ 'బ్రో' టీజర్

విజయవంతమైన చిత్రాలతో అతికొద్ది కాలంలోనే తెలుగుసినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తదుపరి చిత్రం కోసం జీస్టూడియోస్‌తో చేతులు కలిపింది.. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ ప్రధాన పాత్రలో పోషిస్తున్న ఈచిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రతిప్రచార చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. .ఈసినిమా జూలై 28న విడుదల కానున్న నేపథ్యంలో ఈచిత్రంలోని ప్రధాన తారాగణం నటించిన పవర్‌ప్యాక్డ్ టీజర్‌ను గురువారం మేకర్స్ విడుదల చేశారు. చీకటిలో చిక్కుకుని ఒకరి సహాయం



కోరుతున్న సాయిధరమ్‌తేజ్ వాయిస్‌తో టీజర్ ప్రారంభమవుతుంది.. అతను వారిని మాస్టర్ , గురు, తమ్ముడు అని రకరకాలుగా సంబోధిస్తాడు. చివరకు బ్రో అని పిలుస్తాడు.. ఆ తర్వాత పెద్ద ఉరుము పవన్‌కల్యాణ్ రాకకు స్వాగతం పలుకుతుంది. తమ్ముడు. సహా తన ఇతర హిట్ చిత్రాలను గుర్తుచూస్తే టిగ్లాస్ పట్టుకుని, పవర్‌స్టార్ అనేక రకాల లుక్స్‌లో కన్పిస్తారు. ప్రధాన అంశాన్ని రివీల్ చేయకుండానే టీజర్‌ను ఎంతో ఆకర్షణీయంగా రూపొందించారు. థమన్ ఆకట్టుకునే సంగీతం, అందమైన విజువల్స్, పవన్‌కల్యాణ్ అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో జూలైలో వెండి తెరపై చిందు ఖాయమనే నమ్మకాన్ని టీజర్ కల్గిస్తోంది.. ఇందులో టైటిల్ పాత్రధారి బ్రోగా పవన్‌కల్యాణ్ నటిస్తున్నారు. మార్క్ ఆకా మార్కండేయులుగా సాయిధరమ్‌తేజ్ నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. తన మేనల్లుడుతో పవన్‌కల్యాణ్ నటిస్తున్న మొదటిసినిమా కావటంతో 'బ్రో' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ ఆధ్యాత్మికత అంశాలతో కూడిన ఫ్యామిలీ డ్రామాగా ఈచిత్రం రూపొందుతోంది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ళ భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృధ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్

## 'స్లమ్ డాగ్ హాస్బెండ్' ట్రైలర్

'పిట్టకథ' సినిమాతో తెరంగేట్రం చేసిన యువ నటుడు సంజయ్‌రావ్ స్లమ్ డాగ్ హాస్బెండ్ అనే కొత్త సినిమాతో రాబోతున్నారు. ఈ హీరో నటించిన పిట్టకథ సినిమా వైవిధ్యమైన థ్రిల్లర్‌గా అప్పట్లో అందరినీ ఆకట్టుకుంది.. ఇపుడు రాబోతున్న ఈచిత్రం కూడ వైవిధ్యమైన కామెడీ ఎంటర్‌టైనర్ కథతో రాబోతోందని సినిమా ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. స్లమ్ ఏరియాలో ఉండే అమ్మాయి అబ్బాయి పెళ్లికోసం తాపత్రయం పడే సీన్లతో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత ఈ



ట్రైలర్ మొత్తం చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఆ అమ్మాయి, అబ్బాయి పెళ్లి చేసుకోవాలి అంటే ఆ అబ్బాయికి ఒక గండం ఉండటంతో తాను ఆ కారణం వల్ల మొదటిగా కుక్కని పెళ్లిచేసుకోవటం ఇక కుక్కని పెళ్లి చేసుకున్నాక ఆ గండం గట్టెక్కిద్ది అనే నమ్మకంతో హీరోయిన్‌ను పెళ్లి ఏసుకోవాలను కున్నపుడు కోర్టులో మొదటి భార్య (కుక్క) బతికి ఉండగా రెండో భార్యని ఎలా చేసుకుంటారు అని కేసు పెట్టటంతో ఈ ట్రైలర్ మరింతగా ఆసక్తిగా మారింది.. ఇక ఈ ట్రైలర్ చూశాక ప్రేక్షకులకు ఇది వింతగా అన్పించటమే కాకుండా ఎక్స్‌యిట్‌మెంట్‌ను కూడ పెంచేయటం ఖాయంగా తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ మొత్తం మంచి కామెడీతో కూడి, ఆద్యంతం ఈసినిమా ప్రేక్షకులనపు నవ్విస్తూనే ఉంటుందని తెలుస్తోంది. ఈ ట్రైలర్‌లో బ్రహ్మాజీ, సప్తగిరి అలాగే ఆలీ వంటి నటుడు కామెడీని పండించారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రానికి ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. మైక్ మూవీస్ బ్యానర్‌పై వెంకట్ అన్నపరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## 'బ్రహ్మాచారి' మూవీ గీతాలు

దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లి చేసుకుందామనుకున్న టైంలో అమ్మాయి దొరక్క ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు? చివరికేం జరిగింది? అనేదే ఈ కథ. అద్వితీయ ఎంటర్‌టైనర్స్ పతాకంపై గుంట మల్లేశం, సిరి,స్వప్న నటీనటులుగా నర్సింగ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ బి. రాంభూపాల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని విడుదలకు సిద్ధమైంది. ఈసంద్భం గా తెలంగాణ ఉద్యమనేత కవి, గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై




ఆడియో, టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు.తెలంగాణ జీవితాల్లో వెలికితీసి ప్రదర్శించేటటువంటి కథలు మన తెలంగాణలో ఉన్నాయని, అవి కల్చరల్, హిస్టారికల్, మానవ జీవితానికి సంబంధించిన అంశాలు ఇలా ఏవైనా కావచ్చన్నారు. చాలా కథలు ఉన్నాయన్నారు. అవి ఇపుడు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇపుడు తెలంగాణకు సంబంధించిన టెక్నిషియన్లు, యాక్టర్స్ కావటం శుభపరిణామం అన్నారు. దర్వకుడు మంచి రైటర్ అని, తను రాసుకున్న కథ వాస్తవానికి చాలా దగ్గరగా ఉందన్నారు. తను ఇలాంటి మంచి కథలతో సినిమాలు తీసి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర నిర్మాత రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, చిన్నపుడు రవీంద్రభారతిలో నా నటనకు ఎన్టీఆర్‌గారిచే బహుమతి తీసుకోవటం జరిగిందని గుర్తుచేసుకున్నారు. ఇలాంటి మంచి సినిమాలు ఎన్నో చేయటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నర్సింగ్, చిత్ర హీరో గుంట మల్లేశం, హీరోయిన్లు సిరి, స్వప్న తదితరులు మాట్లాడారు.

## 'బాగ్ సాలే' టీంకు మెగాస్టార్ అభినందన

శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన చిత్రం బాగ్‌సాలే.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రణీత్ బ్రహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈసినిమా తెరకెక్కింది. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.గంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న ఈచిత్రం విడుదలకు సిద్ధమవు



తోంది.. తాజాగా మెగాస్టార్ చిరంజీవి యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. సినిమా ట్రైలర్‌ను చూసి బాగుందని ప్రశంసించారు. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు..బాగ్ సాలే సినిమా ట్రైలర్ చాలా బాగుందన్నారు. శ్రీసింహా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకున్నా డని అన్నారు. కామెడీ, మాస్ ఎంటర్‌టైనింగ్‌తోపాటు క్రైమ్ అంశాలతో సినిమాలు చేస్తూ పేరు తెచ్చుకుంటున్నాడని ప్రశంసించారు. శ్రీసింహా కీరవాణి గారి అబ్బాయి అని అతను హీరోగా పేరు తెచ్చుకునే దాకా నాకు తెలియదు అన్నారు. వారసుడిగా కాకుండా తను స్వతహాగా ఎదగాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు. కీరవాణి గారికి పేరు తెచ్చేంతగా గుర్తింపు సంపాదించుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే కాలభైరవ అంతే చరణ్‌కు చాలా ఇష్టమని, వీరిద్దరూ మత్తు వదలరా సినిమాతో సక్సెస్ అందుకున్నారని అన్నారు. ఇకపైనా మంచి అవకాశాలతో తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. దర్శకుడు ప్రణీత్ బ్రహ్మండంగా ఈసినిమాను రూపొందించాడని అన్నారు. నిర్మాత అర్జున్ దాస్యన్ మంచి ప్రయత్నం చేశాడని, ఈసినిమా జూలై 7న విడుదల అవుతోందని, సినిమా సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.




## జయప్రకాష్‌రెడ్డి కూతురు నిర్మాతగా తొలిచిత్రం

ప్రముఖ నటుడు జయప్రకాష్‌రెడ్డి కుమార్తె మల్లికారెడ్డి నిర్మాతగా, శ్రీజయప్రకాష్‌రెడ్డి ప్రొడక్షన్స్ (జెపి ప్రొడక్షన్స్) బ్యానర్‌పై 'ఊరికి ఉత్తరాన' ఫేమ్ నరేన్ వనపర్తి హీరోగా, మల్లికార్జున్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇచ్చారు.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ కెమెరా



స్విచ్చాన్ చేశారు. దర్శకుడు త్రినాధనరావు నక్కిన ముహూర్తపు సన్నివేశానికి దర్శకత్వం వహించారు. పాయల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి శివ డిఓపీగా పనిచేస్తున్నారు. నిర్మాత మల్లికారెడ్డి మాట్లాడుతూ, నాన్నగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్మాణరంగంలోకి వచ్చినట్టు తెలిపారు. మా నాన్నగారికి ఫస్ట్‌హీరో బి.గోపాల్‌గారని అన్నారు. సురేష్‌బాబుగారు బెస్ట్ విషెస్ అందించారని తెలిపారు. జెపి ప్రొడక్షన్స్‌లో ఇర్మిస్తున్న ఈచిత్రం విజయం సాధించేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అవినాష్ కోకటి మాట్లాడుతూ, దర్శకుడిగా తనకు రెండో చిత్రమన్నారు. యూత్‌ఫుల్ ఎలిమెంట్స్‌తో మంచి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. 70శాతం షూటింగ్ తెలంగాణ, ఆంధ్రాలో జరుగుతుందన్నారు. మిగతాది కేరళలో జరుగుతుందని

## ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ '7:11 పిఎం' ట్రైలర్

సైన్స్‌ఫిక్షన్ జోనర్ చిత్రాలకు హై బడ్జెట్ అవసరం.. అయితే సాహస్,దీపిక నటించిన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ '7:11 పిఎం' నిర్మాతలు కథ, భారీస్థాయి మేకింగ్ అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు.. ఈచిత్రం పరిమిత బడ్జెట్ వనరులతో రూపొందించినప్పటికీ , అవుట్‌పుట్ మాత్రం అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టుకి సరిసమానంగా ఉంది. ఈసినిమా టీజర్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది.. గురువారం థియే ట్రికల్



ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ లాంచ్ చేశారు. కథ మూడు వేర్వేరు కాలాలు, రెండు వేర్వేరు గ్రహాల్లో జరుగుతుంది.. కథ చాలా వినూ త్నంగా ఉంది. రచన, తీసిన విధానం చాలా ఆకట్టుకుంది.. విఎఫ్ ఎక్స్ కోసం వెచ్చించే ప్రతిపైసా, ఒక్కోఫ్రేమ్‌లో స్పష్టంగా కన్పి స్తుంది.. ఆర్కస్ ఫిలిం బ్యానర్‌పై నరేష్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మించిన ఈచిత్రానికి చైతు మాదాల దర్శకత్వం వహిస్తున్నారు. కార్యక్రమంలో నిర్మాత వై.రవిశంకర్, ఆర్పీపట్నాయక్, దర్శకుడు చైతు మాదాల, సాహస్ మాట్లాడారు. ప్రముఖ ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ హౌస్ మైత్రీ ద్వారా జూలై 7న ఈచిత్రం భారీగా విడుదల కానుంది.


## 'సైంధవ్' కీలక షెడ్యూల్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ 'సైంధవ్'.కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఊపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్ర యూనిట్ తాజాగా మరో కీలక షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. హీరో వెంకటేష్‌తోపాఉట శ్రద్ధాదాస్, రుహాని శర్మ ఇతర తారాగణంగా నటిస్తున్నారు. సెట్స్‌లో ఉన్న వీడియోను పంచుకున్నారు మేకర్స్. నెక్స్ట్ ఫైనల్ మిషన్ వైపు దూసుకు



వెళ్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కన్పిస్తోంది. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తుంది.. డాక్టర్ రేణు పాత్రలో రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రయా జెర్మియా కన్పించనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి ఫస్ట్‌లుక్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందస్తున్నారు. ఈచిత్రం పాన్‌ఇండియా మూవీగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా రాబోతోంది.

## వినాయక చవితికి 'చంద్రముఖి 2'



స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం చంద్రముఖి2. బాలీవుడ్‌స్టార్ హీరోయిన్ కంచనా రనౌత్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తనదైన గుర్తింపు తెచ్చు కున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ దర్శకుడు పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 18 ఏళ్లకు ముందు పి.వాసు దర్శకత్వంలోవచ్చిన చంద్ర ముఖి సినిమా ఎంత బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇపుడు చంద్రముఖి2 సినిమాను రూపొందిస్తున్నారు. కాగా దర్శకుడు పి.వాసు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 65వ సినిమా ఇది. అన్‌కాంప్రమైజ్డ్‌గా భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తున్న చంద్ర ముఖి 2 చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా సుభాస్కరన్ మాట్లాడుతూ, ఇండియన్ మూవీ హిస్టరీలో చంద్ర ముఖికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. దానికి సీక్వెల్‌గా చంద్రముఖి2 ను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నా మని తెలిపారు. ప్రేక్షకుల అంచనాలను పెంచేలా మూవీ ఉంటుంద న్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.

## 'బేబీ' రిలీజ్‌డేట్ అనౌన్స్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిస నటించిన చిత్రం బేబీ.. కలర్ ఫొటో వంటి నేషనల్ అవార్డు సినిమాను ప్రొడ్యూస్ చేసిన సాయిరాజేష్ దర్శకత్వంలో బేబీ మూవీని చేస్తున్నారు. ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఈసినిమా ను జూలై 14న విడుదల చేయనున్నారు. ఇదే విషయాన్ని ప్రసాద్ ఐమాక్స్ వద్ద దాదాపు 70 అడుగుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ విడుదల తేదీ పోస్టర్ లాంచ్‌లో ఆనంద్ దేవరకొండ, విరాజ్‌అశ్విన్, వైష్ణవి




చైతన్యలతోపాటు దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్‌కెఎన్, కో ప్రొడ్యూ సర్ ధీరజ్ పాల్గొన్నారు.. ఇంటెన్స్ లవ్‌స్టోరీతో అందరికీ నచ్చే అంశాలతో జూలై 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ప్రకటించారు. రిలీజ్ డేట్ దగ్గరపడటంతో ఈచిత్రం యూనిట్ ఈసినిమా ట్రైలర్‌ను వచ్చేవారంలో విడుదల చేస్తున్నామని తెలిపారు.

## 'కీడా కోలా' టీజర్..



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ క్రైమ్ కామెడీ 'కీడా కోలా'.. టీజర్ విడుదలైంది.. మేకర్స్ గతంలో హ్యూమరస్ పోస్టర్ల ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశారు. ఒక కోలా బాటిల్‌లోఏదోకదులుతూ ఉంటుంది. అది ఏంటి బ్రహ్మనందం అడిగితే? చైతన్యనరావు ద్రాక్ష అని చెబుతారు.. ఇద్దరి మధ్య సెటైరికల్ పంటచ్‌లతో టీజర్ హిలేరియస్‌గా మొదలవుతుంది.. తర్వాత గ్యాంగ్ ఆఫ్ మిస్‌ఫిట్స్ యాక్షన్‌లోకి దిగటం ఇంకా ఆసక్తికరంగా ఉంది.. టీజర్ సినిమాలోని పాత్రలు, వారి వరల్డ్‌ని పరిచయం చేసింది.. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంటూ తర్వాత వచ్చే ప్రమోషనల్ మెటీరియల్‌పై క్యూరియాసిటీని పెంచింది.. టీజర్‌లోకామెడీ బ్రహ్మ బ్రహ్మనందం వినోదాత్మక పాత్రలో కన్పించారు. తరుణ్‌భాస్కర్ లోకల్ డాన్‌గా నటించారు. చైతన్యరావు మాదాడి, రఘురామ్, రవీంద్ర విజయ్, జీవన్‌కుమార్, విష్ణు, రాగ్‌మయూర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కీడా కోలా విజి సైన్మా మొదటి ప్రొడక్షన్, కె.వివేక్ సుధాంషు, సాయికృష్ణ గద్వాల్, , శ్రీనివాస్, కౌశిక్ నండూరి, శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్ర వర్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.



ఒప్పందపత్రాలను మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా తీసుకుంటున్న ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

## గిరిజన విద్యార్థుల కోసం ఓయు, గిరిజన సంక్షేమ శాఖ ఒప్పందం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 29, ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఉస్మానియా యూనివర్సిటీతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరస్పర అవగాహన ఒప్పందం చేసుకొంది. గిరిజన విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, నాణ్యమైన ఉన్నత విద్య కల్పించే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా గిరిజన విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమ శాఖ రూ.20 కోట్లను కేటాయించింది. 300 మంది విద్యార్థినిల వసతి గృహం కోసం రూ.10 కోట్లు, మరో 300 మంది విద్యార్థుల వసతి గృహం కోసం మరో రూ.10 కోట్లను విడుదల చేయనుంది. దీంతో ఓ.యూలో దాదాపు 600 మందికి సరిపడే రెండు వసతి గృహాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం ఎకరం చొప్పున భూమిని ఓ.యూ కేటాయించింది. నిర్మాణ భాద్యతలు పూర్తిగా గిరిజన సంక్షేమ శాఖనే చూసుకుంటుంది. వసతి గృహాల నిర్మాణం పూర్తి అయ్యాక పూర్తి మౌళిల వసతులతో సహా గిరిజన సంక్షేమ శాఖ ఓ.యూకు అప్పగించింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, మంత్రి సత్యతి రాథోడ్, డా..క్రిష్టినా జె.చోంగ్తు సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.మల్లేశం, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు నాయక్, ప్రొ.గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలోని 3.22 లక్షల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

### ప్రధాని నరేంద్రమోడీకి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 29, ప్రభాతవార్త:** కొన్ని సంవత్సరాలుగా రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇడిక్కడ ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఒక లేఖను రాశారు. రైల్వేలో తరుచు ప్రమాదాలు గురికావడానికి కారణం రైల్వేలో భారీగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడమేనని ఆరోపించారు. ప్రజలను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తక్షణమే జోక్యం చేసుకుని రైల్వేలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులు భర్తీకి ప్రత్యేకంగా చోరవ తీసుకోవాలని, ఉద్యోగాల భర్తీ కోసం విద్యావంతులైన లక్షలాది మంది నిరుద్యోగులు సంవత్సరాలు తరబడి ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు రవాణ సౌకర్యం రైల్వేలో కొనసాగుతున్నదని అయితే లక్షలాది ఉద్యోగాలను ఖాళీగా ఉంచడం సమంజసం కాదన్నారు. రైల్వే భద్రత కేటగిరిలో ముఖ్యంగా లోకో పైలట్లు, ట్రాక్ ఇన్‌స్పెక్టర్లు, పాయింట్స్ మెన్, ఇంజనీర్లు, ఎలక్ట్రిషియన్లు, సిగ్నల్ అసిస్టెంట్స్, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, టికెట్ కలెక్టర్లు, సూపర్ వైజర్లు వంటి పోస్టులు రెండు లక్షలకుపైగా ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయకపోవ డంతో రైల్వే శాఖ బలహీనపడిందని ఆరోపించారు. భద్రత కేటగిరిలో రెండు లక్ష లకుపైగా ఖాళీలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని ఇంతపెద్ద మొత్తంలో ఖాళీలు ఉంటే రైల్వేకు భద్రత ఎలా? ఉంటుందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేస్తే రైల్వే శాఖ సమన్వ యంగా, సాఫీగా, పటిష్టంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అణచివేస్తే నిజాలు అబద్ధాలు కావు

### గవర్నర్, వైద్యులకు వెంటనే క్షమాపణ చెప్పండి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:**పేదల కోసం ఒక ఆసుపత్రి కట్టించండి అని రాష్ట్ర ప్రథమ పౌరురాలు ఆవేదనతో కోరితే, గవర్నర్ కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లా హరీష్‌రావు గారూ అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. స్వయంగా వైద్యురాలైనా గవర్నర్ పేదల ఆరోగ్యం కోసం ఆందోళన చెందిన మాట్లాడితే ఆమెను గౌరవించాల్సింది పోయి ఒక వీధి రౌడి కంటే హీనంగా మాట్లాడుతారా అన్నారు. వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తే వాళ్ళ ద్రోహులేనా? మీ పనితీరు మీద నిందలు వేసినట్లా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను మూయించే మీకు గవర్నర్ అంటే లెక్కేలేదు, అందులో మహిళలు అంటే అసలు గౌరవమే లేదన్నారు. ఉస్మానియా ఆసుపత్రి పాడుబడదని, అద్భుతమైన ట్వీన్ టవర్స్ కడతామని, 2015లో చెప్పి మీ పిట్టల దొర కెసిఆర్ మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. టోపి పెట్టుకుని రెండేళ్లలో కొత్త భవనాలు అని మాట ఇచ్చిన సంగతి యాది చేసుకోండి అన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉంటే ఒక ఆరోగ్యశాఖ మంత్రిగా తాత్కాలిక సౌకర్యాలు కల్పించాలన్న సోయి వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మీకు ఉండాలే అన్నారు. వైద్యం అందడం లేదు మహాప్రభో అని రోగులు ఆర్తనాదాలు అంతా ఇంతా కాదన్నారు. ప్రాణం మీదకొచ్చిందని పెద్దాసుపత్రికొస్తే బెడ్లు లేవని రోజుకు వందల మందిని తిప్పిపంపిస్తున్నారన్నారు. ఒక్కో బెడ్డు మీద ముగ్గురు, నలుగురు వైద్యం చేస్తున్నాం అంటూ వైద్యులే స్వయంగా చెప్తున్నారన్నారు. మీ విలాసాల కోసం రూ.1600కోట్లతో రెండేల్లకే సచివాలయం పూర్తయితే, వెయ్యికోట్లతో నిర్మించే ఉస్మానియా టవర్లకు పునాది రాయి కూడా పడలేదన్నారు. కనీసం నలుమూలల కడతామని చెప్పిన పెద్దాసుపత్రులకు దిక్కులేదన్నారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ లెక్కనే ఉందన్నారు. మీ ఆరోగ్యశాఖ పనితీరు ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని పరిశీలించడానికి వెళ్లిన నన్ను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేశారు. ఎక్కడ మీ డొల్లతనం బయటపడుతుందోనని నా గొంతు నొక్కారన్నారు. మీరు అణచినంత మాత్రాన నిజాలు అబద్ధాలు కాదన్నారు. గవర్నర్‌కు, వైద్యులకు క్షమాపణ చెప్పి ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజారోగ్యంపైన మీకు చిత్తశుద్ధి ఉంటే వైద్యులు డిమాండ్ చేసినట్లుగా సచివాలయం భవనం ఉస్మానియా ఆసుపత్రి ఇవ్వాలని, లేకపోతే మాట ఇచ్చినట్లు వెటనే ట్వీట్ టవర్స్ అయినా కట్టాలన్నారు.

# ప్రజాగాయకునికి కన్నీటి వీడ్కోలు

**ఉద్యమ గాయకుడుగా మొదలై.. కార్పొరేషన్ చైర్మన్‌గా ఎదిగి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త:** కళాకారుడు, ఉద్యమ నాయకుడు, ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హైదరాబాద్‌లో ఆయన అంత్యక్రియలకు అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

1984 సెప్టెంబర్ 20న వనపర్తి జిల్లా అమరచింతలో తల్లిదండ్రులు వెంకట్రాములు,మణెమ్మల దంపతులకు జన్మించారు. భార్య రజిని, ఇద్దరు సంతానం. కూతురు నది, కుమారుడు చరిష్ ఉన్నారు.

అభ్యుదయ భావాలు కలిగిన సాయిచంద్ తండ్రిలాగే ప్రజా సమస్యలపై పాటలు రాస్తూ ప్రజలను ఎప్పటిక్పుడు చైతన్యవంతం చేసేవారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ధూం ధాం కార్యక్రమాలను నడిపించి ఆడి, పాడి జనాల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించారు.

తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ పథకాలపై ఆటపాటతో ప్రతి సభలో వివరిస్తూ వచ్చారు. పీడీఎస్‌యూ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై , ప్రైవేట్ విద్యపై గ్రామాల్లో ప్రజలు, హాస్టళ్లలో, పాఠశాలల్లో చైతన్యం చేసే దిశగా ప్రయాణించాడు.

పాలమూరు జిల్లా పేద జిల్లా..కరువు జిల్లా..వలస జిల్లా..వెనుకబాటుకు వివక్షకు గురైన పాలమూరు ప్రాంత ప్రజల కరువును కన్నీళ్లను, కష్టాలను తనపాటతో ఆటలతో, మాటలతో ప్రపంచానికి వినిపించిన గొప్ప కళాకారుడు సాయిచంద్. "రాతి గుండెల్లోనా కొలువైన శివుడా.. రక్తబంధం విలువ నీకు తెలియదురా.." అంటూ తన గొంతెత్తి పాడిన పాటకు యావత్ తెలంగాణ రాష్ట్రం కన్నీరు పెట్టుకున్నది. అమరవీరులను స్మరిస్తూ పాడిన పాటతో అందరికీ కన్నీళ్లు తెప్పించాడు.

**రాజకీయ జీవితం..**

ప్రతి ప్రగతి నివేదన సభలోనూ, 2014,2018లో బీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల సభలు సమావేశాల్లోనూ తనదైన శైలిలో పాటలతో కార్యక్రమాలను విజయ వంతం చేశారు. సాయిచంద్ లేని కార్యక్రమం, సభలు, సమావేశాలు ఊహించడమే కష్టం అనేస్థాయికి ఎదిగారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించినా కొన్ని కారణాల వల్ల టిక్కెట్ దక్కలేదు. 2021లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు టీఆర్ఎస్ అభ్యర్థిగా సాయిచంద్ పేరు ఖారారైన చివరి నిమిషంలో జాబితాలో మార్పు చేయడం కారణంగా టికెట్ దక్కలేదు. 2021 డిసెంబర్‌లో సాయిచంద్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించారు. డిసెంబర్ 24లో బాధ్యతలు చేపట్టారు.



ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి తదితరులు

## సివిల్ సర్వీసెస్‌కి ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్

**జులై 31 నుంచి వచ్చే యేడాది ఏప్రిల్ 30 వరకు**

**ఓయు క్యాంపస్‌లోని బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ**

**టిఎస్‌బిసి ఇఎస్‌డిటిసి డైరెక్టర్ అలోక్‌కుమార్**

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌కి ఉచిత కోచింగ్‌ను బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఇవ్వనున్నారు. ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్‌ను జులై 31 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ఇవ్వనున్నట్టు తెలంగాణ స్టేట్ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్ సెంటర్ డైరక్టర్ అలోక్ కుమార్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో గల బీసీ స్టడీ సర్కిల్‌లో జులై 31న ఉచిత సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌ను ప్రారంభించనున్నారు. 150 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. 50 మందిని నేరుగా.. మరో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. జులై 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని అలోక్ కుమార్ తెలిపారు. లాడ్జింగ్ మరియు బోర్డింగ్‌తోపాటు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ. 5000 చెల్లించబడుతుందని తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు రూ. 5000 విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించ బడుతుందన్నారు. 31 సంవత్స రాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలి. గతంలో సివిల్ సర్వీసెస్(ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రలిమ్స్ న కమ్ మెయిన్స్) ఎగ్జామినేషన్-2024 ఉచిత కోచింగ్‌కు డైరక్ట్ అడ్మిషన్స్ ఇవ్వ బడతాయని అలోక్ కుమార్ తెలిపారు. ఇందుకోసం బీసీ స్టడీ సర్కిల్ ఓయూ సెంటర్‌లో సంబంధిత పత్రాలతో జులై 10లోపు నేరుగా అప్లికేషన్స్ సమర్పిం చవచ్చని తెలిపారు. మిగిలిన వారు జులై 10లోపు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే పరీక్షకై దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను తమ అధికారిక వెబ్‌సైట్‌లో సమర్పించాలని అలోక్ కుమార్ సూచించారు.

## సాయిచంద్ మృతి పట్ల సిపిఐ సంతాపం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ హఠన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సాయిచంద్ మృతికి సీపీఐ రాష్ట్ర సమితి తరపున సంతాపం తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. అతిచిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్టీసి యూనియన్‌ల ప్రతినిధులు

## ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏకమైన వివిధ యూనియన్‌లు

### టిఎస్‌ఆర్‌టిసి జెఎసిగా ఆవిర్భావం..

### చైర్మన్‌గా అశ్వత్థామరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అన్ని యూనియన్‌లు ఏకమైనాయి. ఈ సందర్భంగా టిఎస్‌ఆర్‌టిసి జేఏసీగా ఆవిర్భ వించింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో జేఏసీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. చైర్మన్‌గా ఇ.అశ్వత్థామరెడ్డి(టిఎంయు), కన్వీనర్‌గా కె.హనుమంతుమదిరాజ్ (టిజేఎంయు)లకు సమాన హోదాను అధికారాలను కల్పిస్తూ నిర్ణయించారు. అదే విధంగా కోకన్వీనర్‌లుగా ఎం.నరేందర్(ఎన్ఎంయు), ఎర్రం స్వామి, కెఎస్(బిఎంఎస్), కె.అబ్రహం, ఎస్‌డబ్ల్యుయు (ఐఎన్‌టిటియుసి), సుద్దాల సురేశ్(డబ్ల్యుయు), బి.యాదగిరి కెపి(టిఎన్‌టియుసి), పున్న హరికిషన్(ఎస్‌టిఎంయు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశ్వత్థామరెడ్డి, హనుమంతు మూదిరాజ్ మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులకు చట్టప్రకారం నాలుగు సంవత్స రాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి 10 సంవత్స రాలవుతున్నా నేటికి వేతనాలు పెంచకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవ్యతిరేక డ్యూటీలతో అధికారుల వేదింపులు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధనలో భాగంగా జూలై 1న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉదయం మరోసారి సమావేశం కావాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పివి

### కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :**ప్రపంచమంతా ఆర్థిక సరళీకరణలో పోతోంటే భారతదేశం వెనుకబడిపోకుండా గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఆధ్యుడు, అద్భుతవ్యక్తి, చిరంజీవిగా భారతీయ చరిత్రలో నిలిచి పోయే మహోన్నతవ్యక్తి పి.వి.అని కొనియాడిన కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలుకలూరి ఇనాక్ పార్లమెంటులో మెజారిటీ లేకుండా 5 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉంటూ పాలన సాగించిన మొదటి, చివరి వ్యక్తి కూడా ఆయననేని, ఇది అపూర్వం అనితరసాధ్యమని, ఆయనే లేకుంటే భారతీయ ఆర్థిక పరిస్థితి నేడు ఇంత సరళీకృతమయ్యేదికాదని, ఈ అద్భుతం సాధించినవాడు తెలుగువాడు కావడం తెలుగుజాతి అదృష్టమని, ఆయన రచనలు వెలకట్టలేని వన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భారత పూర్వప్రధాని పి.వి.నరసింహారావు 102వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కవిసమ్మేళనం, పి.వి. నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి శ్రీవేంటకేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులు డి.చక్రపాణి, హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ, దైవజ్ఞ శర్మ, సంస్థ కార్యదర్శి రఘుశ్రీ తదిత రులతో పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూలమాలవేసి ఘననివాళు లర్పించి కవిసమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులను పి.వి.నరసింహా రావు స్మారక ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. సభకు రఘుశ్రీ స్వాగతం పలుకగా, డా. కొదాటి అరుణ కవిసమ్మేళనాన్ని నిర్వహించారు.



పి.వి.నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారగ్రహీతలతో కొలుకలూరి ఇనాక్, రఘుశ్రీ, దైవజ్ఞశర్మ, చక్రపాణి తదితరులు

## దుమారం రేపిన బిజెపి నేత జితేందర్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి నాయకత్వానికి ఇలాంటి ట్రీట్‌మెంట్ అవసరమంటూ ఆ పార్టీకి సంబంధించి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి చేసిన ఓ ట్వీట్ పార్టీలో దుమారం రేపుతుంది. దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న విడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు.

ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. మొదటి ట్వీట్‌ను అమిత్ షా, బిఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ లాంటి అగ్రనేతలకు ట్యాగ్ జితేందర్‌రెడ్డి ట్యాగ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా ఈ ట్వీట్‌పై జితేందర్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆయన మరో ట్వీట్ చేశారు. కెసిఆర్ సోషల్ మీడియా ఊరకుక్కలకు తెల్వాల్సిన ముచ్చటం ఏందంటే బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్లకు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలో చెప్పేందుకు తాను చేసిన ప్రయత్నాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని మరో ట్వీట్ చేశారు.

## జితేందర్‌రెడ్డి గారూ..

### బిజెపిలో అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో వివరించారు: రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:**బిజెపి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. జితేందర్‌రెడ్డిగారూ బిజెపి అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో ప్రజలకు వివరించారు. అన్నారు. ఈ పార్టీలో చేరిన వారి పరిస్థితి గురించి ఇంత కంటే గొప్పగా ఎవరూ చెప్పలేరు అంటూ ట్వీట్ చేశారు. అంతకంటే ముందు జితేంత్‌రెడ్డి దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న వీడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు. ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. ఈ ట్వీట్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

### మధ్యంతర భృతిని ప్రకటించాలి.. టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో మొదటి పీఆర్‌సీ గడువు నేటి(జూన్30)తో ముగుస్తున్నందున వెంటనే 2వ పీఆర్‌సీని నియమించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. మొదటి పీఆర్‌సీని చాలా ఆలస్యంగా అమలు చేయడం వలన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కావున 2వ పీఆర్‌సీ అయినా ఆలస్యం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. జులై-2023 నుంచి మధ్యంతర భృతి(ఐఆర్)ని నేడు పెరిగిన ధరలనకు అనుగుణంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లకు రెగ్యులర్ స్కేళ్లను రెగ్యులరైజ్ చేసి పే స్కేళ్లను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లుగా పదోన్నతులు లేవు.. 5 ఏళ్లగా బదలీలు చేయకపోవడంతో పర్యవేక్షక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

## మాజీ ఐఆర్ఎస్ అధికారి ఇంట్లో చోరీ కేసు.. ఎస్ఐ సస్పెన్షన్

### ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్‌చేసే అవకాశం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 29, ప్రభాతవార్త:** గత నెల 30 వ తేదీ మాజీ ఐఆర్ఎస్ అధికారి ఇంట్లో జరిగిన చోరీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండిగల్ ఎస్ఐ కృష్ణను గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర సస్పెండ్ చేశారు. గత నెల 30 వ తేదీ జరిగిన చోరీకి సంబంధించి ఈనెల 14వ తేదీ బాధితుడు మాజీ ఐఆర్ఎస్ అధికారి శామ్యూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ముషీరాబాద్ పోలీసులు 18 వ తేదీ నిందితుడు సురేందర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసినదే. సురేందర్ దీనికి సూత్రధారి డీఎస్ఐ కృష్ణ అని వెల్లడించటంతో కృష్ణను విచారించేందుకు ప్రయత్నించిన పోలీసులతో ఒక దొంగ చెప్పిన మాట విని నన్ను విచారణకు పిలుస్తారా అంటూ ప్రశ్నించటంతో పోలీసులు వెనక్కు తగ్గారు. ఎస్ఐ ను తప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ, కావాలనే కేసును గుట్టుగా ఉంచారని, ఇంకా వేరే పోలీసుల హస్తం ఉందేమో అంటూ పలు అనుమానాలు వివిధ మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న క్రమంలో ఎస్ఐ కృష్ణ సస్పెన్షన్‌పై ఆసక్తి నెలకొంది. అంతే కాకుండా డీఎస్ఐ కృష్ణ వ్యవహారంపై ఉన్నతాధికారితో విచారణకు ఆదేశించటం, ఏసీబీ అధికారులు సైతం కృష్ణ ఆస్తుల వివరాలపై ఆరా తీయనున్నట్లు సమాచారం. దీనితో ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో డీఎస్ఐ కృష్ణను ఒకటి రెండు రోజులలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని, కృష్ణ అరెస్ట్ అయితే ఇంకా ఎవరికైనా ఈ వ్యవహారంతో లింకు ఉందా లేదా అనే విషయం స్పష్టం కానుందని భావిస్తున్నారు.



సస్పెన్షన్‌కు గురైన ఎస్ఐ కృష్ణ (ఫైల్)

# సంస్కృతికి ప్రతిబింబాలు శాస్త్రీయ, సంప్రదాయ కళలు



48వ జాతీయస్థాయి నృత్య సంగీత పోటీలు- ఉత్సవాల వాల్‌పోస్టరును ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, వసుంధర, సుధామాల తదితరులు

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- వైభవంగా జాతీయస్థాయిలో 48వ నృత్య, సంగీత పోటీలు.. ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :** లలిత కళలు, సంగీతం, నృత్యం, జానపదులు అన్నీ మన సంస్కృతిలో భాగాలేనని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపజేసేవి శాస్త్రీయ, సంప్రదాయ సంగీత నృత్యరీతులేనని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. 1958వ సంవత్సరంలో భారతీయ సంప్రదాయ శాస్త్రీయ కళలు సంగీతం, నృత్యరీతులను జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు స్థాపింపబడిన నవ్యనాటక సమితి గత 65 సంవత్సరాలుగా కళాసేవలందిస్తూ ప్రతీయేటా వివిధ కళలలో దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహిస్తూ ఔత్సాహిక యువకళాకారులను ప్రోత్సహించడం, వేదికను అందించి వారి ప్రతిభకు పట్టం కట్టడం, సాంస్కృతిక కళారంగం ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలు, కళలు, భాషా సంప్రదాయలను సమైక్యపరుస్తూ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడానికి విశేష కృషిచేయడం అభినందనీయమన్నారు. నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 26నుండి 8రోజులపాటు పెద్దయెత్తున జాతీయస్థాయిలో నిర్వహించనున్న 48వ జాతీయస్థాయి శాస్త్రీయ నృత్య, సంగీత పోటీలకు సంబంధించిన గోడపత్రిక పోస్టర్‌ను గురువారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో డా. కె.వి.రమణాచారి సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, నిష్టల సుధామాల, జి.వసుంధర, నృత్యగురువులు వై.చలపతిశాస్త్రి, గీతాగణేశన్, డా. ఇందిరాహేమ, వాణీరమణ, శ్రీలత నారపరాజు, వాసా గోపీనాథరావు, డా, అస్మితామిశ్రా, వి.దుర్గారావు, హరనాథ్‌బాబు, కె.చక్రపాణి, బి.వి.శర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ పోటీలను సీనియర్లు(17-23 సంవత్సరాలు); జూనియర్లు (13-16సంవత్సరాలు); సబ్‌జూనియర్లు (8-12సంవత్సరాలు)గా విభజించి నిర్వహిస్తున్నట్లు, సంగీతంలో కర్ణాటక, హిందూస్థానీ; నృత్యాలలో భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్‌లలో పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వందమంది కళాకారులకు బహుమతులు అందజేస్తారని, ఆసక్తిగల కళాకారులు పూర్తి వివరాలు, దరఖాస్తులకు వై.ఎం.సి.ఏ నారాయణగూడలోని తమ కార్యాలయంలో లేదా వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. నవ్యనాటకసమితి.ఆర్గ్ (ఓఆర్‌జి) నుండి పొందవచ్చునని వివరించారు.




# ఆసీస్ లియాన్ ఈజ్ లయన్!

## 100 టెస్టులు రికార్డు

**లండన్:** ఆస్ట్రేలియా కీలక స్పిన్నర్ నాథన్ లియాన్ అనూహ్యరికార్డు సాధించాడు. ఇంగ్లండ్‌లోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్ ఆస్ట్రేలియా తుదిజట్టులో చోటు సాధించిన లియాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఏకైక బౌలర్‌గా రికార్డుసాధించారు. మొత్తం ఇలా వరుసగా 100 టెస్టులు ఆడిన ఆరో ఆటగాడిగా లియాన్ నిలిచాడు. లియాన్‌కంటే ముందు ఈ జాబితాలో ఐదుగురున్నారు. వారంతా బ్యాటర్లు. వరుసగా వందటెస్టులు ఆడిన తొలి బౌలర్‌గా కూడా లియాన్ రికార్డు సాధించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆలిస్టర్‌కుక్ 159, అలన్‌బోర్డర్ 153, మార్క్‌వా 107, సునీల్ గవాస్కర్ 106, బ్రెండన్ మెక్కల్లమ్ 101లు ఉన్నారు. వరుసగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా 159 టెస్టులతో ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ ఆలిస్టర్‌కుక్ అగ్రస్థానంలో ఉన్నాడు. 35ఏళ్ల నాథన్ లియాన్ 2011 ఆగస్టు 31 ఆస్ట్రేలియా తరపున అరంగేట్రంచేసాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తొలిసారి ఆస్ట్రేలియా జెర్సీ ధరించి బరిలోకి దిగాడు. 2013నుంచి నిర్విరామంగా టెస్టుక్రికెట్ ఆడుతున్నాడు. అప్పటినుంచి టెస్టుల్లోప్రధాన స్పిన్నర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకూ మొత్తంగా 122 టెస్టులాడిన లియాన్ 495 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెట్లు తీస్తే 500 వికెట్లను పూర్తిచేస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ 500 వికెట్లను ఏడుగురు బౌలర్లు మాత్రమే తీసారు. లియాన్ మరో ఐదు వికెట్లు తీస్తే ఈజాబితాలో ఎనిమిదో బౌలర్‌గా నిలుస్తాడు. 12 ఏళ్లుగా ఆసీస్ జట్టులో ఉన్నాడు. వన్డేలు, టి20లతోపోలిస్తే టెస్టులే ఎక్కువ ఆడాడు. 2012లో వన్డేల్లో అరంగేట్రంచేసిన ఈ ఆసీస్ స్పిన్నర్ ఇప్పటివరకూ 29 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. జాతీయ జట్టులోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత అంటే 2016లో తొలి టి20 ఆడాడు. కెరీర్‌లో రెండు టి20ల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. ఇంగ్లండ్ వేదికగా యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఉత్కంఠభరితంగా సాగిన తొలిటెస్టులో బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టులో గెలిచి సిరీస్ సమంచేయాలని ఇంగ్లండ్ జట్టు మంచి పట్టుతో ఉంది.

# బట్లర్‌కోసం రాజస్థాన్ భారీ ఆఫర్!




**జైపూర్:** ఐపిఎల్ స్టార్ జోస్ బట్లర్‌కోసం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. గ్లోబల్‌క్రికెట్‌లో ఆతడినితమ ఫ్రాంచైజీకి రాబట్టుకోవాలని ప్లాన్‌చేస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఆడే బట్లర్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో పార్ల్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అయితే కరీబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో మాత్రం బార్బడోస్ రాయల్స్‌కు ఆడటం లేదు. అందుకోసం ఒక భారీ డీల్‌ను తయారుచేసి మొత్తం రాజస్థాన్ రాయల్స్‌కు కట్టిపడేయాలనిచూస్తోంది. ఇంకా బట్లర్‌ముందు ఈ ఆఫర్ ఉంచలేదు. అదే సమయంలో వైట్‌బాల్‌క్రికెట్‌లో చాలా కెరీర్ ఉన్న బట్లర్ ఈ డీల్‌కు సమ్మతిస్తాడా అన్నది ప్రశ్నగా ఉంది. రాజస్థాన్‌తోనే కాకుండా ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకూడా ఇలాంటి ఒక ఆఫర్‌రెడీచేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జోఫ్రా ఆర్చర్‌కు దీన్ని ఇవ్వాలని అనుకుంది. ప్రస్తుతం ఆర్చర్ ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ డీల్ ఒప్పుకుంటే ఆర్చర్ మిగతా లీగ్‌లు కూడా ఆడే ఛాన్స్ ఉంటుంది. ఐఎల్‌టి20, ఎంఎల్‌సి వంటి లీగ్స్‌లో ముంబయి తరపున ఆడాలి. అయితే అందుకోసం తమ దేశ క్రికెట్ బోర్డుతో జాతీయ కాంట్రాక్టుకూడా వదులుకోవాలి. అందువల్లనే ఇసిబి ఇపుడు జాతీయ కాంట్రాక్టుల కాలపరిమితిని పెంచేయోచనలో ఉంది. ఆటగాళ్లకు నాలుగేళ్లపాటు నేషనల్ కాంట్రాక్టు ఇవ్వడం, వారి జీతభత్యాలు భారీగా పెంచడంద్వారా తమ ప్లేయర్లు ఫ్రాంచైజీ క్రికెట్ ఆడకుండాచేసేందుకు ఈసీబి ప్రయత్నిస్తోంది. బట్లర్, ఆర్చర్ మాత్రమేకాకుండా లియామ్ లివింగ్‌స్టోన్, శామ్‌కర్రన్ వంటి కీలకప్లేయర్లకు కూడా ఇలాంటి ఆఫర్లు ఇచ్చేందుకు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి.




# రీఎంట్రీకి సిద్ధం అవుతున్న క్రికెటర్లు!

## ఎన్‌సిఎలో భారీ ఎత్తున శిక్షణ

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సమీపిస్తున్నవేళ టీమిండియాకు మరింత కలిసొస్తోంది. జట్టుకు దూరం అయిన ఆటగాళ్లు అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధం అవుతున్నారు. గాయాలతో వీరంతా దూరం కావడంతో తుదిజట్టు ఎంపికలో మార్పులుచోటుచేసుకుంటున్నాయి. కానీ అనూహ్యంగా అనుకున్న లక్ష్యంకంటే వేగంగా రికవరీ అవుతున్న క్రికెటర్లు మళ్లీ జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పేస్‌హార్స్ జస్‌ప్రీత్ బుమ్రా, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు కోలుకుంటున్నారు. తొడగాయంతో ఐపిఎల్‌మధ్యనుంచే వెళ్లిన కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం వేగంగా రికవరీ అవుతున్నాడు. చాలాకాలంగా దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా సైతం ఫిట్‌గా ఉన్నాడు. బుమ్రా, రాహుల్ సాధ్యమైనంత త్వరగా టీమిండియాకు అందుబాటులో ఉంటారని అంచనా. అయితే శ్రేయస్ అయ్యర్‌పరిస్థితిపై స్పష్టతలేదు. బుమ్రా గత మార్చిలో వెన్ను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపిఎల్ 16సీజన్‌కు దూరం అయ్యాడు.

బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న బుమ్రా ప్రాక్టీస్‌కూడా చేస్తున్నాడు. బుమ్రా రోజుకు ఏడు ఓవర్లపాటు బౌలింగ్‌చేస్తున్నాడట. అందువల్లనే ఆగస్టులో ఐర్లాండ్‌తో భారత్ ఆడే టి20 సిరీస్‌లో ఆతడు పునరాగమనంచేస్తాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌తో ఆగస్టు 18 నుంచి 23మధ్యలోభారత్ 3 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది. పాండ్యా కెప్టెన్సీలో భారత్ జట్టు అక్కడికి వెళుతుంది. దీనితో బుమ్రా ఐర్లాండ్ టూర్‌తో రీఎంట్రీ ఇచ్చి ఆసియాకప్‌నాటికి పూర్తిగా రెడీ అవుతాడని చెపుతున్నారు. వచ్చేనెలలోబుమ్రా కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడతాడనితర్వాతనే పిట్‌నెస్‌పై ఒక అంచనాకు వస్తారని తెలుస్తోంది. అయితే బుమ్రాలాంటి కీలకపేసర్ పునరాగమనం పరంగా తొందరపడితే అసలుకే మోసం వస్తుందని మాజీకోసం రవిశాస్త్రి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. రికవరీకాకముందే మ్యాచ్‌లు ఆడిస్తే మళ్లీ గాయం తీవ్రత పెరుగుతుందని హెచ్చరించాడు.

# చీఫ్‌సెలక్టర్ రేసులో అజిత్ అగార్కర్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్ సెలక్టర్ పదవిని భర్తీచేసేపనిలో దరఖాస్తులు ఆహ్వానించిన బిసిసిఐ ఈ పదవికి ప్రముఖులపేర్లనుపరిశీలిస్తోంది. స్టింగ్ ఆపరేషన్‌లో చేతనశర్మ ఆఫ్‌దిరికార్డు అంశాలు లీక్‌చేయడంతో ఆతడే స్వచ్ఛందంగా వైదొలిగాడు. ఈక్రమంలోనే సెలక్షన్ కమిటీ సభ్యుడుఎస్ఎస్‌దాస్ తాత్కాలిక చీఫ్ సెలక్టర్ బాధ్యతలునిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం చీఫ్‌సెలక్టర్ పదవికి వీరేంద్రసెహ్వాగ్‌పేరుకుడూఆ ప్రస్తావనకు వచ్చింది. ఇపుడు మాజీ దిగ్గజం అజిత్ అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని అంచనా. చేతన్‌శర్మ ఉద్వాసన తర్వాత సెలక్షన్ కమిటీలో నార్త్‌జోన్‌నుంచి ఖాళీ ఉంది. ఈ క్రమంలోనే నార్త్‌జోన్ ప్లేయర్లనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వీరిలో షార్ట్‌లిస్ట్ అయిన వారిని ఇంటర్వ్యూచయేసేందుకు క్రికెట్ అడ్వయిజరీ కమిటీ రెడీ అయింది. జట్టు మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు వస్తే వాళ్లముందు ధైర్యంగా నిలబడే వ్యక్తిని ఎంచుకోవాలని సిఎసి అనుకుంటున్నట్లు బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. ఈక్రమంలోనే భారత్ తరపున మంచి రికార్డు ఉన్న అజిత్ అగార్కర్‌పేరు బయటకు వచ్చింది. అంతర్జాతీయ కెరీర్‌లోభారత్ తరపున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అగార్కర్ 2007లో టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యుడు. గతంలోకూడా అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని వార్తలొచ్చాయి. కానీ ఈ సారి దాదాపుగా ఖరారయిపోయిందని టాక్. మరికొన్ని వారాల్లోనే చీఫ్ సెలక్టర్‌పదవిలో అగార్కర్‌బాధ్యతలు స్వీకరిస్తాడని సమాచారం.

# వన్డేవరల్డ్‌కప్‌పై గంగూలీ ఆసక్తికరపోస్ట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో బిసిసిఐ మాజీ బాస్ సౌరభ్ గంగూలీ ఉద్వేగభరిత పోస్టుపెట్టాడు. కరోనాకారణంగా తాను ఛీఫ్‌గా ఉన్న కాలంలో ప్రపంచకప్ నిర్వహించలేకపోయానని, ఈ వరల్డ్ కప్ ఎంత గొప్పగా ఉంటుందని ఆసక్తిగా ఉన్నట్లు చెప్పాడు. అద్భుతమైన వేదికలు చక్కగా కేటాయించారని ఇన్ని వేదికలు ఉన్నాయని మరేదేశం కూడా గర్వంగా చెప్పుకోలేదన్నాడు. అలాగే ప్రపంచం మొత్తం గుర్తుంచుకునేవిధంగా ఈ టోర్నీని బిసిసిఐ నిర్వహిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసాడు. ప్రపంచం మరిచిపోలేనంతగొప్పగా బిసిసిఐ ఈ టోర్నీ నిర్వహిస్తుంది. బిసిసిఐ జైషా, రోజర్‌బిన్నీ అందరికీ కంగ్రాట్స్ అని గంగూలీ ట్వీట్‌చేసాడు. గంగూలీ అధ్యక్షుడుగా ఉన్నపుడు 2021 టి20 క్రికెట్‌వరల్డ్‌కప్‌ను భారత్‌లోనిర్వహించాలని అనుకున్నారని కానీ కరోనాకారణంగా ఈ టోర్నీని యుఎఇకి తరలించాల్సి వచ్చింది.

### యాషెస్ రెండోటెస్ట్

# స్మిత్ సెంచరీ..416 పరుగులకు ఆసీస్ ఆలౌట్!




**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్‌వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్‌స్మిత్ 110పరుగులతో సెంచరీ చేయగా ట్రావిస్‌హెడ్ 77, డేవిడ్ వార్నర్ 66 పరుగులుచేసారు. 339/5 ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే తమ పోరాటాన్ని ముగించింది. రెండో రోజు ఆట ప్రారంభం అయిన కాసేపటికే అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. తర్వాత స్టార్క్ కూడా ఆరుపరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ దశలో కమిన్స్ స్మిత్‌కు జతకలిసాడు. ఇద్దరూ కలిసి 8వ వికెట్‌కు 35పరుగులుజోడించి జట్టుస్కోరును 400 దాటించారు. ఈ దశలో స్మిత్ టెస్టుల్లో 32వ సెంచరీ మార్కును సాధించాడు. తర్వాత కాసేపటికే స్మిత్ ఔట్ కావడం, తర్వాత ఇంగ్లండ్ బౌలర్లు టెయిలెండర్ల పనికానిచ్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్‌టంగ్, ఒలి రాబిన్సన్‌లు చెరో మూడు వికెట్లు తీస్తే జోరూట్ రెండు, ఆండర్సన్, బ్రాడ్‌లు ఒక్కోటిచొప్పున వికెట్లు పడేసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ వికెట్ నష్టానికి 145 పరుగులుచేసింది. జట్టు విజయానికి 271 పరుగులు దాటాల్సి ఉంటుంది.

# యుబిఎస్‌లో భారీ లేఆఫ్స్!

**వాషింగ్టన్, జూన్ 29:** ఈ యేడాది ఉద్యోగులకు కలిసిరాలేదు. ఎక్కడ చూసినా లేఆఫ్స్ అనే మాటే వినిపిస్తోంది. ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం వల్ల కుప్పకూలిన క్రెడిట్ సూయిస్‌ను యుబిఎస్ గ్రూప్ టేకోవర్ చేసిన విషయం విదితమే. ఈ డీల్ ప్రభావం క్రెడిట్ సూయిస్ ఉద్యోగులపై పడనుంది. త్వరలోనే భారీ సంఖ్యలో సిబ్బంది కోతలు ఉండవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్ ఉద్యోగుల్లో సగానికిపైగా సిబ్బందిని తగ్గించాలని యుబిఎస్ గ్రూప్ భావిస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లండన్, న్యూయార్క్, ఆసియాలోని క్రెడిట్‌సూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుకు సంబంధించిన బ్యాంకర్లు, వ్యాపారులు, సహాయక సిబ్బంది ప్రభావితమవుతారని నివేదిక పేర్కొంది. దాదాపు అన్ని కార్యకలాపాలు ప్రమాదంలో పడతాయని తెలిపింది. క్రెడిట్ సూయిస్‌లో ప్రస్తుతం 45వేల మంది పనిచేస్తున్నారు. కాగా




ఈ మొత్తం హెడ్ కౌంట్‌ను 30 శాతానికి లేదా 35వేల మందిని తగ్గించాలని యుబిఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేవలం రెండు బ్యాంకుల స్విస్ దేశీయ వ్యాపారాలను విలీనం చేస్తే దాదాపు 10వేల ఉద్యోగాలు కోతకు గురవుతాయని తెలుస్తోంది. ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది. ఆస్ట్రేలియా, చైనాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు తగ్గడంతో వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్‌లో ఈ విభాగానికి సంబంధించి సిబ్బందినియుబిఎస్ తగ్గించనున్నట్లు కూడా తెలిపింది. యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి కూడా క్రెడిట్ సూయిస్సే స్వాధీనం అనంతరం ఉద్యోగాల కోతల గురించి స్పందించారు. కొన్ని బాధాకరమైన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు. అయితే ఎంత మందిని తొలగిస్తారు అనే గణాంకాలు మాత్రం వెల్లడించలేదు.

# వర్క్ ఫ్రం ఆఫీస్‌పై ఇన్ఫోసిస్ ప్రత్యేకత: సిఇఒ

**ముంబై, జూన్ 29:** వర్క్ ఫ్రం ఆఫీస్ విధానంపై ఇన్ఫోసిస్ సిఇఒ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా ఆఫీస్ నుంచి పనిచేసేలా వారికి అనువైన అవకాశాన్ని కంపెనీ కల్పిస్తోందని, అయితే తమ క్లయింట్లలో కొందరు వారి ప్రాజెక్ట్‌లను ఆఫీస్ నుంచే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని తాజాగా పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ స్పందిస్తూ, భవిష్యత్తులో మరింత సామాజిక మూలధనం అవసరమని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, శిక్షణ మొదలైన




వాటి కోసం ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. 'మేము ఉద్యోగులకు అనువైన విధానాన్ని అమలు చేస్తున్నాం. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా హైబ్రిడ్ విధానంలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని విశ్వసిస్తున్నాం. క్లయింట్‌లకు అవసరం అయినప్పుడు మాకు క్యాంపస్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన సామాజిక అనుసంధానం, బృందంగా పని చేయాల్సినచోట ఆ మేరకు పనిచేసే ఉద్యోగులు ఉంటారు' అని సిఇఒ పరేఖ్ అన్నారు. సిఇఒ పరేఖ్ అభిప్రాయాలను ఇన్ఫోసిస్ ప్రతిధ్వనిస్తోందని ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ అన్నారు ఉద్యోగులు కొన్నిరోజుల పాటు ఆఫీస్‌కు వచ్చి పని చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ఇది సామాజిక మూలధనాన్ని పెంచుతుందని నమ్ముతున్నాం. వర్క్ ఫ్రం ఆఫీస్ అన్నది మా క్లయింట్ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. క్లయింట్లు పట్టుబట్టినట్లయితే ఉద్యోగులు ఆఫీస్‌కు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది అని వివరించారు. దక్షిణఅమెరికా, మిడ్‌లీస్ట్ ప్రాంతాల్లో వ్యాపారం గురించి మరొక షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ, ఇన్ఫోసిస్ ఆ రెండు ప్రాంతాలలో ఉనికిని కలిగి ఉందని, అయితే ఆదాయంలో వాటివాటా చాలా తక్కువగా ఉందని చెప్పారు. కాగా ఇన్ఫోసిస్‌లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3.4లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

# ఐపిఒ లిస్టింగ్ రూల్స్ మార్చేసిన సెబి..

**ముంబై, జూన్ 29:** భారతీయ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, ముంబై స్టాక్ ఎక్చేంజ్‌లో ఐపిఒలను జారీచేసే కంపెనీల లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కొనసాగుతున్న 6 రోజుల లిస్టింగ్ ప్రక్రియను మూడు రోజులకు తగ్గించేందుకు ఆమోదం తెలిపింది. సెబి ప్రకటించిన టిప్లస్3 రోజుల ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయబడనుంది. కొత్త ఐపిఒ లిస్టింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత రానున్న అన్ని ఐపిఒల కోసం కంపెనీలు 3 రోజుల నుంచి 6 రోజుల మధ్య ఎంచుకోవడానికి అవకాశం ఉంటుంది. మే నెలలోనే సెబి అధ్యయన నివేదిక పేరుతో ఐపిఒ లిస్టింగ్ వ్యవధిని టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3కి తగ్గించాలని నిర్ణయించింది. ఈ మార్పు కంపెనీలతో పాటు ఇన్వెస్టర్లకు కూడా మేలు చేస్తుందని సెబి అభిప్రాయపడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సెబి దేశంలోని ఐపిఒ ఫ్రేమ్‌వర్క్, కంపెనీలు ఐపిఒ అప్లై కోసం ఫైలింగ్, డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకుంటోంది.




# గుజరాత్‌కు మైక్రాన్ టెక్నాలజీస్

**గాంధీనగర్, జూన్ 29:** ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ కొత్త రంగాల్లోకి విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ప్రపంచ అవసరాలకు అవసరమైన ఉత్పత్తులను మేక్ ఇన్ ఇండియాకింద జరిగేలా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలుచేస్తోంది. తాజాగా భారత దేశపు మొట్టమొదటి సెమీకండక్టర్ చిప్‌లతయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు మైక్రోన్ టెక్నాలజీతో గుజరాత్ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీని గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికింద కంపెనీ దేశంలో రూ.22,540 కోట్లు లేదా 2.75బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో మెగా పెట్టుబడి ఒప్పందం జరిగింది. ఇందులో మైక్రాన్ భారతప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయానికి 50% ఆర్థిక సహాయాన్ని అందుకోనుంది. అలాగే ఒప్పందం ప్రకారం గుజరాత్ ప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 20% ప్రోత్సాహకాలను పొందుతుందని వెల్లడైంది. ప్రపంచంలో అతిపెద్ద జనాభాతో కూడిన భారత మార్కెట్ భారత్ సెమీ కండక్టర్‌చిప్‌ల దిగుమతిపై ఆధారపడి ఉన్నందున తయారీ రంగం వృద్ధి చెంది డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. దేశంలో మైక్రాన్‌పెట్టుబడి సెమీకండక్టర్ ఉత్పత్తిలో గ్లోబల్ హబ్‌గా మారాలనే భారత ఆశయాలను సుస్థిరం చేయనుంది. అమెరికా-చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో కంపెనీలు తమ కార్య కలాపాలను చైనా నుంచి ఇతర సురక్షితమైన దేశాలకు తరలిస్తున్నాయి. ఇది ఇండియాకు కలిసొస్తోంది.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, జూన్ 29:** దేశంలో బంగారం ధరలు గతంలో ఎన్నడూ లేనంత వేగంగా పడిపోతున్నాయి. అయితే రేట్లు తగ్గుతున్నప్పటికీ డిమాండ్ మాత్రం పెరగడం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా పడిపోతున్న పసిడి ధరలు, గురువారం కూడా అదే ధోరణిని కొనసాగించాయి. ఈ క్రమంలో 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.200 తగ్గింది. 24 క్యారె ట్లు రూ.210 మేర తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర చెన్నైలో రూ.54,370, ముంబైలో రూ.53,850, ఢిల్లీలో రూ.54వేలు, కోల్‌కతాలో రూ.53,850, బెంగళూరులో రూ.53,850, వడోదరలో రూ.53,900, జైపూర్‌లో రూ.54 వేలు, మధురైలో రూ.54,370, పాట్నాలో రూ.53,900, నాసిక్‌లో రూ.53,880గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో రూ.53,850గా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు చెన్నైలో రూ.59,300, ముంబైలో రూ.58,750, ఢిల్లీలో 58,900 రూపాయలు, కోల్‌కతాలో 58,750 రూపాయలు, బెంగళూరులో రూ.58,750, వడోదరలో రూ.58,800, జైపూర్‌లో రూ.58,900, మధురైలో రూ.59,300, పాట్నాలో రూ.58,800, నాసిక్‌లో రూ.58,750గా, విజయవాడ, విశాఖపట్నంలలో రూ.58,750గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా దేశంలో కిలో వెండి ధర రూ.71,900గా కొనసాగుతోంది.



# కోటక్ మహీంద్రా బ్యాంకు రూపే క్రెడిట్ కార్డులు!

**న్యూఢిల్లీ, జూన్ 29:** ప్రైవేట్ రంగ కోటక్ మహీంద్రా బ్యాంకు తన క్రెడిట్ కార్డు వినియోగదారులకు కొత్తగా రూపే కార్డులను తీసుకొచ్చింది. దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులు రూపే క్రెడిట్ కార్డులను యుపిఐ యాప్‌లలో వాడుకోవచ్చని ప్రకటించాయి. కోటక్ రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి అనుసంధానం చేయడం ద్వారా భౌతికంగా కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. క్యూఆర్ కోడ్, పిఒఎస్ పరికరాల వద్ద క్రెడిట్ కార్డు నుంచి లావాదేవీలను నిర్వహించవచ్చని, ఇ-కామర్స్ లావాదేవీలకోసం కూడా వాడుకోవచ్చని తెలిపింది. యుపిఐ చెల్లింపులకు రివార్డు పాయింట్లు, 50 రోజుల వరకు వడ్డీ లేకుండా వినియోగించవచ్చని వివరించింది. ఈ రూపే క్రెడిట్‌కార్డులను ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్, మొబిక్విక్ వంటి యాప్‌లలో ఉపయోగించవచ్చు. కాగా రూపేకార్డులను యుపిఐతో అనుసంధానం చేసుకునే సదుపాయాన్ని వివిధ బ్యాంకులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.




# వాణిజ్యం

## షావోమికి చుక్కలు చూపిస్తున్న భారత్

**వాషింగ్టన్, జూన్ 29:** చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థ షావోమీ గత కొంత కాలంగా భారత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇది కేసులతో పాటు, మార్కెట్ షేరు కూడా పడిపోవడంతో షావోమీ ఇండియా సంస్థలో మార్పులకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే భారీగా లేఆఫ్‌లు విధిస్తోంది. తన కంపెనీలో ఉద్యోగుల సంఖ్యను 1000 దిగువకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ యేడాది ఆరంభం నాటికి షావోమీ ఇండియాలో దాదాపు 1400-1500మంది ఉద్యోగులున్నారు. ఇటీవల ఇందులో 30 మందిని కంపెనీ తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందికి పింక్




స్లిప్‌లు అందేఅవకాశాలున్నట్లు తెలుస్తోంది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను 1000దిగువకు తీసుకు రావాలని ప్రయత్నిస్తోంది. దీనిపై షావోమీ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఇతరకంపెనీల మాదిరిగానే సంస్థ మార్కెట్ స్థితి, వ్యాపార అంచనాల ఆధారంగా ఉద్యోగుల సంఖ్యపై మేం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మాకు సిబ్బంది అవసరమైనప్పుడు తప్పకుండా మళ్లీ నియామకాలు చేపడుతాం' అని చెప్పినట్లు ఒక నివేదిక వెల్లడించింది. కాగా షావోమీ ఇండియాలో పునర్వ్యవస్థీకరణ బాధ్యతలను చైనాలోని మాతృక సంస్థే చూస్తుందని, నిర్ణయాలన్నీ అక్కడి నుంచే అమలవుతున్నాయని తెలిసింది. గత కొన్ని రోజులుగా భారత్‌లో షావోమీ విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. మార్కెట్ షేరు కూడా పడిపోయింది. గతరెండు త్రైమాసికాల్లో మార్కెట్ షేరులో షావోమీ ఇండియా అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. 2023 తొలి త్రైమాసికంలో కంపెనీ ఎగుమతులు కూడా 7-8 మిలియన్ల నుంచి 5 మిలియన్లకు తగ్గాయి. దీనికి తోడు ఫెమా నిబంధనల ఉల్లంఘనల కింద షావోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బ్యాంకు ఖాతాల్లోని రూ.5,551.27 కోట్ల డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు గతేడాది జప్తు చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.